RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973

SRAVANTHI Enterprises

OFFSET PRINTERS



We undertake Printing of Daily News Papers

19 నవంబర్ 2024 మంగళవారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:144

## ఎయిర్ పోర్టుకు రూ. 205 కోట్లు కేటాయింపు.. మంత్రి హర్షం..



హైదరాబాద్వరంగల్ జిల్లా మామునూరు ఎయిర్ పోర్టు ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 205 కోట్లను కేటాయించడం పట్ల మంత్రి కొండా సురేఖ హర్షం వ్యక్తం చేశారు. ఈ ఎయిర్ పోర్టు ఏర్పాటు తన రాజకీయ ప్రస్థానంలో మైలురాయిగా నిలిచిపోతుందన్నారు. ఎయిర్ పోర్టు ఏర్పాటుకు పట్టు వదలకుండా శ్రమించి అనుకున్నది సాధించిన సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కుకు పొంచి ఉన్న ముంపును నివారించేందుకు రూ.160.92 కోట్లను విడుదల చేయడం పట్ల మంత్రి ధన్యవాదాలు తెలిపారు.

## గత ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వేను ఎందుకు బయటపెట్టలేదు: పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుతున్నామన్న మంత్రి**

**ప్రతిపక్షంగా మంచి సూచనలు ఇస్తే తీసుకుంటామని వ్యాఖ్య**

**తమ ప్రభుత్వం ఏ పనినీ కక్షపూరితంగా చేయడం లేదని వెల్లడి**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల క్రితం చేసిన సమగ్ర కుటుంబ సర్వేను ఎందుకు బయట పెట్టలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రశ్నించారు. కులగణనపై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న విమర్శలను ఆయన తిప్పికొట్టారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... గత కేసీఆర్ ప్రభుత్వం చేసిన తప్పులను కాంగ్రెస్ ప్రభుత్వం సరిదిద్దుతోందన్నారు. ప్రతిపక్షంగా మంచి సూచనలు ఇస్తే తాము స్వీకరిస్తామని తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో దూరదృష్టితో కులగణన సర్వేను చేపట్టిందన్నారు. కులగణనపై ప్రతిపక్షాల ఆరోపణలు అర్థం లేనివి అన్నారు. కులగణన శాస్త్రీయంగా చేస్తున్నట్లు చెప్పారు. మనిషి ఎక్స్రే మాదిరిగా సర్వే జరుగుతోందన్నారు. తమ ప్రభుత్వం ఏ పనిని కూడా కక్ష పూరితంగా చేయడం లేదని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలోని నేతలు చేసిన అక్రమాలపై చట్టపరంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## టీటీడీ ధర్మకర్తల మండలి ముఖ్య నిర్ణయాలు



తిరుమల, నవంబరు 18టీటీడీ ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీ బి.ఆర్ నాయుడు అధ్యక్షతన సోమవారం ఉదయం తిరుమలలోని అన్నమయ్య భవనంలో తొలి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ధర్మకర్తల మండలి ముఖ్య నిర్ణయాలను చైర్మన్ మీడియాకు వివరించారు.

- ఆర్టిఫిషియల్ ఇంటిలిజన్స్ ఉపయోగించి క్యూ లైన్లలో భక్తులు ఎక్కువసేపు వేచి ఉండకుండా 2 లేదా 3 గంటల్లోనే దర్శనమయ్యేలా ఒక నిపుణుల కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయం. ఈ కమిటీ ఇచ్చే రిపోర్టు ఆధారంగా భక్తులకు త్వరితగతిన దర్శనం చేయించేందుకు నిర్ణయం.
- టీటీడీలో పని చేస్తున్న అన్యమత ఉద్యోగులను బయటకు పంపేందుకు ఎటువంటి చర్యలు తీసుకోవాలనే విషయమై ప్రభుత్వానికి నివేదించాలని నిర్ణయం.
- తిరుమలలో డంపింగ్ యార్డులోని చెత్తను మూడు లేదా నాలుగు నెలల్లో క్లియర్ చేయాలని నిర్ణయం
- తిరుపతిలోని శ్రీనివాస సేతును గరుడ వారధిగా పేరు మార్చడానికి నిర్ణయం.
- అలిపిరిలో టూరిజం కార్పోరేషన్ ద్వారా దేవలోక్ కు కేటాయించిన 20 ఎకరాల భూమిని వెనక్కి తీసుకుని టీటీడీకి ఇచ్చే విధంగా ప్రభుత్వాన్ని కోరాలని నిర్ణయం.
- తిరుమలలో రాజకీయాలు మాట్లాడేవారిని, ప్రచారం చేసే వారిపై చర్యలు తీసుకోవాలని నిర్ణయం.
- తిరుపతి స్థానికులకు ప్రతి నెలా మొదటి మంగళవారం శ్రీవారి దర్శనం కల్పించేలా నిర్ణయం.
- శ్రీవాణి ట్రస్టు పేరును మార్చేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించి వచ్చే సమావేశంలో ఒక రిపోర్టు ఇవ్వాలని ఆదేశం.
- ప్రయివేటు బ్యాంకుల్లో డిపాజిట్లను వెనక్కు తీసుకుని పబ్లిక్ సెక్టార్ బ్యాంకుల్లో డిపాజిట్ చేసేందుకు నిర్ణయం. ఈ అంశంపై వచ్చే సమావేశంలో చర్చిస్తాం.
- నిత్య అన్న ప్రసాద భవనం మెనూలో అదనంగా మరొక పదార్థాన్ని చేర్చేందుకు నిర్ణయం.
- వివిధ రాష్ట్రాలకు చెందిన టూరిజం కార్పోరేషన్లు, ఏపీఎస్ ఆర్టీసీ, టీఎస్ ఆర్టీసీలకు టీటీడీ కేటాయించిన శ్రీవారి ప్రత్యేక ప్రవేశ దర్శనం (రూ.300/-) టికెట్లకు సంబంధించి అవకతవకలు జరిగాయన్న ఫిర్యాదులు నేపథ్యంలో వాటిని పూర్తిగా పరిశీలించిన అనంతరం సదరు సంస్థలకు కోటాను పూర్తిగా రద్దు చేయాలని నిర్ణయం.
- తిరుమలలో గోగర్భం డ్యామ్ వద్ద విశాఖ శ్రీ శారద పీఠానికి చెందిన మఠం నిర్మాణంలో అవకతవకలు, ఆక్రమణలు జరిగినట్లు టిటిడి అధికారుల కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా భవనం లీజును రద్దు చేయాలని నిర్ణయం.
- బ్రహ్మోత్సవాలలో విశేష సేవలు అందించిన ఉద్యోగులకు గత సంవత్సరం ఇచ్చిన బ్రహ్మోత్సవ బహుమానాన్ని 10 శాతం పెంచాలని నిర్ణయం. తద్వారా రెగ్యులర్ ఉద్యోగులకు రూ.15,400/-, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు రూ.7,535/- బ్రహ్మోత్సవ బహుమానం.

-శ్రీవారి ఆలయంలో లీకేజీల నివారణకు, అన్న ప్రసాద కేంద్రం ఆధునీకరణకు టీవీఎస్ సంస్థతో ఎంఓయూ. ఈ పనులు ఉచితంగా చేయనున్న టీవీఎస్ సంస్థ.

## ఎట్టి పరిస్థితుల్లో మా భూములను వదులుకునే ప్రసక్తే లేదు.

**ముఖ్యమంత్రి తమ్ముళ్లు దౌర్జన్యం చేసి మా భూములు లక్కుంటున్నారు:-జైలులో బాధిత రైతులు.**

**లగిచెర్ల ఘటనలో జైలులో వున్న బాధితులను పరామర్శించిన బీజేపీ ఎంపీ లు**

**.....ఈటెల రాజేందర్ (ఎం.పీ)**

**..... డికె అరుణ (ఎం.పీ)**



సంగారెడ్డి నవంబర్ 18 ప్రజ బలం ప్రతినిధి:లగిచెర్ల ఘటనలో జైలులో వున్న బాధితులను పరామర్శించిన బీజేపీ ఎంపీ లు ఈటెల రాజేందర్ (ఎం.పీ), డికె అరుణ (ఎం.పీ)అనంతరం వారితో పాటు బాధితులను ములఖత్ అయినా బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ, లగిచెర్లా గ్రామం నా పార్లమెంట్ పరిధిలో వున్నప్పటికీ లగిచేర్లా సందర్శించేందుకు నన్ను ఎందుకు అనుమతించడం లేదని ప్రశ్నించారు. అక్కడికి ఎంపీ గా నేను వెళ్లేందుకు పూర్తి అధికారం వున్నప్పటికీ అక్కడి పరిస్థితులు నిజానిజాలు బయట ప్రపంచానికి తెలియకుండా ఆపేందుకు ముఖ్యమంత్రి ఎందుకంత తాపత్రయపడుతున్నారు అని అన్నారు.

ఘటన జరిగిన రోజు రాత్రి ముఖ్యమంత్రి తమ్ముడు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు రైతులను భయభ్రాంతులకు గురిచేసి వారి నుండి భూములు గుంజుకున్న విషయం వాస్తవం కదా అని ప్రశ్నించారు.

ముఖ్యమంత్రి సొంత జిల్లాలోనే ఇలాంటి పరిస్థితి వుంటే మరి తన ఉనికికే ప్రమాదం వుందని భావించిన ముఖ్యమంత్రి 144 సేక్షన్ పెట్టి అక్కడి విషయాలు బయటకు తెలియకుండా ఎక్కడికక్కడ అందరినీ అడ్డుకుంటున్నారు.

రైతులను విచక్షణ రహితంగా కొట్టి ఇవాళ్ళ జైల్ లో ఉంచడం చూస్తుంటే ముఖ్యమంత్రి ఒక నియంత లాగా కనపడుతున్నారు అన్నారు. గర్భిణీ మహిళా భర్తను కూడా తీసుకువచ్చి అందరిపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారు.

మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ

రైతులు తమ భూములను వదులుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారిపై కక్షసాధింపు చర్యలకు దిగడం సమంజసం కాదు, రైతులను జైలు లో పెట్టి వారిని విచక్షణ రహితంగా కొట్టడం చూస్తుంటే అక్కడ జరిగిన విషయాలు ఎంత గోప్యంగా వుంచాలనుకుంటున్నారో అర్థం ఔతుంది. లాగిచెర్లా లో జరిగిన వాస్తవాలను ప్రభుత్వం ఎందుకు భయట పెట్టలేకపోతుంది అని అన్నారు. రైతుల పక్షాన బీజేపీ పోరాటం చేస్తుందని వారి కుటుంబాలను కూడా కలుస్తామని అన్నారు. లగిచర్ల గ్రామానికి వెళ్తున్నా నాయకులను ఎందుకు అరెస్టు చేస్తున్నారని అన్నారు. అక్కడికి వెళ్తున్నా డీకే అరుణ ను 13వ తేదిన ఎందుకు అరెస్టు చేశారని ముఖ్యమంత్రి తమ్ముడిని ఎందుకు అక్కడికి అనుమతించారని అన్నారు

అలా అనుమతించడంలో ఆంతర్యం ఏంటని అన్నారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంజిరెడ్డి, రాజేశ్వర్ రావ్ దేశ్పండే, జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్ రావు, వెంకట నరసింహ రెడ్డి సుభాష్ రెడ్డి , కొండాపురం జగన్ ,ద్వారక రావి మినా గౌడ్ , మందుల నాగరాజ్ , రాజు గౌడ్ , దోమల విజయ్ కుమార్ , మండల అధ్యక్షులు సదానంద్ చారి పాపయ్య

జిల్లా మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజుర ఎన్నికల ప్రచారంలో మంత్రి సీతక్క తో కలిసి ఎన్నికల ప్రచారంలో మంత్రి పొన్నం ప్రభాకర్..



హైదరాబాద్ నేను సోదరీ మంత్రి సీతక్క చెబుతున్నాం రాహుల్ గాంధీ చెప్పినట్లుగా ఈ దేశంలో ఎవరు అడ్డుపడినా కుల గణన జరిగి తీరుతుందని మంత్రి పొ?న్నం ప్రభాకర్ అన్నారు.. గడ్కరి, నరేంద్ర మోడీ ఎవరు ఆపలేరు. రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం కుల గణన అంశంపై దేశానికి దిశా దశగా నిలుస్తోంది. కులగణన పై క్యాబినెట్ లో తీర్మానం చేశాం. అసెంబ్లీలో తీర్మానం చేశానీ. ప్లానింగ్ శాఖ ద్వారా కుల గణన విజయవంతంగా నిర్వహిస్తున్ననీ. ఇప్పటికీ 50 శాతానికి పైగా సర్వే పూర్తయింది.

ప్రజలే ముందుకు వచ్చి సర్వేలో తమ వివరాలు నమోదు చేయించుకుంటున్నారు. ఎన్యుమరేటెర్స్ ను ఇంటికి ఆహ్వానించి మరీ వివరాలు ఇస్తున్నారు. ప్రజలంతా సహకరిస్తుంటే కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తున్నారు. మహారాష్ట్ర ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు బిజెపి, బిఆర్ఎస్ వాళ్లు దుష్ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ దేశాన్ని ఐక్యం చేసే పార్టీ. దేశ ప్రజలను ఐక్యంగా ఉంచేందుకు తన త్యాగాలు చేసిన చరిత్ర కాంగ్రెస్ ది. స్వతంత్ర పోరాటంలో స్వతంత్ర భారతదేశంలో త్యాగాలు చేసింది కాంగ్రెస్ నేతలే. రాజుర నియోజకవర్గంలో కాంగ్రెస్ ఘన విజయం సాధిస్తుంది. మహారాష్ట్రలో కాంగ్రెస్ కూటమి గెలుస్తోంది. రాహుల్ గాంధీ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం మహారాష్ట్రలోనూ కాంగ్రెస్ కూటమి కుల గణన చేపడుతోంది. జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు సంక్షేమ ఫలాలు అందిస్తాం. అందుకు తెలంగాణ ప్రభుత్వం సహకారం అందజేస్తుంది.

బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా అసెంబ్లీలో నేను ప్రతిపాదిస్తే సభ ఏకగ్రీవంగా కులదరణ తీర్మానాన్ని ఆమోదించింది.

1.17 కోట్ల కుటుంబాల వివరాలను 87 వేల ఏన్యుమరేటర్లు సేకరిస్తున్నారు. ఒక్కో ఎన్ని మారేటర్ 150 ఇండ్ల వివరాలను సేకరిస్తున్నారు. కుల గణన చేపట్టే వారిని తన్ని తరిమేయాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్గారి అహంకారంతో మాట్లాడుతున్నారు. ప్రజలు ఎవరిని తల్లి తరిమేస్తారో మహారాష్ట్ర ఎన్నికల్లో తేలిపోతుంది. తెలంగాణలో కుల గణన మొదలుపెడితే మోడీ ప్రభుత్వం వణికి పోతుంది. కుల గణన ప్రజలను చీల్చడానికి కాదు. వాటాగా సంక్షేమ ఫలాలు రిజర్వేషన్లు దక్కని వర్గాల కోసమే ఈ సర్వే. రాహుల్ గాంధీ ఆలోచన మేరకు ఈ సర్వే చేస్తున్నాం. కుల గణన లతో వనికిపోయిన బిజెపి నేతలు సుప్రీంకోర్టులో పిటిషన్ కూడా దాఖలు చేశారు. ఆర్ఎస్ఎస్ వాళ్లు కులగలను వ్యతిరేకిస్తూ ఎన్నో ప్రసంగాలు చేశారు. సామాజిక న్యాయాన్ని కాంక్షించే బిజెపి నేతలు బయటకు రండి. మేమెంతో మాకు అంత నిజం చేసుకోవడానికి బిజెపి నాయకత్వాన్ని ప్రశ్నించండి.

హిందూ ముస్లింల పేరుతో ప్రజలను చీల్చి బిజెపి రాజకీయాలు చేస్తుంది.

# ప్రజాబలం

19 నవంబర్ 2024 మంగళవారం


## ఇద్దరూ సమాజంలో సమానులే

అంతర్జాతీయ పురుషుల దినోత్సవం ప్రతి సంవత్సరం నవంబరు 19 న అంతర్జాతీయా స్థాయిలో జరుపబడే ఉత్సవం. ఇది ఐక్య రాజ్య సమితి ఆమోదంతో మొదటగా ట్రినిడాడ్ , టొబాగోలో 1999 లో మొదట ప్రారంభించబడి, 70కి పైగా దేశాలు ఈ దినోత్సవాన్ని జరుపు కొంటు న్నాయి. 1960 ల నుండే రష్యాలో పురుషుల దినోత్సవ ప్రతిపాదన ఉంది. 60వ దశకం నుండి 90వ దశకం వరకూ అసమానత పై అనేక చర్చలు చోటు చేసుకున్నాయి. పాశ్చాత్య దేశాలలో పురుషులు, వారి హక్కులు, అవసరాలు, ఆరోగ్యం, సుఖ సంతోషాల గురించిన ఆలోచన తొంభయవ దశకంలోనే ప్రారంభమైనది. స్త్రీ ఆకాంక్షల ప్రకారం పురుషులు రెక్కలు ముక్కలు చేసు కొంటున్ననూ వారి కృషిని గుర్తించటానికి ఒక్క రోజు కూడా లేదు అని, అప్పటికే అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుప బడుతుండటం పితృ దినోత్సవం జరుపుబడు తున్ననూ, పురుషుల కంటూ ఒక దినోత్సవం లేకపోవటం, ఈ దినోత్సవ ఆలోచనకు దారి తీశాయి. 7 ఫిబ్రవరి 1992న ఇదే ఆలోచనను అమలులోకి తెచ్చారు. పురుషులే కాక స్త్రీలు సైతం ఒక చిన్న సమూహంగా ఏర్పడి మొట్ట మొదటి అంతర్జాతీయ పురుషుల దినోత్సవాన్ని జరిపారు. 1991-92 సమయంలో థామస్ అంతర్జాతీయ పురుషుల దినోత్సవం పై ఒక పుస్తకాన్ని కూడా రచించారు. 1994లో మాల్టాలో 7 ఫిబ్రవరిలో అంతర్జాతీయ పురుషుల దినోత్సవం తొలిసారిగా నిర్వహించ బడింది. వైవాహిక జీవితంలో ఒడిదుడుకులు ఎదుర్కొంటూన్న పురుషు లెవరూ విదేశాలకు వెళ్ళకుండా అక్కడి చట్టాలుండేవి. కోర్టులో కేసులు విచారణ దశలో ఉన్ననూ, భర్తను కారాగారంలోనే ఉంచేవారు. అతి సుదీర్ఘంగా ఈ దినోత్సవాన్ని జరుపుతూ వస్తోన్న దేశాలలో మాల్టానే మొదట నిలచింది. 2009 లో అక్కడి పురుషుల హక్కుల సంఘాలు మిగతా దేశాలోలాగానే 19 నవంబరుకు ఈ దినోత్సవాన్ని మార్చటానికి ఏకగ్రీవంగా అంగీకరించాయి. తర్వాత ట్రినిడాడ్ , టొబాగో, జమైకా, హంగేరి, కెనడా, ఇటలీ, క్యూబా,ఆస్ట్రేలియా, చైనా, హాంగ్‌కాంగ్, డెన్మార్క్, అమెరికా సంయుక్త రాష్ట్రాలు, ఫ్రాన్స్, పాకిస్తాన్, గ్రెనడా ఆంటిగ్వా , బార్బుడా, సెయింటి కిట్స్ , కివిస్ లలో మొదటి అంతర్జాతీయ పురుషుల దినోత్సవం జరుప బడింది. ప్రస్తుతం అధిక సంఖ్యాక దేశాలు పాటిస్తున్నాయి. అంతర్జాతీయ పురుషుల దినోత్సవం చరిత్ర, ప్రత్యేకించి బాలురు/పురుషులు ఎదుర్కొనే సమస్యలను అధిగమిస్తూ, వారి అనుభవాలను పంచుకొంటూ, ప్రాముఖ్యతను వివరిస్తూ వస్తోన్నది. అంతర్జాతీయ పురుషుల దినోత్సవం జరుపటం నేపథ్యంలో గల ప్రాథమిక లక్ష్యాలు..సంఘానికి, వర్గానికి, కుటుంబానికి, వైవాహిక వ్యవస్థకు, శిశు సంరక్షణకు , పర్యావరణకు పురుషులు ఒనగూర్చిన ప్రయోజ నాలను గుర్తించటం, పురుషుల సాంఘిక, భావోద్వేగ, శారీరక , ఆధ్యాత్మిక ఆరోగ్యంపై దృష్టి సారించటంబీ సాంఘిక సేవలలో, విలువలలో, అంచనాలలో , చట్టాలలో పురుషులు ఎదుర్కొం టూన్న వివక్షను చాటటం, స్త్రీ-పురుషుల మధ్యన సఖ్యత, సరైన సంబంధాలను నెలకొల్పటం, లింగ సమానత్వాన్ని వ్యాపింప జేయటం, సంఘంలో పురుషులు/బాలురు ఎదుర్కొనే వివక్షను పురుష జాతికి...సంఘం పట్ల, కుటుంబం పట్ల, వివాహం పట్ల, శిశు సంరక్షణ పట్ల గల సత్సం కల్పము, ఆయా దిశలలో పురుష జాతి సల్పే కృషి, వీటి వలన పురుష జాతికి కలిగే సాధక బాధకాలను విశదీకరించే సందర్భమే అంతర్జాతీయ పురుషుల దినోత్సవము. స్థూలంగా ఈ దినోత్సవం యొక్క విశాల , అంతిమ ధ్యేయం ప్రాథమిక మానవీయ విలువలను పెంపొందించటం. నిరాధార వరకట్న వేధింపు, గృహ హింస వ్యాజ్యాలతో పురుషుల వ్యక్తిగత, వృత్తి సంబంధిత, వైవాహిక జీవితం చిన్నాభిన్న కావటంబీ ఏ నేరము చేయకనే పురుషులు, వారు తోబుట్టువులు, వృద్ధ తల్లిదండ్రులు జైలుపాలు కావటంబీ సంఘం, వ్యవస్థ, చట్టాలు, ప్రసార మాధ్యమాలు, స్త్రీ వాదులు, స్త్రీ వాద సంస్థలు, తల్లి, ఆడ పడుచు స్థానాలలో ఉన్న స్త్రీలను విస్మరించి కేవలం భార్య స్థానంలో ఉన్న స్త్రీలను మాత్రమే స్త్రీలుగా పరిగణించటంతో ఈ వైఖరిని ఖండిస్తూ, ఈ దృక్పథంలో మార్పును ఆశిస్తూ భారతీయ స్త్రీలు సైతం అంతర్జాతీయ పురుషుల దినోత్సవంలో పాలుపంచు కోవటం ప్రారంభించారు. చట్టపరమైన తీవ్రవాదాన్ని ఆపమని, అకారణంగా బనాయించబడే 498ఏ/గృహహింస వ్యాజ్యాలకు అడ్డుకట్ట వేయమని అంతర్జాతీయ పురుషుల దినోత్సవం సందర్భంగా 2007 లో కలకత్తా నగరంలో భారతీయ మహిళలు ప్లేకార్డులు ప్రదర్శిస్తూ కవాతును నిర్వహించారు. అలాగే పురుష హక్కుల సంస్థ సేవ్ ఇండియన్ ఫ్యామిలీ అంతర్జాతీయ పురుషుల దినోత్సవాన్ని జరపటానికి పిలుపు నిచ్చింది. పురుషులకు కూడా సంక్షేమ శాఖ నెలకొల్పాలన్నది సంస్థ ప్రధాన డిమాండు. భారత దేశంలో పన్ను కట్టేవారిలో 82% శాతం పురుషులేనని, కానీ గడచిన 60 సంవత్సరాలలో పురుషుల సంక్షేమానికి ఒక్క రూపాయి కూడా వెచ్చించ బడలేదని పేర్కొన్నారు. వివక్ష లేని గృహహింస చట్టాలు కావాలని, పురుషుల సమస్యలు పరిగణలోకి తీసుకోవాలని ఈ దినోత్సవాన్ని ఇతర పురుషుల హక్కుల సంస్థలు సమర్థించాయి. నిత్యజీవితంలో పురుషుడు ఎన్నో కష్టాలను పడుతుంటాడని అతనికి ఇది కేవలం ఒక చిన్ని కృతజ్ఞత తెలిపే సందర్భంగా సంఘాలు పేర్కొన్నాయి. తనకేం కావాలో, తనకు ఇష్టమైనదేదో, తన మనస్తత్వ మేమిటో తెలుసుకొనే లోపే పురుషుడు యాంత్రిక జీవితాన్ని అంది పుచ్చు కొంటాడని, పురుషుని త్యాగం అక్కడే మొదలవు తుందన్నాయి. స్త్రీ విమోచనకు కృషి చేసిన పురుషులను గుర్తు చేసుకొంటూ, వారు లేనిదే స్త్రీ జాతి ఈ రోజున ఇంత ముందుకు పోలేక పోయేదన్నాయి. పురుషులు కూడా మానవులేనని, ఒక స్త్రీకి ప్రేమాభి మానాలు ఎంత అవసరమో, పురుషుడికి కూడా అంతే అవసరం అని, సృష్టిలో స్త్రీ – పురుషులిరువురూ భాగస్థులేనని, పురుషులు గ్రహాంతర వాసుల నుండి రాలేదని అని వివరించాయి. ప్రస్తుత సాంఘిక దృక్పథంలో పురుషుడిని దురుసుగా ప్రవర్తించే ప్రతిబింబాలుగానే చూపటం జరుగుతోందని దీనిని మార్చ వలసిన అవసరం ఎంతైనా ఉన్నదని ఈ దినోత్సవాన్ని జరిపే వారి అభిప్రాయం.

## వంట యొక్క అవశేషాలను కాల్చడం



**ప్రజాబలం లక్షెట్టిపేట మండల రిపోర్టర్ నవంబర్ 18 :** పర్యావరణానికి జరిగే హాని ఆరోగ్యానికి సంబంధించిన సమస్యలపై రైతులకు అవగాహన కార్యక్రమం ఉత్కూరు వరి కొనుగోలు కేంద్రంలో మండల వ్యవసాయ శాఖ అధికారి ఆర్ శ్రీకాంత్ నిర్వహించడం జరిగింది. సోమవారం ఈసందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ... రైతులకు పంట అవశేషాలను కాల్చడం ద్వారా నేల యొక్క సారవంతం దెబ్బ తినడమే కాకుండా వాయు కాలుష్యం మరియు శ్వాస కోస వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని తెలియజేయడం జరిగింది కావున రైతులు సాధ్యమైనంత వరకు పంట అవశేషాలను నేలలో కలియదున్ని ఎస్ ఎస్ పి వాడడం ద్వారా త్వరగా త్వరగా కుళ్లిపోయి తద్వారా పోషకాలు మొక్కలకు అందే అవకాశం కలుగుతుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారిని శ్రీనిక, రైతులు,యూత్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు రాందేని చిన్న వెంకటేష్ పాల్గొనడం జరిగింది.

## రైతులు సన్న వడ్ల బోనస్ సద్వినియోగం చేసుకోవాలి ఏ ఈ ఓ అనిత



**ప్రజాబలం కొల్చారం మండలం నవంబర్ 18**మెదక్ జిల్లా కొల్చారం మండలం వెంకటాపూర్ గ్రామంలో సన్న వడ్లు బోనస్ 500.రు.. విషయంలో ప్రభుత్వం చెప్పిన నిబంధన మేరకు కొల్చారం మండల ఏఈఓ అనిత సోమవారం నాడు వెంకటాపూర్ గ్రామంలో ని ఐకెపి సెంటర్లో దొడ్డు వడ్లు పూర్తిగా మిల్లులకు చేరుకున్న సందర్భంలో సన్న వడ్లు కొనుగోలు చేసే తరుణంలో స్థానిక ఏఈఓ ద్వారా వడ్ల పరిమాణం పొడవు మరియు వెడల్పు, ప్రభుత్వం నిర్దేశించిన పరికరాల సాయంతో స్థానిక ఏ ఈ ఓ అనిత నిర్ధారించడం జరిగింది. అనంతరం ఏఈఓ మాట్లాడుతూ సన్న వడ్లను మిషన్ ద్వారా ప్యాడి క్లీన్ చేసిన తర్వాతనే కొనుగోలు చేస్తామని, ప్రతి ఒక్క రైతు ప్యాడి క్లీనర్ వడ్లను క్లీన్ గా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ అనిత ఐకెపి సెంటర్ యశోద రైతులు తదితరులు పాల్గొన్నారు

## అటెండర్ మృతికి నివాళులు





ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నవంబర్ 18:మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ లో అటెండర్ (ఔట్ సోర్సింగ్) శనివారం కారు ప్రమాదంలో మరణించిన శివకుమార్ కు సోమవారం కలెక్టరేట్ లో అకౌంట్స్ అధికారి రాంమోహన్ తో కలిసి జిల్లారెవెన్యూ అధికారి హరిప్రియ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ శివ కుమార్ చాలా బాధ్యతగా విధులు నిర్వహించేవారని, అతని ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు. శివ కుమార్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## వార్డెన్ వేధింపులతో ఇద్దరు విద్యార్ధినీలు ఆత్మహత్యాయత్నం

పల్నాడు సత్తెనపల్లి వెంకటపతి కాలనీ ఎస్సీ హాస్టల్లో మాత్రలు మింగి ఇద్దరు విద్యార్థులు ఆత్మహత్య యత్నం చేసారు. విద్యార్థినీలు సరిత (19), అఖిల (16) ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. హాస్టల్ వార్డెన్ రాణి వేధింపులే కారణమని విద్యార్థినీలు చెబుతున్నారు. భోజనం బాగోలేదని పలుమార్లు కంప్లైంట్ ఇచ్చినందుకు ఏదో ఒక వంకతో టార్చర్ పెడుతుందని ఆరోపించారు. హాస్టల్ వార్డెన్ తీరు పై విద్యార్థినిల తల్లిదండ్రులు రెండు రోజుల క్రితం పోలీసులకు ఫిర్యాదు చేసారు. బాధితులు సత్తెనపల్లి ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. ప్రాథమిక చికిత్స అనంతరం వారిని మెరుగైన చికిత్స కోసం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ప్రజావాణి లో వినతిపత్రం అందజేసిన సతీష్‌గౌడ్



**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:**సోమవారంనాడు ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా గోషామహల్ నియోజకవర్గం లోని గంఫొండ్రిడివిజన్ , జాంబాగ్ డివిజన్‌లలో ఆదాయం ను పెంచుకొనే మార్గలకు సంబంధించిన వినతిపత్రం సమర్పించడం జరిగింది. 1. ఈసమియా బజార్లో డంప్ యార్డ్ ను తొలగించాలి. 2. నియోజకవర్గం లో పోడయినా స్ట్రీట్ లైట్స్ ను మార్చాలి. 3. సుల్తాన్ బజార్ క్లాక్ టవర్ వద్ద ఫుట్ పాత్ ను ఆక్రమించుకున్న వారిని తొలగించాలి. 4. పాడయినా రోడ్లను బాగుపర్చాలి. 5. టాక్స్ విభాగం, టౌన్ ప్లానింగ్ లో వున్న అవినీతి కీ పాల్పడుతున్న వారిని తొలగించాలని వినతిపత్రం లో కోరడమైనది. ఈ కార్యాక్రమంలో బద్దం సతీష్ గౌడ్ కన్వినర్ గోషామహల్ నియోజకవర్గం డెవలప్మెంట్ ఫోరమ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాధా కృష్ణ, అశోక్, నరేందర్,లోహిత్, చెందు గౌడ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రలో ఆకస్మాతుగా తనిఖీ చేసిన డాక్టర్ శ్రీరామ్





**ప్రజాబలం కొల్చారం మండలం నవంబర్ (18)** కొల్చారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ మరియు జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీ డాక్టర్ నవీన్ కుమార్ గారు ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఇందులో భాగంగా ఆరోగ్య కేంద్రంలో ఉన్న అన్ని రూములను తనిఖీ చేయడం జరిగింది. అదేవిధంగా స్టాఫ్ అందరికీ సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది ఇక్కడ ఇచ్చే సర్వీసు ఇవ్వడం చాలా బాగుందని సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది ఈ విధంగానే రోజు మీ వీధిలో నిర్వహించుకోవాలని మీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మంచి పేరు తీసుకురావాలని తెలియజేసినారు ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి గారు డాక్టర్ రమేష్ గారు, ఆయుష్ మెడికల్ ఆఫీసర్ గారు శ్రీమతి హర్ష మేడం గారు,%ా%. మదన్మోహన్ ఎంపీహెచ్ఇఓ యేసుమని పిహెచ్ఎన్ మార్తా సూపర్వైజర్ , ఫార్మసిస్ట్ సరిత గారు ఆరోగ్య కేంద్ర సిబ్బంది మరియు ఫీల్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

## విట్టల్ రెడ్డి తల్లి దశ దిశ కర్మకు.. నివాళులర్పించిన నాయకులు...



**ప్రజాబలం కొల్చారం మండలం నవంబర్ 18**మెదక్ జిల్లా చేగుంట మండలం వడియారం గ్రామం లో మాజీ ఉప సర్పంచ్ జీడిపల్లి విట్టల్ రెడ్డి తల్లి దశదినకర్మకు పాల్గొని నివాళులర్పించిన, చేగుంట తాజా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రజనకు ప్రవీణ్ కుమార్, చందాయిపేట తాజా మాజీ సర్పంచ్ బుడ్డ భాగ్యరాజ్, మరియు కమ్మరి రాజు, రజనకు రాము, ఎండి నదీమ్ తదితరులు పాల్గొన్నారు.

## అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలో హైడ్రా కొరడా

సంగారెడ్డి అమీన్ పూర్ మునిసిపాలిటీ లోని వందనపురి కాలనీలో 848 సర్వే నంబర్ లో అక్రమ నిర్మాణాలపై కొరడా ఝుళిపించింది. రోడ్డును ఆక్రమించి ఇంటి నిర్మాణం గుర్తించారు. భారీ యంత్రాలతో రంగంలోకి దిగి కూల్చివేసారు. ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా పెద్ద ఎత్తున పోలీసులను మోహరించారు.

# న్యూ మిలీనియం స్కూల్లో ఎంఈఓ తనిఖీలు

## నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చిన ప్రిన్సిపల్

## ఊర్లో లేను అంటున్న కరస్పాండెంట్





**జమ్మికుంట ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 18** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని న్యూ మిలీనియం స్కూల్ పై విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గతంలో స్థానిక ఎంఈఓ కి ఇచ్చినటువంటి ఫిర్యాదు మేరకు సోమవారం న్యూ మిలీనియం స్కూల్ పై ఎంఈఓ తనిఖీలు నిర్వహించారు.విద్యార్థి సంఘాల తో పాటు స్కూల్లోకి వెళ్లి ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగింది ఈ తనిఖీలలో భాగంగా స్కూల్లో ఉండాల్సినటువంటి కనీస మౌలిక సదుపాయాలు లేకుండా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా స్కూల్ ఒక చోట నుండి మరొక చోటికి మార్చినప్పటికీ స్కూల్ షిఫ్టింగ్ పర్మిషన్ లేకుండా మిలీనియం స్కూల్లో ఐఐటి నీట్ ఫౌండేషన్ పేరిట వేలాది రూపాయలు దండుకుంటు విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తుందన్నారు. ఎందుకంటే ఐఐటి ఫౌండేషన్ కి అసలు ఎటువంటి అనుమతులు లేవని అన్నారు. అట్టి స్కూల్లో బాస్ స్కీం విద్యార్థులు ఉన్నప్పటికిని ఒకే హాస్టల్ ఒకే స్కూల్ బిల్డింగ్ లో విద్యను బోధించడం సరైన పద్ధతి కాదని, న్యూ మిలీనియం స్కూల్లో తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ తన దగ్గర ఎటువంటి ప్రభుత్వ అనుమతి పత్రాలు లేవని చెబుతూ ఏ ఒక్క అనుమతి పత్రం అడిగిన నాకు తెలియదు అనే జవాబు మాత్రమే ఇవ్వడం జరిగిందనీ మండల విద్యాధికారి కి ఎలాంటి అనుమతి పత్రాలు అందజేయకపోగా హాస్టల్లో, క్లాసు రూమ్ లో ఇష్టం వచ్చినట్టు పిల్లలను కింద కూర్చోబెట్టడం జరిగిందని అన్నారు. స్కూల్లో ఏదైనా అగ్ని ప్రమాదం జరిగితే కనీసం ఫైర్ సేఫ్టీ కూడా లేదని అలాగే వసతి గృహంలో వంటకు కమర్షియల్ మొద్దులు కాకుండా ఇంటిలో వాడే నార్మల్ గ్యాస్ సిలిండర్లు వాడుతున్నారని దానివలన ప్రమాదం జరిగే సూచనలు ఉన్నాయని అన్నారు. సెక్షన్లు వేరైనా ఒకే తరగతి గదిలో తరగతులు నిబంధనలు విరుద్ధంగా నిర్వహిస్తున్నారు. పిల్లలను, తల్లిదండ్రులను ఇబ్బందులకు గురిచేస్తుంది న్యూ మిలీనియం స్కూల్ పైన శాఖపరమైన చర్యలు తీసుకొని వారి యొక్క స్కూల్ రిజిస్ట్రేషన్ రద్దుచేసి పిల్లలందరికీ న్యాయం చేయాలని కోరుతున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘ నాయకులు ఎండి సజ్జు, అమ్మ వెంకటేష్ యాదవ్ , గట్టు సాయిరాం,బత్తుల రాజు, కరంకొండ శ్రావణ్ కుమార్, చెల్పూర్ రాములు,కొత్త గణపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# యాంటీ మైక్రో బయల్ రెసిస్టెన్స్ ( ఏ ఎం ఆర్ )మీద అవగాహన కార్యక్రమం

## డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు



**జమ్మికుంట ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 18** హుజురాబాద్ డివిజన్ పరిధిలోని వావిలాల,ఇల్లంతకుంట, చెల్పూరు,వీణవంక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బంది సూపర్వైజర్స్ ఏఎన్ఎం లకు సామాజిక ఆరోగ్య కేంద్రం జమ్మికుంట లో (ఏ ఎం ఆర్ )మీద డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ చందు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏఎంఆర్ నవంబర్ 18 తేదీ నుండి 24 తేదీ వరకు ఉంటుందని ఈ సంవత్సరం కూడా ఈనెల 18న తేదీ నుండి 24వ తేదీ వరకు ఈ వీక్ క్యాంపెయిన్ లో వైద్య సిబ్బంది ప్రజలకు మితిమీరిన యాంటీబయాటిక్స్ వాడడం వల్ల జరిగే దుష్ప్రభావాలు గురించి ప్రజలకు వివరించాలని బ్యాక్టీరియా వైరస్ లు శిలీంద్రాలు కాలక్రమంలో మారుతుంటాయి కావున అనవసరంగా ఆంటీ బయోటిక్స్ వాడొద్దని గ్రామాలలో సరైన శిక్షణలేని వారిని సంప్రదించవద్దని అర్హత ఉన్న వైద్యుడు సూచించిన మందులు మాత్రమే వాడాలని ప్రభుత్వ ఆసుపత్రులను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు వివరించాలని వైద్య సిబ్బందికి సూచించారు



– ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలి,

– డి సి హెచ్ డాక్టర్ కృష్ణ ప్రసాద్...

వావిలాల, వీణవంక ,చెల్పూరు ఇల్లందకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బంది సూపర్వైజర్స్ ఏఎన్ఎం లకు జమ్మికుంట హుజురాబాద్ సామాజిక ఆరోగ్య కేంద్రాలలో సాధారణ ప్రసవాలు జరిగేలా ప్రోత్సహించాలని డి సి హెచ్ డాక్టర్ కృష్ణ ప్రసాద్ కోరడం జరిగింది ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవం జరిగితే తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని ప్రభుత్వ ప్రోత్సాహకాలు ఉంటాయని గర్భిణీలకు వివరించాలని ఆరోగ్యశాఖ సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో డిసిహెచ్ డాక్టర్ కృష్ణ ప్రసాద్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు, సివిల్ హాస్పిటల్ సూపరింటెంట్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ ప్రణీత గైనకాలజిస్ట్, శ్యామల కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్ మోహన్ రెడ్డి, సూపర్వైజర్స్ అరుణ, సదానందం ,విజయ మరియు ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఐ.ఎన్.టి.యూ.సి సీనియర్ ఉపాధ్యక్షుడిగా కాంపెల్లి సమ్మయ్య



**ప్రజాబలం మందమర్రి మండల రిపోర్టర్ నవంబర్ 18** :కార్మికుల హక్కుల సాధన కోసం అహర్నిశలు శ్రమిస్తూ సంఘం కోసం పనిచేస్తున్న ఐ.ఎన్.టి.యూ.సి సీనియర్ ఉపాధ్యక్షుడుగా మందమర్రి చెందిన కాంపెల్లి సమ్మయ్యను నియమించారు. ఈ సందర్భంగా కాంపెల్లి సమ్మయ్య మాట్లాడుతూ సింగరేణి ఏరియాలో సింగరేణి కోల్ మైన్స్ లెబర్ యూనియన్ సంఘం పటిష్టతకు కృషి చేస్తానని మరోసారి కమిటీలో నాకు అవకాశం కల్పించిన ఐ.ఎన్.టి.యూ.సి అద్యక్షులు డాక్టర్ జి. సంజీవరెడ్డికి, తెలంగాణ రాష్ట్ర మినిమమ్ వెజెస్ బోర్డు చైర్మన్,సింగరేణి కోల్ మైన్స్ యూనియన్ సెక్రటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్ కి దన్యదాలు తెలిపారు.

# బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కు విశేష స్పందన



**ప్రజాబలం బెల్లంపల్లి నియోజకవర్గం రిపోర్టర్ నవంబర్ 18 :** బెల్లంపల్లి పట్టణం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని ప్రజల సమస్యల పరిష్కార నిమిత్తం ఎమ్మెల్యే గడ్డం వినోద్ కుమార్ డివిజన్ స్థాయి,మండల స్థాయి అధికారుల సమక్షంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు హాజరై వినతి పత్రాలు ప్రజలు అందజేశారు. నియోజకవర్గంలోని ప్రజలు క్యాంపు కార్యాలయానికి చేరుకుని తమకు రేషన్ కార్డులు లేవని, కొత్తవి మంజూరు చేయాలని,వితంతు, ఒంటరి మహిళ, వికలాంగ పెన్షన్లు రావడం లేదని, ఉండడానికి ఇండ్లు లేవని,ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని,భూ సమస్యలు ఉన్నాయని ఫిర్యాదులలో పేర్కొనడం జరిగింది. కొన్ని సమస్యలను ప్రజా దర్బార్ లో అక్కడికక్కడే పరిష్కారం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడ్డ వినోద్ కుమార్ మాట్లాడుతూ...

ప్రజా దర్బార్ కు సహకరించిన అధికారులకు కృతజ్ఞతలు

వచ్చిన 300 ఫిర్యాదులను అధికారులతో రివ్యూ మీటింగ్ ఏర్పాటుచేసి సమస్యలను పరిష్కరిస్తా%శీ%,చట్ట విరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ ను ఆదేశించారు

కార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,ఇతర ప్రజాప్రతినిధులు,పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# ఖమ్మంలో అమిగోస్ ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభం





**ఖమ్మం ప్రతినిధి (ప్రజాబలం)** ఖమ్మం నగరంలో అల్లిపురం రోడ్ లో కొత్తపల్లి జానకిరామ్ బూసం దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో నూతనంగా అమిగోస్ ఫ్యామిలీ రెస్టారెంట్ ను 19వ డివిజన్ సిపిఐ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దుద్దుకూరి వెంకటేశ్వర్లు రావూరి సైదుబాబు పాల్గొన్నారు ఈ సందర్భంగా కార్పొరేటర్లు మాట్లాడుతూ ప్రజల అందరికీ ధరలు అందుబాటులో ఉంటూ మెరుగైన ఆహారాన్ని అందిస్తూ మంచి పేరు సంపాదించుకోవాలని ఆకాంక్షించారు నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మల్లేష్ కాంగ్రెస్ పార్టీ పెద్దలు పాషా నర్సిరెడ్డి పరికముక్కుల కాలనీ రాము, గణేష్ సత్తి గోపాల్ రఘురాం మంగపతి జవాన్ నాగరాజు తిగుళ్ల వెంకన్న మరియు బంధువులు మిత్రులు తదితరులు పాల్గొన్నారు

# హెచ్.డి.ఎఫ్. సి బ్యాంక్ లో కార్మికులు జీరో ఖాతా తెరవాలి



**ప్రజాబలం మందమర్రి మండల రిపోర్టర్ నవంబర్ 18 :**మందమర్రి ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలో సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఏరియాలోని కాంట్రాక్టర్ లతో ఎస్ ఓ టు జి ఎం విజయ ప్రసాద్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులకు యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ పేరిట హెచ్ డి ఎఫ్. సి బ్యాంకుతో 26 న ఒప్పందం చేసుకుందని తెలిపారు. ప్రతి కార్మికుడు బ్యాంకులో జీరో అకౌంట్ ని తీసుకోవాలని పేర్కొన్నారు కార్మికుడు విధుల్లో లేదా బయట చనిపోతే కుటుంబానికి ఇన్సూరెన్స్ డబ్బులు రూపాయలు 20 లక్షలు బీమా వస్తుందని అన్నారు. కార్మికుడు డెబిట్ కార్డును 6 మాసాలకు ఒకసారి స్వైపింగ్ చేసి ఉపయోగించినట్లయితే ఆ కుటుంబాలకు అదనంగా రూపాయలు 10 లక్షలు కార్మికుడి కుటుంబంలోని పిల్లలు చదువుకున్నట్లయితే రూపాలు 4 లక్షలు ఇవ్వనున్నట్లు తెలిపారు. సింగరేణిలో పనిచేస్తున్న అన్ని విభాగాల కార్మికులు బ్యాంకులో ఖాతా నమోదు చేసుకోవాలని సూచించారు, ఖాతా తీసుకునేందుకు ఆధార్ కార్డు, పాన్ కార్డు, ఫోటో అవసరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్, శాంతికని ఏజెంట్ డి.జి.ఎం ఖాదిర్ పాష, సివిల్ ఎస్.ఈ రాము , హెచ్.డి.ఎఫ్. సి మంచిర్యాల్ బ్యాంక్ మేనేజర్ ప్రభాకర్, అధికారులు కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# అలనాటి మేటి కుస్తీవీరుడు

కుస్తీ వీరుడు దారాసింగ్. దశాబ్దాల క్రితం బాగా పేరున్న వ్యక్తి. ఒకనాడు యువతరానికి రోల్ మోడల్. ఆ రోజుల్లో ప్రతి యువకుడు దారాసింగ్ లా కండలు కలిగి ఆకర్షణీయంగా ఉండాలని కోరుకునే వారు. దారా సింగ్ గా సుపరిచితులు అయిన దారా సింగ్ రణ్‌ధావా 1928 నవంబరు 19 – 2012 జూలై 12) ఒక భారతీయ ప్రొఫెషనల్ రెజ్లర్, నటుడు, రాజకీయవేత్త . ఆయన 1952 లో నటించడం ప్రారంభించాడు. రాజ్యసభకు నామినేట్ అయిన మొదటి క్రీడాకారుడు. హిందీ, పంజాబీ చిత్ర నిర్మాత, దర్శకుడు, రచయితగా పనిచేశాడు. ఆయన సినిమాలతో పాటు, టెలివిజన్‌లో కూడా నటించాడు. బజరంగ్బలి (1976) చిత్రంలోను, రామానంద్ సాగర్ నిర్మించిన రామాయణంలోనూ హనుమంతుడి పాత్రతో అతడు ప్రాచుర్యం పొందాడు.పంజాబ్ మజా ప్రాంతంలోని ధర్మూచక్ గ్రామంలో, రణ్‌ధావా జాట్ సిక్కు కుటుంబంలో 1928 నవంబరు 19 న దీదార్ సింగ్ రాంధవాగా జన్మించాడు. ఆ సమయంలో భారతదేశం బ్రిటిషు వలస పాలనలో ఉంది. ఆయన 1947 లో సింగపూర్ వచ్చాడు. అక్కడ డ్రమ్-తయారీ మిల్లులో పనిచేశాడు. గ్రేట్ వరల్డ్ స్టేడియంలో హర్నాం సింగ్ ఆధ్వర్యంలో తన కుస్తీ శిక్షణను ప్రారంభించాడు. ఆయన ఎత్తు 6 అడుగుల 2 అంగుళాలు ఉండేవాడు. బరువు 127 కిలోలు, ఛాతీ కొలత 53 అంగుళాలు. అతని శరీరాకృతి కారణంగా, అతను భారతీయ కుస్తీ శైలి అయిన పెహల్వానీని చేపట్టమని ప్రోత్సహించాడు. ప్రొఫెషనల్ రెజ్లింగ్‌కు మారిన తరువాత, అతను బిల్ వెర్నా, ఫిర్పో జిబిస్కో, జాన్ డా సిల్వా, రికిడాజాన్, డానీ లించ్, స్కీ హాయ్ లీ వంటి ప్రత్యర్థులతో ప్రపంచవ్యాప్తంగా పోటీ పడ్డాడు. అతడు కింగ్ కాంగ్ ను మట్టికరిపించిన వైనం ఇప్పటికీ గుర్తు చేసుకుంటారు. 1954 లో దారా, రుస్తాం-ఎ-హింద్ (ఛాంపియన్ ఆఫ్ ఇండియా) టోర్నమెంట్‌లో పాల్గొన్నాడు. అక్కడ టైగర్ జోగిందర్ సింగ్‌ను ఓడించి ఫైనల్‌ను గెలుచు కున్నాడు. మహారాజా హరి సింగ్ నుండి వెండి కప్పును అందు కున్నాడు.1959 లో, కలకత్తాలో జార్జ్ గోర్డింకోను ఓడించి కామన్వెల్త్ ఛాంపియన్‌షిప్‌ను గెలుచు కున్నాడు. 1968 మే 29 న బొంబాయిలో, లౌ తేస్‌పై విజయంతో అతను ప్రపంచ ఛాంపియన్‌షిప్ సాధించాడు. ఆయన విరమణ ప్రకటించక ముందు చివరి టోర్నమెంట్ 1983 జూన్ లో ఢిల్లీలో జరిగింది. దారా సింగ్ తన గ్రామాన్ని సింగపూర్ కోసం 1948 లో విడిచిపెట్టాడు. ఆయన 1952 లో సంగ్దిల్‌తో కలిసి నటుడిగా తన వృత్తిని ప్రారంభించాడు. చాలా సంవత్సరాలు స్టంట్ ఫిల్మ్ యాక్టరుగా నటించాడు. బాబుభాయ్ మిస్త్రీ చిత్రం కింగ్ కాంగ్ (1962) లో తన మొదటి ప్రధాన పాత్రను పోషించాడు. 1963 నుండి దారా ప్రముఖ హీరోయిన్ ముంతాజ్ తో కలిసి 16 హిందీ చిత్రాలలో నటించాడు. ఈ జంట అత్యధిక పారితోషికం పొందిన బి-గ్రేడ్ నటులు అయ్యారు. సింగ్ ఒక్కో చిత్రానికి దాదాపు నాలుగు లక్షల రూపాయలు అందుకున్నాడు. అతను 1980 ల చివరలో టెలివిజన్‌లో నటించేందుకు వెళ్ళాడు. భారతీయ ఇతిహాసం రామాయణం టెలివిజన్ సీరియల్లో హనుమంతుడి పాత్రను పోషించాడు. వీర్ భీమ్ సేన్, రామాయణం వంటి అనేక చిత్రాలలో, ఇతర టెలివిజన్ సీరియల్స్ లో కూడా ఆయన నటించాడు. అతను అనేక సార్లు మహా భారతంలో భీమ పాత్ర పోషించాడు. బలరాముడు, శివుడి పాత్రలు కూడా ధరించాడు.సింగ్ 1998 జనవరిలో భారతీయ జనతా పార్టీలో చేరారు. రాజ్యసభకు నామినేట్ అయిన తొలి క్రీడాకారుడు దారా సింగ్. ఆయన 2003 – 2009 కాలంలో రాజ్యసభ సభ్యుడిగా పని చేసాడు. జాట్ మహాసభ అధ్యక్షుడిగా కూడా ఉన్నాడు. గుండెపోటుతో దారా సింగ్‌ను 2012 జూలై 7 న కోకిలాబెన్ ధీరూభాయ్ అంబానీ ఆసుపత్రిలో చేర్చారు. రెండు రోజుల తరువాత, రక్త ప్రవాహం లేకపోవడం వల్ల అతనికి మెదడు దెబ్బతిన్నట్లు నిర్ధారించారు. దారా 2012 జూలై 11 న ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయ్యాడు. మరుసటి రోజే ముంబైలోని తన ఇంటిలో మరణించాడు. జుహూ శ్మశానవాటికలో దహనం చేశారు.

# ఇక ఏపీలో ప్రైమరీ స్కూల్స్ లో మార్పులు

విజయవాడ, నవంబర్ 18, ఏపీలో ఇకపై రెండు రకాల ప్రాథమిక పాఠశాలలు నడపాలని ప్రభుత్వం నిర్ణయించింది. అదే విధంగా స్కూళ్ల టైమింగ్స్ మార్పుపై కూడా నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే నెల్లూరు జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా అమలు చేసేందుకు ఉత్తర్వులు జారీ అయ్యాయి.ఏపీ ప్రభుత్వం పాఠశాల విద్యకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. ఇక నుంచి రెండు రకాల ప్రాథమిక పాఠశాలలు నడపాలని నిర్ణయించింది. అలాగే స్కూల్ టైమింగ్స్ మార్పుపై కూడా నిర్ణయిం తీసుకుంది. దీనికి సంబంధించి ఇప్పటికే నెల్లూరు జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా అమలు చేసేందుకు అధికారులు ఉత్తర్వులు ఇచ్చారు.

రెండు రకాలుగా ప్రాథమిక పాఠశాలలు

1. బేసిక్ ప్రైమరీ స్కూల్
2. మోడల్ ప్రైమరీ స్కూల్

1. బేసిక్ ప్రైమరీ స్కూల్

బేసిక్ ప్రైమరీ స్కూల్స్‌లో పీపీ-1, పీపీ-2తో బాటు 1, 2 తరగతులు ఉంటాయి. సోషల్ బ్యారియర్స్, నేచురల్ బ్యారియర్స్ ఉన్న చోట పీపీ-1, పీపీ-2తో బాటు 1 నుండి 5 తరగతులు కూడా నిర్వహించబడతాయి. 20 లోపు విద్యార్థులకు ఒక ఎస్‌జీటీ, 21 నుండి 60 లోపు విద్యార్థులకు ఇద్దరు ఎస్‌జీటీలు, ఆపై ప్రతి 30 మందికి ఒక ఎస్‌జీటీ ఉపాధ్యాయులు ఉంటారు.

2. మోడల్ ప్రైమరీ స్కూల్

ప్రతి రెవెన్యూ గ్రామ పంచాయితీలో ఒక మోడల్ ప్రైమరీ స్కూల్ ఏర్పాటు చేస్తారు. విద్యార్థుల సంఖ్య 100, అంతకంటే ఎక్కువ ఉంటే ప్రతి తరగతికి ఒక టీచర్‌ను కేటాయిస్తారు. 120 రోల్ దాటిన ప్రతి స్కూల్‌కు ఒక ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయుడిని కేటాయిస్తారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి మోడల్ ప్రైమరీ స్కూల్స్‌ను పునః ప్రారంభిస్తారు. ముందుగా 70, 80 మంది విద్యార్థులు ఉన్నప్పటికీ ఆ ప్రైమరీ స్కూల్‌ను మోడల్ ప్రైమరీ స్కూల్‌గా గుర్తిస్తారు. ఐదు తరగతులకు ఐదుగురు టీచర్లను ఇస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా రానున్న 2, 3 ఏళ్ళలో 9 వేల నుండి 10 వేల పాఠశాలలను మోడల్ ప్రైమరీ స్కూల్స్‌గా మార్చడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తుంది.

1. ప్రాథమికోన్నత పాఠశాలలు

6,7,8 తరగతుల విద్యార్థులు 60 కంటే తక్కువ ఉంటే ఆ పాఠశాలను ప్రాథమిక పాఠశాలగా తగ్గించాలని, 60 కంటే ఎక్కువ ఉంటే దానిని ఉన్నత పాఠశాలగా అప్‌గ్రేడ్ చేయాలని ప్రభుత్వ ఆలోచన చేస్తోంది. 6,7,8 తరగతుల విద్యార్థుల సంఖ్య 30 లోపు ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలను ప్రాథమిక పాఠశాలలుగా తగ్గిస్తారు. విద్యార్థుల సంఖ్య 31 నుండి 59 లోపు ఉండి గిరిజన ప్రాంతాలు, తండాలు, కాలనీలలో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలలకు సమీప హైస్కూల్ 5 కిలో మీటర్ల పైబడి దూరం ఉన్నట్లయితే వాటిని అప్పర్ ప్రైమరీ (యూపీ) స్కూల్స్‌గా కొనసాగిస్తారు.

2. ఉన్నత పాఠశాలలు : 75 మంది, అంతకంటే ఎక్కువ మంది విద్యార్థులు ఉన్న ప్రతి హైస్కూల్‌కు గ్రేడ్ ఎఎ ప్రధానోపాధ్యాయు, పీఈటీ పోస్టులు తప్పనిసరిగా కేటాయిస్తారు. వర్క్ 36 పీరియడ్లకు మించి లేకుండా చూస్తారు. వీటన్నింటికి సంబంధించి నవంబర్ 30 నాటికి డ్రాఫ్ట్ ప్రతిపాదనలను పూర్తి చేస్తారు.

స్కూల్ టైమింగ్స్‌లో మార్పులు..నెల్లూరులో ప్రారంభమైన పైలట్ ప్రాజెక్టు

రాష్ట్రంలో పాఠశాలల్లో టైమింగ్స్ మారనున్నాయి. అందుకు రాష్ట్ర కొత్త టైమింగ్స్ తీసుకొచ్చింది. ఇది రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసే ముందు, పైలట్ ప్రాజెక్టుగా నెల్లూరు జిల్లాలో అమలు చేసేందుకు ఉత్తర్వులు శనివారం ఇచ్చారు. విద్యా సంవత్సరంలో 2024-25లో పాఠశాల సమయాలను మార్చాలని ప్రతిపాదించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. పాత పని వేళలు, వెయిటేజీలతో పాటు, ప్రతి పీరియడ్ సమయాన్ని మాత్రమే పెంచాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. తద్వారా ప్రతి ఉపాధ్యాయుడు సిలబస్‌ను కవర్ చేయడానికి, అలాగే బోధనా అభ్యాస ప్రక్రియకు తగినంత సమయం ఇవ్వనున్నారు.

ప్రతిపాదిత టైమింగ్స్

ఉదయం 9.00 గంటలకు మొదటి బెల్

ఉదయం 9.05 గంటలకు రెండో బెల్

ఉదయం 9.05 నుంచి 9.25 వరకు 20 నిమిషాలు స్కూల్ అసెంబ్లీ (ప్రైయర్)

ఉదయం 9.25 నుంచి 10.15 వరకు 50 నిమిషాలు మొదటి పీరియడ్

ఉదయం 10.15 నుంచి 11.00 వరకు 45 నిమిషాలు రెండో పీరియడ్

ఉదయం 11.00 నుంచి 11.15 వరకు 15 నిమిషాలు షార్ట్ బ్రేక్ (ఇంటర్‌వెల్)

ఉదయం 11.15 నుంచి మధ్యాహ్నం 12.00 వరకు 45 నిమిషాలు మూడో పీరియడ్

మధ్యాహ్నం 12.00 నుంచి 12.45 వరకు 45 నిమిషాలు నాలుగో పీరియడ్

మధ్యాహ్నం 12.45 నుంచి 1.45 వరకు 60 నిమిషాలు లంచ్ బ్రేక్

మధ్యాహ్నం 1.45 నుంచి 2.30 వరకు 45 నిమిషాలు ఐదో పీరియడ్

మధ్యాహ్నం 2.30 నుంచి 3.15 వరకు 45 నిమిషాలు ఆరో పీరియడ్

మధ్యాహ్నం 3.15 నుంచి 3.30 వరకు 15 నిమిషాలు షార్ట్ బ్రేక్ (ఇంటర్‌వెల్)

మధ్యాహ్నం 3.30 నుంచి సాయంత్రం 4.15 వరకు 45 నిమిషాలు ఏడో పీరియడ్

సాయంత్రం 4.15 నుంచి 5.00 వరకు 45 నిమిషాలు ఎనిమిదో పీరియడ్

నవంబర్ 25 నుంచి 30 వరకు పైలట్ ప్రాజెక్టు

ఈ పైలట్ ప్రాజెక్ట్‌ను నెల్లూరు జిల్లాలో ప్రతి మండలంలో ఒక ఉన్నత పాఠశాలలో నవంబర్ 25 నుండి నవంబర్ 30 వరకు అమలు చేయాలని నిర్ణయించారు. అందువల్ల డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్లందరూ ప్రతి మండలం నుండి ఒక హైస్కూల్ / హైస్కూల్ ప్లస్‌ని గుర్తించి, పాఠశాలల జాబితాను నవంబర్ 20న సంతకం చేసి సమర్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు

# సోషల్ మీడియా నియంత్రణకు చట్టం



విజయవాడ, నవంబర్ 18, ఏపీ రాజకీయాలు మొత్తం ఇప్పుడు సోషల్‌మీడియా చుట్టే తిరుగుతున్నాయ్. హద్దులు దాటి పోస్టులు చేస్తూ.. బూతులతో టార్గెట్ చేస్తూ.. కుటుంబాలను లాగుతున్న సోషల్ మీడియా జాదూలకు.. ఏపీ పోలీసులు చుక్కలు చూపిస్తున్నారు. ఇక అటు వైసీపీకి చెందిన కొందరు నేతలను కూడా అరెస్ట్ చేశారు. డైరెక్టర్ రాంగోపాల్‌వర్మతో పాటు.. వైసీపీ నేత పోసాని, సానుభూతిపరురాలు శ్రీరెడ్డికి కూడా నోటీసులు జారీ చేశారు.చంద్రబాబు, పవన్, లోకేశ్‌తో పాటు.. హోంమంత్రి అనితపై.. సోషల్‌మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేశారని వీరిపై కేసులు నమోదు కాగా.. వీరి అరెస్ట్‌కు దాదాపు రంగం సిద్ధం అయిందన్న ప్రచారం జరుగుతోంది. ఐతే సోషల్‌మీడియా అరాచకాలకు చెక్ పెట్టేలా ఏపీ సర్కార్ కొత్త చట్టం తీసుకొచ్చేందుకు రెడీ కావడం.. సరికొత్త సంచలనానికి కారణం అవుతోంది.సోషల్‌మీడియా దారుణాలపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మొదటి నుంచి ఫోకస్ పెట్టారు. కుటుంబసభ్యులను లాగుతూ అసభ్యంగా పోస్టులు పెడుతున్నారని.. తన కూతుళ్లు కూడా కన్నీళ్లు పెట్టుకున్నారంటూ.. కేబినెట్ మీటింగ్ సాక్షిగా పవన్ ఆవేదన వ్యక్తం చేశారు. అప్పుడు మొదలైన పోలీసుల వేట.. ఇంకా కంటిన్యూ అవుతూనే ఉంది. ఎక్కడ ఉన్నా సరే.. లాగి పట్టుకొచ్చి మరీ ఊచలు లెక్కిస్తున్నారు పోలీసులు.విదేశాల్లో ఉన్నా వదిలేది లేదు అంటూ వార్నింగ్ ఇస్తున్నారు. అసభ్యకర పోస్టులు పెడుతున్న వారిపై.. కొత్త చట్టం భారతీయ నాగరిక్ సురక్ష సంహిత.. బీఎన్ఎస్ఎస్ 179 అమలు చేస్తున్నారు. ఇక సోషల్‌మీడియా పోస్టులపై నోటీసులు ఇవ్వడంలో తప్పేంటని.. జడ్జిల్లోనూ బాధితులు ఉన్నారన్న హైకోర్టు తీర్పుతో.. పోలీసులు మరింత దూకుడు చూపిస్తున్నారు. అసభ్య పోస్టులు, వాటిని పోస్ట్ చేసే వాళ్ల అంతుచూసే పనిలో పడ్డారు.సోషల్‌మీడియా ఆగడాలకు పూర్తిగా చెక్ పెట్టేలా.. డిప్యూటీ సీఎం పవన్ ఓ కీలక ప్రతిపాదనను తెర మీదికి తీసుకొచ్చారు. సోషల్ మీడియా దూకుడుకు బ్రేకులు వసేలా కొత్తగా ఓ చట్టాన్ని తీసుకుని రావాల్సిన అవసరం ఉందని.. దీనికి సంబంధించిన బిల్లును సభలో ప్రవేశపెట్టాలని సూచించారు. సోషల్ మీడియా అబ్యూజ్ ప్రొటెక్షన్ బిల్లును సభలో ప్రవేశపెట్టేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పవన్ తేల్చి చెప్పారు. హోంమంత్రిని కూడా వదలట్లేదని, మహిళ అని కూడా చూడకుండా ఆమెను కించపరిచేలా సోషల్ మీడియాలో పోస్టులు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. సోషల్ మీడియా, డిజిటల్ ప్లాట్‌ఫామ్ పూర్తిగా దుర్వినియోగం అవుతోందని.. ప్రమాదకర స్థాయికి చేరుకుందని ఆందోళన వ్యక్తం చేశారు. పవన్ ప్రతిపాదించారంటే.. దాదాపు ఆ చట్టం వచ్చేసినట్లే అనే చర్చ జరుగుతోంది.సోషల్‌మీడియాలో బూతులు, అసభ్య మెసేజ్‌ల వ్యవహారం జనాల్లోకి చొచ్చుకెళ్లిందనే చర్చ జరుగుతోంది. సోషల్‌మీడియా సాక్షిగా అభిప్రాయాలు చెప్పడం కూడా తప్పా అని ప్రశ్నించిన వాళ్లు కూడా.. ఆ దారుణాలు చూసి అంతు చూడాల్సిందే అంటున్నారు. ఇలాంటి పరిణామాల మధ్య.. పవన్ ప్రతిపాదనపై పాజిటివ్ రెస్పాన్స్ కనిపిస్తోంది. రాజకీయ వర్గాలు, సినీ ప్రముఖులు, సాంకేతిక రంగం నుంచి కూడా ఈ నిర్ణయాన్ని సమర్థిస్తున్నారు.రాజకీయాలు మాత్రమే కాదు.. సినిమా, వ్యాపారం నుంచి సామాన్యుల వరకు.. ప్రతీ ఒక్కరు సోషల్‌మీడియా బాధితులే అన్న మాటను.. జనాల్లోకి ఏపీ సర్కార్ సక్సెస్‌ఫుల్‌గా తీసుకెళ్లింది. దీంతో పవన్ ప్రతిపాదించిన సోషల్ మీడియా అబ్యూజ్ ప్రొటెక్షన్ బిల్లును తీసుకురావాల్సిందేననే డిమాండ్‌లు కూడా వినిపిస్తున్నాయ్. దీంతో ఈ చట్టం త్వరలో అమల్లోకి రావడం ఖాయంగా కనిపిస్తోంది.పవన్ ఓ అంశాన్ని లేవనెత్తడం.. చంద్రబాబు యాక్షన్‌లోకి దిగడం.. పర్ఫెక్ట్ కో ఆర్డినేషన్‌తో.. ఈ ఇద్దరు ఒక్కో సమస్యకు ఫుల్‌స్టాప్ పెడుతున్నారనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయ్. ఇక పవన్ ప్రతిపాదించిన బిల్లు అమల్లోకి వస్తే.. సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్ట్ చేసే వారికి చుక్కలే. అరెస్టుల తర్వాత ఇప్పటికే సోషల్‌మీడియాలో ప్రతీ ఒక్కరు అలర్ట్ అయ్యారు. ఈ చట్టం వస్తే.. వేధింపుల సంస్కృతికి పూర్తిగా చెక్ పెట్టొచ్చన్నది ఏపీ సర్కార్ ఆలోచనగా కనిపిస్తోంది.

# జగన్ కు దూరమవుతున్న ఫ్యామిలీ, పొలిటికల్ ఫ్రెండ్స్..



కడప, నవంబర్ 18, పవర్‌లో ఉన్నప్పుడు అంతా బానే ఉంటుంది. అందరూ దగ్గరి వాళ్లలాగే బిహేవ్ చేస్తుంటారు. పవర్‌పోతేనే తెలుస్తుంది. దగ్గరి వాళ్లు ఎవరు.? అవసరపూర్తి కోసం వచ్చినోళ్లు ఎవరని? వైసీపీ అధినేత జగన్‌కు ఇప్పుడు ఇదే సీన్ కనిపిస్తోందట. అధికారంలో ఉన్నప్పుడు దగ్గరగా ఉన్నవాళ్లంతా ఇప్పుడు ఎవరి దారి వాళ్లు చూసుకుంటున్నారు. ఫ్యాన్ గాలి పడటం లేదంటూ..సైకిల్ సవారీకి సై అంటున్నారు. పైకి పోతేపోనీ అంటున్న వైసీపీ అధినేత..లోలోపట మాత్రం ఇంత చేస్తే ఇలా హ్యాండిస్తారా అంటూ మధన పడుతున్నారట. జగన్ వెంట నడుస్తాం. రాజన్న రాజ్యమే లక్ష్యమని చెప్పుకున్న వాళ్లంతా ఒక్కొక్కరిగా జంపింగ్ బాట పడుతున్నారు. పవర్‌లో ఉన్నప్పుడు జగన్‌కు దగ్గరి వాళ్లమని చెప్పుకున్న నేతలు హ్యాండిస్తున్నారు. షర్మిల నుంచి మొదలు ఇప్పుడు బాలినేని వరకు..మోపిదేవి నుంచి జగన్ క్లాస్‌మెట్ రాజీవ్ కృష్ణ వరకు అందరూ తమ దారి తాము చూసుకుంటున్నారు. వరుస పెట్టి ఫ్యామిలీ ఫ్రెండ్స్, పొలిటికల్ ఫ్రెండ్స్ జగన్‌కు దూరమవుతుండటం చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలోనే చిన్ననాటి క్లాస్‌మెట్ కూడా జగన్‌కు బై బై చెప్పి పసుపు కండువా కప్పేసుకున్నారు. కొవ్వూరు మాజీ ఎమ్మెల్యే పెండ్యాల కృష్ణబాబు అల్లుడు, జగన్ స్నేహితుడు, క్లాస్ మెట్ అయిన రాజీవ్ కృష్ణ పార్టీని వదిలివెళ్లిపోయారు. వైసీపీ హయాంలో ప్రభుత్వ సలహాదారుగా, అధికార ప్రతినిధిగా వ్యవహరించిన రాజీవ్ కృష్ణ..టీడీపీ గూటికి చేరిపోయారు. దీంతో జంపింగుల వ్యవహారంపై మరోసారి చర్చ మొదలైంది.తల్లి ప్రత్యక్షంగా జగన్‌కు దగ్గరగా లేరని చెప్పుకుంటున్నారు వైసీపీ నేతలు. ఇక చెల్లి ప్రధాన ప్రత్యర్థిగా మారిన పరిస్థితి కనిపిస్తూనే ఉంది. బాలినేని, మోపిదేవి వెంకటరమణ, ఆళ్లనాని ఇలా అయిన వాళ్లు కూడా పార్టీని వీడి వెళ్లిపోయారు. వైఎస్సార్ స్నేహితులు, సహచరులు, సన్నిహితులు వంటి వారు జగన్ దరిదాపుల్లో కూడా లేరని అంటున్నారు. రాజ్యసభ సభ్యులైన మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్‌రావు, ఎమ్మెల్సీలు పోతుల సునీత, కర్రి పద్మశ్రీ, బల్లి కల్యాణ్ చక్రవర్తి వైసీపీని వీడారు.ఇక మాజీమంత్రులు బాలినేని శ్రీనివాస్‌రెడ్డి, ఆళ్ల నాని, మాజీ ఎమ్మెల్యేలు కిలారు రోశయ్య, మద్దాల గిరి, పెండెం దొరబాబు, మహిళా కమిషన్ మాజీ ఛైర్మన్ వాసిరెడ్డి పద్మ జగన్‌కు హ్యాండిచ్చారు. వీళ్లలో ఎక్కువ మంది జగన్ పార్టీ పెట్టినప్పటి నుంచి వెంట నడిచిన నేతలు. అయితే అన్ని జిల్లాల్లో ఒక ఎత్తు అయితే ఉభయ గోదావరి జిల్లాల్లో అయితే వైసీపీకి చెప్పుకోదగ్గ నాయకులే లేకుండా పోయారట. భీమవరం మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ కొన్నాళ్లుగా పార్టీపై అసంతృప్తితో ఉన్నారు. ఎన్నికల్లో ఓడిన తర్వాత అసలు బయటకు రాని గ్రంధి పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత వైసీపీకి దెబ్బ మీద దెబ్బ తగులుతున్నాయి. గోదావరి జిల్లాల్లో ఫ్యాన్ పార్టీకి ప్రతికూల పరిస్థితులే కనిపిస్తున్నాయి. గత ఐదేళ్లు పదవులు అనుభవించిన వారు ప్రతిపక్షంలో ఉండలేమంటూ సైడైపోతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఉభయ గోదావరి జిల్లాలను కూటమి క్లీన్ స్వీప్ చేయడంతో..వైసీపీ ముఖ్య నేతలు కొందరు సైలెంట్ అయిపోయారు. ఇంకొందరు అయితే టీడీపీ లేకపోతే జనసేనలోకి వెళ్లిపోతున్నారు. జడ్పీ ఛైర్మన్‌లు, మున్సిపల్ ఛైర్మన్లు..ఇలా అందరిది కూటమి బాటే అయిపోయింది.గోదావరి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుంచి వైసీపీలో వివిధ స్థాయిల్లో పని చేసిన నేతలు టీడీపీ, జనసేన, బీజేపీల్లో చేరడానికి అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. కొవ్వూరుకు చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని పలు నియోజకవర్గాల్లో కింగ్ మేకర్‌గా వ్యవహరించిన మాజీ ఎమ్మెల్యే దివంగత పెండ్యాల కృష్ణబాబు అల్లుడైన ఎస్.రాజీవ్ కృష్ణ టీడీపీలో చేరడంతో ఇక వైసీపీ పరిస్థితి ఏంటనేది చర్చనీయాంశమైంది. ఆయనతో పాటు జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు పార్టీ మారడంతో కార్యకర్తలు కూటమి వైపే చూస్తున్నారుమాజీ ఎంపీలు, సిట్టింగ్ ఎమ్మెల్సీలు, రాజ్యసభ సభ్యులు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు జడ్పీ, మున్సిపల్ ఛైర్మన్లు.. ఇలా ఒకరేంటి వరుసగా వైసీపీని వీడుతున్న నేతల సంఖ్య చాంతాడులా పెరిగిపోతూనే ఉంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత నైరాశ్యంలో కూరుకుపోయిన పార్టీలో జోష్ నింపాల్సిన నేతలు పూర్తిగా డీలా పడిపోతున్నారా అన్న అనుమానం వ్యక్తమవుతోంది. వరుసగా నేతల వలసలను పరిశీలిస్తే నియోజకవర్గాల్లో వైసీపీని నడిపించే నాయకులు ఎవరన్న దానిపై చర్చ జరుగుతోంది. వలసలను ఆపలేక జగన్ చేతులు ఎత్తేశారా.. అధికారం లేనప్పుడు ఇదంతా కామన్ అని లైట్ తీసుకుంటున్నారా అన్నది ఆసక్తికరంగా మారింది.

# తిరుమలలో అన్యమత ప్రచారం... రంగంలోకి విజిలెన్స్

తిరుమల, నవంబర్ 18, తిరుమలలో అన్యమత ప్రచారం జరిగిందంటూ వదంతులు ఊపందుకున్నాయి. ఈ వదంతుల ధాటికి ఏకంగా టీటీడీ విజిలెన్స్ రంగంలోకి దిగి అసలు ఏం జరిగిందనే కోణంలో వివరాలు ఆరా తీస్తోంది.తిరుమల పరిసర ప్రాంతాలలో అన్యమత ప్రచారం చేయడం నిషిద్ధం. ఈ విషయం అందరికీ తెలిసిందే కూడా. కానీ పలువురు మహిళలు తిరుమలలోని పాపవినాశనం వద్ద అన్యమత ప్రచారానికి పాల్పడినట్లు వదంతులు వ్యాపించాయి. అంతేకాదు ఏకంగా తమ దైవానికి సంబంధించిన పాటలకు సదరు మహిళలు రీల్స్ చేసినట్లు తెలుస్తోంది. ఇంతకు ఆ రీల్స్ అక్కడ చేశారా లేదా అన్నది టీటీడీ విజిలెన్స్ విచారణలో తేలాల్సి ఉంది.పాప వినాశనం వద్ద 20 మంది వరకు అన్యమతస్తులు నిరంతరం ఉంటున్నట్లు సమాచారం. అయితే వీరికి స్థానిక ఫారెస్ట్ అధికారులు సహకారం ఉందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పవిత్రమైన ఏడుకొండల పై అన్యమత ప్రచారం సాగిందా లేదా అన్నది తేల్చేందుకు, టీటీడీ విజిలెన్స్ రంగంలోకి దిగింది. పాప వినాశనం వద్దకు వెళ్లి స్థానికులను సంబంధిత అధికారులు విచారిస్తున్నారు. అసలు అన్య మతస్తులు ఉన్నారా లేదా.. ఈ రీల్స్ ఎక్కడ చేశారు? అనే విషయాలను ఆరా తీసే పనులు వారు నిమగ్నమయ్యారు.తిరుమల పరిసర ప్రాంతాలలో అన్యత ప్రచారం నిషేధమైనప్పటికీ అప్పుడప్పుడు ఇటువంటి వదంతులు వ్యాపించడం సర్వసాధారణంగా మారింది. అయితే వదంతులకు ఎటువంటి ఆస్కారం లేకుండా టీటీడీ వెంటనే ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకుంది. అంతేకాదు విజిలెన్స్ విభాగాన్ని రంగంలోకి దించింది.ఎవరైనా తిరుమల నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని టీటీడీ చెబుతోంది. అయితే సదరు మహిళలు తిరుమలలో రీల్స్ చేసినట్లు వీడియోలు సోషల్ మీడియా వేదికగా వైరల్ గా మారాయి. ఈ వీడియోలకు సంబంధించి అసలు వాస్తవం తెలియాలంటే టీటీడీ విజిలెన్స్ అధికారుల ప్రకటనతో బయటకు వెల్లడి కావాల్సి ఉంది.ఈ మహిళలు పాపవినాశనం వద్ద గల హోటళ్ల వద్ద రీల్స్ చేసినట్లు అందరూ భావిస్తుండగా, అక్కడికి వీరు కూలి పనుల నిమిత్తం వస్తున్నట్లు కూడా చర్చ సాగుతోంది. మరి ఇంతకు వీరెవరు? అసలు అన్యమత ప్రచారం సాగిందా లేదా అన్నది కొన్ని గంటల్లో తేలనుంది.

# సోషల్ మీడియా వారియర్స్ కు చుక్కలు

కడప, గుంటూరు, నవంబర్ 18, ఏపీలో ఇప్పుడు సోషల్ మీడియా వారియర్లకు చుక్కలు కనిపిస్తున్నాయి. గత ప్రభుత్వ అండ చూసుకుని చేతిలో సెల్, అందులో ఇంటర్ నెట్ ఉంది కదా అని రెచ్చిపోయిన వారు ఇప్పుడు పరుగులు పెడుతున్నారు. రాష్ట్ర సరిహద్దులు దాటి తల దాచుకుంటున్నారు. అయినా సరే పోలీసులు వెంటాడుతూనే ఉన్నారు. తప్పు చేయనేల. ఇప్పుడు క్షమాపణలు చెప్పనేల అన్నట్లుగా సీన్ మారింది. తెలిసో తెలియకో చేశాం.. మమ్మల్ని వదిలేయండి మహా ప్రభో అని చాలా మంది వేడుకుంటున్న పరిస్థితి. మరి ఇదే బుద్ధి సోషల్ మీడియాలో అసభ్యంగా పోస్టులు పెట్టినప్పుడు ఏమైందన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.సోషల్ మీడియాను ఉపయోగించుకోవాల్సిన రీతిలో వాడకపోవడంతోనే సమస్య వచ్చింది. ప్రత్యర్థులపై హేట్ పోస్టులతో రెచ్చిపోయారు. అదే అన్నిటికీ మందు అనుకున్నారు. కానీ అసలు వాస్తవం ఏంటో ఇప్పుడిప్పుడే బోధపడుతోంది. నోటీసులు, కేసులు, అరెస్టులతో అందరిలోనూ పరేషాన్ కనిపిస్తోంది. ఫేక్ అకౌంట్ల ద్వారా పెట్టినా సరే అందరినీ గుర్తు పట్టేస్తున్నారు. లైకులు కొట్టినా, ఫార్వర్డ్ చేసినా, కమ్యూనిటీ గైడ్ లైన్స్ కట్టు దాటి కామెంట్లు పెట్టినా అందరూ బుక్ అవుతున్నారు. ఃఔూ సెక్షన్ 111 ప్రయోగిస్తుండడంతో చాలా మంది కాళ్లబేరానికి వస్తున్నారు.మంచి పనులు చేస్తూ ప్రజల్లో మెప్పు పొంది గెలవాలి. కానీ ప్రత్యర్థులను టార్గెట్ చేసి, వారి భార్యలపై వ్యక్తిత్వ హననం చేయడం ద్వారా పబ్బం గడుపుకొందామంటే కుదురుతుందా.. కానే కాదు అని ఇప్పటి కేసులు, అరెస్టులు రుజువు చేస్తున్నాయి. గతంలో సోషల్ మీడియాలో రెచ్చిపోయిన వారు పుట్టలో ఉన్నా సరే వెతికి వెతికి బయటకు తీస్తున్నారు. మరోసారి ఇలాంటి పనులు చేయకుండా గట్టిగానే బుద్ధి చెప్పేందుకు ఏపీ ప్రభుత్వం సిద్ధమైనట్లు కనిపిస్తోంది. దీంతో వైసీపీ సోషల్ మీడియాలో గతంలో యాక్టివ్ గా పని చేసిన వారి గుండెల్లో ఇప్పుడు రైళ్లు పరిగెడుతున్నాయి. అంతా జైలు బాట పడుతున్నారు.వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలపై మూకుమ్మడిగా కేసులు పెడుతున్నారని, వాటిని అడ్డుకునేలా ఉత్తర్వులు ఇవ్వాలని తాజాగా ఏపీ హైకోర్టులో ఓ పిల్ దాఖలైంది. ఈ పిల్ పై విచారణ సందర్భంగా హైకోర్టు చెప్పిన మాటలు సోషల్ వారియర్లు అందరూ గుర్తు పెట్టుకోవాల్సిందే. అసభ్యకర పోస్టులు పెట్టేవారిపై కేసులు పెడితే తప్పేముందని ఏపీ హైకోర్టు ప్రశ్నించడం అందరూ ఆలోచించాల్సిన విషయం. గతంలో న్యాయమూర్తులను కూడా వదలకుండా దూషిస్తూ పోస్టులు పెట్టారని గుర్తు చేసింది ధర్మాసనం. పోలీసుల చర్యలను నిలువరిస్తూ ఎలాంటి ఉత్తర్వులను ఇవ్వలేమన్నది. కేసులపై అభ్యంతరముంటే నేరుగా కోర్టును ఆశ్రయించాలని చెప్పింది. పిల్ వేయడానికి వీలు లేదన్నది. కేసులపై అభ్యంతరముంటే నేరుగా కోర్టును ఆశ్రయించాలన్నది. సో హైకోర్టు చెప్పాల్సింది చెప్పేసింది. ఇది నిజంగా వైసీపీకి గట్టి ఎదురు దెబ్బే.వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలను కావాలనే ఇబ్బంది పెడుతున్నారని తమ వారిని కాపాడుకునేందుకు చేసిన ప్రయత్నం వర్కవుట్ కాలేదు. పైగా రివర్స్ అవుతోంది. ఎన్ని చేసినా, ఎంత చేసినా, ఎంత తప్పించుకుందామని చూసినా.. చేసిన తప్పులకు ఫలితం అనుభవించక తప్పదు. ఇదే కర్మ సిద్ధాంతం. ఇది ఇప్పుడే వైసీపీ సోషల్ మీడియాలో యాక్టివ్ గా పని చేసిన వారికి, ఆ పార్టీ సానుభూతి పరులకు అర్థమవుతోంది. నిజానికి ఈ విషయంలో మొదటే జ్ఞానోదయం కావాలి. కానీ ఇన్నాళ్లకు అవుతోంది. సో ఇప్పటికే చాలా ఆలస్యమైంది. అందుకే గెట్ రెడీ అంటోంది ఏపీ పోలీస్ వింగ్. వీళ్లు రాజకీయ విమర్శలతో పోస్టులు పెట్టి ఉంటే అంతా బాగుండేది. కానీ హద్దులు దాటి పెట్టారు. అందుకే వరుసగా నోటీసులు, కేసులు, అరెస్టులు.

# భూమన వర్సెస్ పెద్దిరెడ్డి



తిరుపతి, నవంబర్ 18,ఏపీలో 2024 ఎన్నికలు వైసీపీ కొంపముంచాయి. దిద్దుబాటు చర్యలకు దిగిన మాజీ సీఎం.. రీసెంట్ గానే ఉమ్మడి జిల్లాల వారీగా ఇంచార్జ్ లను ప్రకటించారు. పార్టీని మళ్లీ క్షేత్ర స్థాయి నుంచి బలోపేతం చేయాలని ఆదేశాలు ఇచ్చారు. అధినేత ఆదేశాలతో బాధ్యతల స్వీకరణ కార్యక్రమం మాత్రం అంగరంగ వైభవంగా జరిగినప్పటికీ.. నాయకుల మధ్య సమన్వయం లేకపోవడం.. ఫ్యాన్ పార్టీని కలవర పెడుతుందట. పార్టీ 2027లోనే అధికారంలోకి వస్తుందని కార్యకర్తల ముందు గొప్పలు పోతూ.. తమలో విభేదాలు లేవని చెబుతున్నారు. కానీ మాజీ సీఎం జగన్ కి అత్యంత ఆప్తులు ఉండే ఉమ్మడి చిత్తూరు జిల్లా వ్యవహారం హాట్ టాపిక్ గా మారుతోంది. ఈ ఇద్దరు సీనియర్ నాయకుల మధ్య మళ్లీ మైత్రి కుదురుతుందా అని జోరుగా చర్చ జరుగుతోందట.ముందుగా ఉమ్మడి చిత్తూరు జిల్లాకు అధ్యక్షుడిగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేరు బయటకు వచ్చింది. తర్వాత అయనను రాయలసీమ జిల్లాల బాధ్యుడిగా నియమించి.. మాజీ ఎమ్మెల్యే, టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డికి వైసీపీ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడిగా పట్టం కట్టారు. వాస్తవానికి గడిచిన 5ఏళ్ల కాలంలో నాలుగేళ్ల పాటు వైఎస్ కుటుంబానికి అత్యంత ఆప్తుడైన కరుణాకర్ రెడ్డికి ప్రాధాన్యత ఇవ్వలేదని టాక్ నడిచింది. అయినప్పటికీ హోదావుడిగా భారీ ఎత్తున ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. సభకు విజయసాయిరెడ్డి, సజ్జల, అంబటి.. ఎస్వీ సుబ్బారెడ్డితో పాటు జిల్లాలోని పెద్దిరెడ్డి, ఆయన కుమారుడు, సోదరుడు మినహా మిగతా నాయకులు అంతా హాజరవడం చర్చనీయాంశంగా మారుతోందట.ప్రమాణ స్వీకారానికి రెండు రోజుల ముందు.. పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి వచ్చి కరుణాకర్ రెడ్డికి శాలవ కప్పి సన్మానించారు. తన సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. అయితే ప్రమాణ స్వీకారం రోజు పెద్దిరెడ్డి సభకు రాకపోవడంతో.. నాయకుల మధ్య మైత్రి బంధంపై అధికార పార్టీ నేతలకే కాకుండా.. సొంత పార్టీ నేతలకు సైతం అనుమానాలు కలిగిస్తున్నాయట. పెద్దిరెడ్డి గత ఎన్నికల్లో తిరుపతి, చంద్రగిరి, నగరి టార్గెట్ గా పనిచేశాడనే వాదనలు ఉన్నాయట. చెవిరెడ్డి అయితే ఓఅడుగు ముందుకేసి పెద్దిరెడ్డి అనుచరుడు అయిన ఆర్సీ రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేయించారట. దాంతో వారి మధ్య నాటి నుంచి ఇష్యూ చాప్య కింద నీరులా సాగుతుందని ఫ్యాన్ పార్టీ నేతలే గుసగుసలాడు కుంటున్నారట.జగన్ అధికారంలో ఉన్న అయిదేళ్లు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పెత్తనం ఒక రేంజ్లో నడిచింది? రాయలసీమ జిల్లాల్లో అనధికార సీఎంగా ఆయన చెలామణి అయ్యారట. జిల్లాలోని దాదాపు ప్రతి నియోజకవర్గంలో పెద్దిరెడ్డికి సొంత కేడర్ ఉందట. సొంత పార్టీలో తనకు నచ్చని నేతలను ఓడించడానికి పెద్దిరెడ్డి తన సైనాన్ని ఉపయోగించారన్న ఆరోపణలున్నాయట. ఇక మాజీ డిప్యూటీ సియం నారాయణ స్వామి పెద్దిరెడ్డి మీదా కత్తులు నూరుతున్నారంట. తన కూమార్తె ఓటమి కారణం పెద్దిరెడ్డి రాజకీయం అని సన్నిహితుల వద్ద వాపోతున్నారట.మొత్తం మీద ప్రతి నియోజకవర్గంలోను తన అనుచరులు ఉన్న పెద్దిరెడ్డి పూర్తి సహకారం అందించక పోతే భూమన అధ్యక్షుడిగా చేసేదేమి లేదని చర్చ జరుగుతుందట. అయితే ఇప్పటికే గ్రూపులు గ్రూపులుగా విడిపోయిన ఉన్న వైసీపీ క్యాడర్ నేతల మధ్య ఇష్యూతో కలపడం మరింత కష్టమే అంటున్నారట.

# విశాఖకు మహర్ధశ...

విశాఖపట్టణం, నవంబర్ 18 విశాఖ జిల్లాలో మరో భారీ ప్రాజెక్ట్‌కు ఏర్పాట్లు ప్రారంభం అయ్యాయి. పూడిమడకలో ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ హబ్‌కు ఈ నెల 29న ప్రధానితో శంకుస్థాపనకు సన్నాహాలు ప్రారంభం అయ్యాయి. రూ.85 వేల కోట్ల పెట్టుబడితో 25 వేల మందికి ఉపాధి లభించే ఈ ప్రాజెక్టుతో విశాఖ పారిశ్రామిక ప్రతిష్ట మరింత పెరగనుంది. విశాఖను గ్రోత్ హబ్‌గా ప్రకటించిన కేంద్రం ఆ మేరకు కార్యాచరణను ప్రారంభించి, ముందుకు వెళ్తోంది. అదే రోజు రైల్వే జోన్‌కూ ప్రధాని శంకుస్థాపన చేయనున్నారు. ఈ మేరకు ఆంధ్రా యూనివర్సిటీలో పబ్లిక్ మీటింగ్‌కు ఏర్పాట్లను ప్రారంభించనుంది రాష్ట్ర ప్రభుత్వం.విశాఖను వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో ఒకటిగా భావించి గ్రోత్ హబ్ సెంటర్‌గా ప్రకటించింది కేంద్రం. కేవలం ప్రకటనకు మాత్రమే పరిమితం అవ్వకుండా వచ్చే ఐదేళ్లలో విశాఖను శక్తివంతమైన ఆర్థిక కేంద్రంగా మార్చేందుకు అవసరమైన ప్రణాళికలు చేపట్టాలని నిర్ణయించింది నీతి అయోగ్. అందులో భాగంగానే ఒక భారీ ప్రాజెక్ట్‌కు రూపకల్పన జరిగింది. దాని ప్రతిబింబమే అచ్యుతాపురం మండలం పూడిమడకలో గ్రీన్ హైడ్రోజన్ హబ్ ఏర్పాటు. గత ప్రభుత్వ హయంలోనే దీన్ని ఏర్పాటు చేయాలని భావించినా పలు కారణాలతో కార్యరూపంలోకి తేలేకపోయింది. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక ఈ ప్రాజెక్టు తిరిగి పట్టాలెక్కేందుకు సిద్ధమవుతోందిరూ.85 వేల కోట్ల పెట్టుబడితో నెలకొల్పనున్న ఈ పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుకు ఈ నెల 29న ప్రధాని మోదీతో శంకుస్థాపన చేయడానికి ఏర్పాట్లు ప్రారంభం అయ్యాయి. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 25వేల మందికి ఉపాధి దొరకనుంది. 2032 నాటికి ఈ ప్లాంట్ నుంచి 60 గిగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి చేయాలన్నది లక్ష్యం. ఈ ప్రాజెక్టు నుంచి ఉత్పత్తయ్యే విద్యుత్తులో అధిక భాగం రాష్ట్ర అవసరాలకు వినియోగించుకోవాలనే ఉద్దేశంతో సీఎం చంద్రబాబు ఇందులో 50 శాతం వాటాను ఏపీజెన్కోతో పెట్టించాలని నిర్ణయం తీసుకున్నారు. దీంతో ఎన్టీపీసీ, జెన్కోల సంయుక్త భాగస్వామ్యంతో ఈ ప్రాజెక్టు పట్టాలెక్కబోతోంది.ఇదే పర్యటనలో ప్రధానితో విశాఖ రైల్వేజోన్‌కు కూడా శంకుస్థాపన చేయించాలన్న ప్రణాళిక కూడా ఉంది. అయితే వాల్తేరు డివిజన్‌పై మరికొంత స్పష్టత రావల్సి ఉన్న నేపథ్యంలో ప్రస్తుతం అధికారులు దానిపై దృష్టి సారించారు. మరోవైపు ప్రధాని పర్యటన నేపథ్యంలో ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో భారీ స్థాయిలో బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించిన రాష్ట్ర ప్రభుత్వం అందుకు తగ్గ ఏర్పాట్లను ప్రారంభించింది.

# మణిపూర్ లో మళ్లీ అల్లర్లు

ఇంఫాల్, నవంబర్ 18, (న్యూస్ పల్స్) మణిపూర్‌లో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ మధ్య కిడ్నాప్ అయిన వ్యక్తులు విగత జీవులుగా కనిపించడంతో అక్కడ పరిస్థితి మరోసారి గతి తప్పింది. ఇది మరింతగా వ్యాప్తి చెందకుండా అధికారులు చర్యలు తీసుకున్నారు. శనివారం సాయంత్రం నుంచి పరిస్థితి సీరియస్‌గా ఉండే జిల్లాల్లో ఇంటర్‌నెట్‌లు నిలిపేశారు. మణిపూర్‌లో నిరసనల దృష్ట్యా శనివారం సాయంత్రం 5 గంటల నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఏడు జిల్లాల్లో ఇంటర్నెట్, మొబైల్ డేటా సేవలు నిలిపేసింది. ఈ రూల్స్ రెండు రోజుల పాటు అమల్లో ఉంటుందని తెలిపింది. గత వారం జిరిబామ్‌లో ఇద్దరు పిల్లలు సహా ముగ్గురు వ్యక్తులు తప్పిపోయారు. వారి మృతదేహాలు కనిపించాయి. దీంతో వారి వర్గీయులు ఆగ్రహంతో ఊగిపోతున్నారు. నిరసనలు చేపడుతున్నారు. వివిధ జిల్లాల్లో ఆందోళనలు చేపట్టారు. ముగ్గురు మణిపూర్ మంత్రులు, ఆరుగురు ఎమ్మెల్యేల నివాసాలపై దాడికి యత్నించారు. మణిపూర్ ప్రభుత్వం అప్రమత్తమైంది. బిష్ణుపూర్, తౌబాల్, ఇంఫాల్ వెస్ట్, ఇంఫాల్ ఈస్ట్, కక్చింగ్, చురచంద్‌పూర్, కాంగ్‌పోక్పిలో ఇంటర్నెట్ సేవలు నిలిపేసింది. "ప్రస్తుతం ఆందోళనలతో ఉద్రిక్తంగా ఉన్న ఇంఫాల్ ఈస్ట్, ఇంఫాల్ వెస్ట్, తౌబాల్, బిష్ణుపూర్, కక్చింగ్, చురచంద్‌పూర్, కాంగ్‌పోక్పి జిల్లాల పరిధిలో ఖాయిలు, బ్రాడ్‌బ్యాండ్ (ఎఎఒఒ ఒ ఈఋఊ) ఎఖఔ సేవలతో సహా ఇంటర్నెట్, మొబైల్ డేటా సేవలు తాత్కాలికంగా నిపిసేం. 16-11-2024 సాయంత్రం 5:15 నుంచి ఈ ఆంక్షలు అమలులోకి వచ్చాయి. లీజు లైన్‌లు, ప్రభుత్వ కార్యాలయాలకు ఈ ఆంక్షల నుంచి మినహాయింపు ఇచ్చాం " అని ఆదేశాల్లో ఉంది. అంతే కాకుండా శాంతిభద్రతల పరిస్థితి అదుపు తప్పిన ప్రాంతాల్లో పలు ప్రాంతాల్లో నిరవధిక కర్ఫ్యూ విధించారు. పరిస్థితి మరింత దారుణంగా ఇంఫాల్ లోయలో నిరవధిక కర్ఫ్యూ స్ట్రిక్ట్‌గా అమలు చేస్తున్నారు. ఇంఫాల్ లోయలోని ఇంఫాల్ ఈస్ట్, వెస్ట్, బిష్ణుపూర్, తౌబాల్, కక్చింగ్ జిల్లాల్లో కూడా నిరవధిక కాలం పాటు కర్ఫ్యూ అమలులో ఉంది. వివిధ ప్రాంతాల్లో ఆందోళనకారులను చెదరగొట్టేందుకు టియర్ గ్యాస్ వాడారు. ఇంఫాల్‌లోని వివిధ ప్రాంతాలలో వారిని చెదరగొట్టడానికి టియర్ గ్యాస్ షెల్‌లు ప్రయోగించారు. అప్పటి ప్రజాప్రతినిధుల ఇళ్లపైకి నిరసనకారులు దూసుకెళ్లారు. అక్కడ కొందరు విధ్వంసం సృష్టిస్తే మరికొందరు చేతికి దొరికిన వస్తువులు ఎత్తుకెళ్లారు. కొన్నింటినికి నిప్పుపెట్టారు. ఇంఫాల్ వెస్ట్‌లో ఉండే ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సపమ్ రంజన్ లాంఫెల్ సనకీతెల్ నివాసంపై ఓ టీం దాడి చేసింది. ఆయనతో మాట్లాడింది.

ఆందోళనకారులతో మాట్లాడిన ఆయన.. ముగ్గురి హత్యకు సంబంధించిన అంశాలు క్యాబినెట్ సమావేశంలో చర్చిస్తామని వారికి మాట ఇచ్చారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైతే రాజీనామా చేస్తానని హామీ ఇచ్చారు.తూర్పు జిల్లాలోని ఖురాయ్ ప్రాంతంలోని ఉన్న మరో మంత్రి ఎల్ సుసీంద్రో సింగ్ నివాసాన్ని కూడా ఆందోళనకారులు ముట్టడించారు. సుసీంద్రో సింగ్ నివాసంపై దాడికి యత్నించారు. ముందే పసిగట్టిన పోలీసులు వారిపై టియర్ గ్యాస్ ప్రయోగించారు. ఇంఫాల్ వెస్ట్‌లోని సగోల్‌బంద్ ప్రాంతంలో ఉన్న బీజేపీ ఎమ్మెల్యే రాజ్‌కుమార్ ఇమో సింగ్ నివాసంపై ఆందోళనకారులు దాడి చేశారు. ఇంటి ఎదుట బైఠాయించి 24 గంటల్లో నిందితులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఆయన స్పందించకపోవడంతో ఆగ్రహంతో బిజెపి ఎమ్మెల్యే ఇంటిని ధ్వంసం చేశారు. ఆస్తులకు నిప్పు పెట్టారు.

# అమరావతి కోసం అదిరిపోయే ప్లాన్

విజయవాడ, నవంబర్ 18, ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని వేరే లెవల్‌కు తీసుకెళ్లాలని ప్రభుత్వం ప్లాన్ రెడీ చేస్తోంది. చుట్టుపక్కల ఉన్న నగరాలను కలుపుకొని దీన్ని మెగా సిటీగా రూపకల్పన చేయాలని భావిస్తోంది. కొత్త రూపొందిస్తున్న మాస్టర్ ప్లాన్ మతిపోయేలా చేస్తోంది. కోటి మంది జనాభాతో ప్రపంచంలోనే టాప్ మెగా సిటీగా తీర్చిదిద్దాలని స్కెచ్ వేస్తోంది ప్రభుత్వం. అందుకు తగ్గట్టుగానే ప్రతిపాదనలు రెడీ చేసింది. అమరావతితోపాటు విజయవాడ, గుంటూరు, మంగళగిరిని కూడా వేరే లెవల్‌క తీసుకెళ్లాలని సీఆర్డీఏను సీఎం చంద్రబాబు ఆదేశించారు. రాజధాని పరిధిలో 217 చదరపు కిలోమీటర్ల పరిధిలోనే ఉన్నప్పటికీ దాని ఎఫెక్ట్‌తో జరిగే అభివృద్ధిని మాత్రం మిగతా మూడు నగరాలకు వ్యాప్తి చెందేలా చూస్తున్నారు. అందుకోసం ఈ నగరాల్లో ప్రత్యేకంగా తీర్తిదిద్దే పనికి శ్రీకారం చుట్టబోతోంది. రాజధానిగా అమరావతి అభివృద్ధి చేస్తే... లాజిస్టిక్ హబ్‌గా మంగళగిరిని తీర్చిదిద్దనున్నారు. ఎడ్యుకేషన్ హబ్ గుంటూరు మార్చబోతున్నారు. విజయవాడను వాణిజ్య కేంద్రంగా తయారు తయారు చేయనున్నారు. ఇలా నాలుగు సిటీలతో అమరావతిని ప్రపంచంలోనే నెంబవర్ వన్ సిటీల జాబితాలో ఉంచబోతున్నారు. ఇప్పటికే గుంటూరు ఎడ్యుకేషన్‌కు కేంద్రబిందువుగా ఉంది. దీన్నే అవకాశంగా మార్చుకుంటున్న ప్రభుత్వం ఆధునిక ప్రపంచానికి కావాల్సిన వసతులు, విద్య కోర్సులు, ఇతర ఇనిస్టిట్యూట్‌లను అక్కడ ఏర్పాటు చేయనున్నారు. విజయవాడ ఇప్పటికే ఆటో, వాణిజ్యం పరంగా ముందంజలో ఉంది. దీన్ని మరింతంగా తీర్చిదిద్దబోతున్నారు. అమరావతి అబివృద్ధి కోసం ప్రపంచ బ్యాంక్ నిధులు సాయం చేస్తోంది. త్వరలోనే ఈ నిధులు రాష్ట్ర ప్రభుత్వ ఖాతాలో పడనున్నాయి. ఒక్కసారి నిధులు పడిన వెంటనే అమరావతి పనులు ఊపందుకోనున్నాయి. అమరావతితోపాటు గుంటూరు, విజయవాడ, మంగళగిరిని డెవలప్ చేయనున్నారు. ఈ నగరాల్లో ఉన్న నూజివీడు, తెనాలి, గుడివాడ లాంటి ప్రాంతాలను ప్రత్యేక కేంద్రాలుగా డెవలప్ చేయనున్నారు. ప్రత్యేక విమానాశ్రయాలు, ఇన్నర్, అవుటర్ రోడ్డులు, బైపాస్‌లు, ఏర్పాటు చేస్తారు. అసలు రాజధాని ప్రాంతానికి అన్ని ప్రాంతాల నుంచి త్వరగా చేరుకునే రవాణా వ్యవస్థలు అభివృద్ధి చేస్తారు. అమరావతి ప్రాంతంతోపాటు రాష్ట్రంలో రవాణా వ్యవస్థ మరింతగా మెరుగుపడేందుకు ఇటీవల కేంద్రం ప్రకటించిన రైల్వే వ్యవస్థ, అవుటర్ రింగ్‌రోడ్డు సహాయపడబోతోంది. వీటికి తోడు సూపర్ ఫాస్ట్ కారిడార్లు కూడా నిర్మించాలని కూడా ప్రభుత్వ ఆలోచిస్తోంది. వీటితోపాటు ఈ నాలుగు నగరాల్లో లేటెస్ట్ టెక్నాలజీని విస్తృతంగా వాడుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. భవిష్యత్‌లో ఎంత జనాభా పెరిగినా సమస్యలు రాకుండా ఉండేలా, ట్రాఫిక్ జంజాటం లేకుండా ప్లాన్ చేస్తోంది. ఇప్పటికే రోడ్లు అన్నింటినీ అనుసంధానిస్తూ పటిష్టమైన రోడ్లు వేసేందుకు డీపీఆర్ రూపకల్పనకు కన్సెల్టెన్సీలను సీఆర్‌డీఏ ఆహ్వానించింది. ఇన్నర్ రింగ్ రోడ్డు ఆధ్యయనానికి కూడా కన్సల్టెన్సీలను పిలిచారు. ఇప్పటికే చాలా కంపెనీలు దీని కోసం పోటీ పడుతున్నాయి. సోమవారం ఈ డీపీఆర్ టెండర్లు పరిశీలించి నిర్ణయం తీసుకోనుంది. ఒకసారి టెండర్లు ఖరారు అయిన తర్వాత రెండు నెలల్లో పనులు ప్రారంభించేలా ఆదేశాలు జారీ చేయనున్నారు.

# మండలిలో ఎమ్మెల్సీలు జై... కూటమి

విజయవాడ, నవంబర్ 18 ఈ ఎన్నికల్లో వైసిపి దారుణంగా ఓడిపోయింది. కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదు. అందుకే మండలిలో మెజారిటీని చూసుకుని రాజకీయం చేయాలని జగన్ భావించారు. కానీ అక్కడ కూడా ప్రతికూల ఫలితాలు కనిపిస్తున్నాయి.

ఏపీలో విచిత్ర పరిస్థితులు నెలకొన్నాయి. శాసనసభకు విపక్ష వైసిపి డుమ్మా కొడుతోంది. కానీ శాసనమండలిలో మాత్రం సత్తా చాటుతోంది. శాసనమండలిలో విపక్ష నేతగా బొత్స సత్యనారాయణ ఉన్నారు. మండలి చైర్మన్ గా వైసీపీకి చెందిన మోసేన్ రాజు ఉన్నారు. అందుకే బలమున్న శాసనమండలిలో వైసిపి తన వాయిస్ బలంగా వినిపిస్తోంది. కానీ కొందరు ఎమ్మెల్సీల తీరు మాత్రం అనుమానంగా ఉంది. వారు టిడిపి తో కుమ్మక్కయ్యారా అన్న అనుమానం కలిగే లా ఉంది. ఈ ఎన్నికల్లో వైసిపి దారుణంగా ఓడిపోయింది. 11 స్థానాలకు మాత్రమే పరిమితం అయ్యింది. కనీసం ప్రతిపక్ష హోదా దక్కలేదు. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీలో అడుగు పెడతామని జగన్ చెబుతున్నారు. శాసనమండలిలో మాత్రం బలం ఉండడంతో పాటు చైర్మన్, ప్రతిపక్ష హోదా ఉండడంతో సభ్యులు హాజరవుతున్నారు. కానీ ఆశించిన స్థాయిలో వైసీపీ సభ్యులు మాట్లాడడం లేదని జగన్లో ఒక రకమైన అనుమానం కలుగుతున్నట్లు తెలుస్తోంది.రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తల అరెస్టు జరుగుతున్న సంగతి తెలిసిందే. దీనిపై ఎమ్మెల్సీలు నిలదీస్తారని జగన్ ఆశించారు. కానీ మండలిలో విపక్ష నేత బొత్స మాత్రం తప్పు ఒప్పుకున్నట్లు మాట్లాడారు. నారా లోకేష్ తల్లిపై అనుచితంగా మాట్లాడిన వారిని ప్రోత్సహించబోమని ఆయన అన్నారు. అయితే టిక్కెట్లు ఇచ్చారు కదా అని లోకేష్ మండి పడ్డారు.వెంటనే అంబటి రాంబాబు నుంచి రిప్లై వచ్చింది. మీ తల్లి గారిని అవమానించినట్లుగా నిరూపిస్తే రాజకీయ సన్యాసం చేస్తానని ప్రకటించారు. వెంటనే జగన్ ఆనాడు స్పందించిన తీరుకు సంబంధించి వీడియోలు బయటకు వచ్చాయి. సోషల్ మీడియాలో కనిపించడంతో నాడు జగన్ రాక్షసానందం పొందినట్టు బయటపడింది. సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

అయితే ఇదంతా మండలిలో బొత్స ఫెయిల్ కారణంగానే వచ్చిందని వైసీపీలో అనుమానాలు ప్రారంభమయ్యాయి.అధికారం కోల్పోయిన తొలినాళ్లలో జగన్ ఎమ్మెల్సీలపై ధీమాతో ఉండేవారు. మండలిలో బలం ఉంది కనుక ప్రభుత్వం ప్రవేశపెట్టే బిల్లులను అడ్డుకుందామని ధీమా వ్యక్తం చేశారు. అయితే మండలిలో వైసీపీ సభ్యుల తీరు చూస్తుంటే మాత్రం అది సాధ్యమయ్యే పని కాదని తెలుస్తోంది. ఒకరిద్దరు ఎమ్మెల్సీలు తప్ప? అంతా ప్రభుత్వానికి సరెండర్ అయ్యారన్న అనుమానాలు ఉన్నాయి. ఓ నలుగురు ఎమ్మెల్సీలు పదవులకు రాజీనామా చేస్తే మండలి చైర్మన్ వాటిని ఆమోదించలేదు. ఇప్పుడున్న వారిలో సైతం చాలామంది అసంతృప్తితోనే ఉన్నారు. పక్క చూపులు చూస్తున్నారు. కూటమి నుంచి గ్రీన్ సిగ్నల్ రాకపోవడంతో వైసీపీలోనే సైలెంట్ గా గడుపుతున్నారు. దీంతో జగన్ ఇచ్చిన టాస్క్ ను పూర్తి చేయలేకపోతున్నారు.

# ఢిల్లీలో బీజేపీ ఆపరేషన్...

# ఆప్ వికెట్లు డౌన్

న్యూఢిల్లీ, నవంబర్ 18, ఢిల్లీ మంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు కైలాష్ గెహ్లాట్ రాజీనామా చేశారు. ఈ మరేకు పార్టీ అధినేతఅరవింద్ కేజ్రీవాల్‌కు రాసిన లేఖలో తన రాజీనామాకు కారణాలు వివరించారు. ఇందులో కీలక ఆరోపణలు చేశారు. పార్టీ స్థాపించినప్పటి విలువలకు ఇప్పుడు జరుగుతున్న పరిణామాలకు చాలా వ్యత్యాసం ఉందని అభిప్రాయపడ్డారు. అందర్నీ ఏకం చేసిన విలువ నుంచి పార్టీ దూరమై సవాళ్లు ఎదుర్కొంటోందని అన్నారు. ప్రజల పట్ల పార్టీ నిబద్ధతను రాజకీయ ఆశయాలు అధిగమించాయని అన్నారు గెహ్లాట్. ఫలితంగా చాలా వాగ్దానాలు నెరవేరకుండా మిగిలిపోయాయని అన్నారు. యమునా నదిలో కాలుష్యం సమస్య, కేజ్రీవాల్ నివాసం పునరుద్ధరణలో అవకతవకలు, అంతర్గత విభేదాలు పార్టీని వీడటానికి కారణాలని ఆయన ప్రస్తావించారు."ఉదాహరణకు యమునా నదిని తీసుకోండి, ఇది స్వచ్ఛమైన నదిగా రూపాంతరం చెందుతుందని మేము వాగ్దానం చేసాం, కానీ ఆ పని చేయడానికి ఎప్పుడూ ముందుకు రాలేదు. ఇప్పుడు యమునా నది బహుశా గతంలో కంటే మరింత కలుషితమైంది," అని చెప్పారు, ఇప్పుడు 'షీష్మహల్' వంటి చాలా ఇబ్బందికరమైన వివాదాలు చుట్టుముడుతున్నాయి. ఇప్పుడు మేము ఆమ్ ఆద్మీ పార్టీలో ఉన్నామా అనే అనుమానం చాలా మందికి కలుగుతోంది," అన్నారాయన."ఢిల్లీ ప్రజలకు ప్రాథమిక సేవలను అందించడంలో మా సామర్థ్యాన్ని తీవ్రంగా దెబ్బతీసింది. ఢిల్లీ ప్రభుత్వం కేంద్రంతో పోరాడటానికి ఎక్కువ సమయం వెచ్చిస్తే ఢిల్లీకి నిజమైన పురోగతి జరగదని ఇప్పుడు స్పష్టంగా తెలుస్తుంది" అని గెహ్లాట్ లేఖలో పేర్కొన్నారు. . ఈ పరిణామంపై స్పందించిన భారతీయ జనతా పార్టీ ఢిల్లీ చీఫ్ వీరేంద్ర సచ్‌దేవా... గెహ్లాట్ చాలా సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారని కొనియాడారు. కేజ్రీవాల్‌కు గెహ్లాట్ అద్దం చూపించారన్నారు.ఏడాది ఫిబ్రవరిలో ఢిల్లీ శాసనసభకు ఎన్నికలు జరగనున్న వేళ గెహ్లాట్ రాజీనామా ఆమ్ ఆద్మీ పార్టీకి ఎదురుదెబ్బగా భావించవచ్చు. రవాణా, పరిపాలనా సంస్కరణలు, ఎ, గృహం, స్త్రీడ శిశు సంక్షేమ శాఖలు నిర్వహిస్తున్నారు. ఢిల్లీలో వచ్చే ఫిబ్రవరిలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ తరుణంలో రాజకీయ మార్పులు ప్రారంభమయ్యాయి. మొన్నీ మధ్య జైలు నుంచి విడుదలైన కేజ్రీవాల్ తను రాజీనామా చేసి తన పార్టీ నేత అతిషీని ఢిల్లీ సీఎంగా కూర్చోబెట్టారు. మద్యం పాలసీలో అక్రమాల నుంచి అనేక ఆరోపణలు ఆప్‌ఆద్మీ ప్రభుత్వం మెడకు చుట్టుకుంటున్నాయి. ప్రచారంలో ఉన్న ఆరోపణలే అస్త్రంగా మలుచుకునేందుకు ప్రత్యర్థులు వ్యూహాలకు పదును పెట్టారు. కీలకమైన ఆప్ నేతలను తమ వైపు లాక్కునేందుకు బీజేపీ పావులు కదుపుతోంది. అందులో భాగంగానే గెహ్లాట్‌తో రాజీనామా చేయించినట్టు స్పష్టం అవుతుంది. ఆయన రాజీనామా చేశాడో లేదే బీజేపీ కూడా ఆయనకు పాజిటివ్‌గా స్పందించింది. దీంతో ఆయన రాజీనామా వెనకాల ఉన్నది ఎవరో స్పష్టమైందని ఆప్ విమర్శిస్తోంది.

# నల్గొండ జిల్లాల్లో ర్యాగింగ్ కలకలం

నల్గొండ, నవంబర్ 18, ప్రభుత్వం ఎన్ని చట్టాలు చేసినా.. ర్యాగింగ్ భూతానికి మాత్రం చెక్ పడడం లేదు. ఏదో ఒక చోట వెలుగు చూస్తూనే ఉంటుంది. ముఖ్యంగా మెడికల్, ఇంజనీరింగ్ కాలేజీల్లో ఈ ర్యాగింగ్ భూతం విద్యార్థులను వెంటాడుతోంది. తాజాగా నల్లగొండ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ కలకలం సృష్టించింది.నల్లగొండ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి అనుబంధంగా 2019లో ఏర్పాటు చేసిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ప్రతి ఏటా 150 మంది విద్యార్థులు చేరుతున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా నల్లగొండ మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ భూతం కలకలం సృష్టించింది. మెడికల్ కాలేజీలో చదువుతున్న కేరళ విద్యార్థులను సీనియర్ విద్యార్థులు.. తాము చెప్పిన పనులు చేయాలంటూ వేధించి ర్యాగింగ్ కు పాల్పడ్డారని కాలేజీ ప్రిన్సిపల్ కు ఫిర్యాదు చేశారు. 15 రోజుల క్రితం జరిగిన ఈ ర్యాగింగ్ ఘటనపై ప్రిన్సిపల్ విచారణకు ఆదేశించారు.విచారణ చేపట్టిన యాంటీ ర్యాగింగ్ కమిటీ జూనియర్ డాక్టర్, ముగ్గురు వైద్య విద్యార్థులు మద్యం మత్తులో ర్యాగింగ్ చేశారంటూ జిల్లా కలెక్టర్, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ కు నివేదిక ఇచ్చింది. దీంతో ర్యాగింగ్ కు పాల్పడిన 2020 బ్యాచికి చెందిన ఇద్దరు వైద్య విద్యార్థులను ఆరు నెలలు, 2023 బ్యాచ్ కు చెందిన విద్యార్థికి నెల, జూనియర్ డాక్టర్ ను మూడు నెలలు సస్పెండ్ చేసినట్లు తెలిసింది.

# పవన్ సభలకు పోటెత్తున్న జనం



ముంబై, నవంబర్ 18, జనసేన అధినేత పవన్ కల్యాణ్ మహారాష్ట్రలో రెండు రోజుల ప్రచారానికి వెళ్లారు. తొలి రోజు మూడు సభల్లో ప్రసంగించారు. తెలుగు మూలాలున్న ఓటర్లు ఎక్కువగా ఉన్న నియోజకవర్గాల్లో పవన్ కల్యాణ్ ప్రచారం ప్లాన్ చేశారు. ఆయా జిల్లాలకు ఎన్నికల ఇంచార్జులుగా తెలుగు రాష్ట్రాల నేతలనే నియమించారు. గత నెల రోజులుగా వారు అక్కడ పని చేసుకుంటున్నారు. నాందేడ్ కు విష్ణువర్ధన్ రెడ్డి.. మరఠ్వాడాకు మధుకర్ ఇంచార్జులుగా వ్యవహరిస్తున్నారు. వీరు ఇంచార్జులుగా ఉన్న చోటనే పవన్ ప్రచారం చేస్తున్నారు. ప్రచారానికి వచ్చిన పవన్ కల్యాణ్‌కు ఏపీ బీజేపీ నేతలే స్వాగతం పలికారు. ఆయన ప్రసంగాలు కొద్దిగా మరాఠీతో పాటు తెలుగులోనే సాగాయి. పవన్ ప్రసంగాలకు అక్కడి ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది. పవన్ కల్యాణ్ సినిమాలు మరాఠీభాషలోనూ డబ్ అవుతాయి. తెలుగు మూలాలున్న ఓటర్లు ఉండటంతో సహజంగానే పవన్ కల్యాణ్ కు ఎక్కువ క్రేజ్ ఉంది. బహిరంగసభలకు జనం పోటెత్తారు. పవన్ సభలను సక్సెస్ చేసేందుకు.. బీజేపీ అగ్రనేతల సభలకు దీటుగా జన సమీకరణ చేశారు. పవన్ కల్యాణ్ ప్రసంగం వారిలో జోష్ నింపింది. మహారాష్ట్ర ప్రజలను తాను ఓటు అడగడానికి రాలేదని వారికి గౌరవం ఇవ్వడానికి వచ్చానని చెప్పి ఆకట్టుకున్నారు. మహారాష్ట్రలో ఉన్న జాతీయవాదానికి అనుగుణంగా పవన్ కల్యాణ్ ప్రసంగాలు సాగాయి. పవన్ కల్యాణ్ మరో రోజు కూడా మహారాష్ట్రలో ప్రచారం చేస్తారు. పవన్ కల్యాణ్‌కు స్టార్ గా ఉన్న ఆదరణతో పాటు ఆయన సనాతన ధర్మం కోసం ఇటీవల చేసిన ఉద్యమానికి కూడా పెద్ద ఎత్తున ప్రచారం కూడా లభించింది. మహారాష్ట్రలో పోలింగ్ ఇరవయ్యో తేదీన జరగనుంది.

# రికార్డు స్థాయిలో వరి ఉత్పత్తి

కరీంనగర్, నవంబర్ 18, తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే అత్యధికంగా ఈ ఏడాది 1.53 కోట్ల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి అయింది. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి నీరు లేకపోయినా రాష్ట్రంలో ఈ ఏడాది రికార్డు స్థాయిలో వరి ధాన్యం ఉత్పత్తి అయిందని తేలింది. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టడం వల్లనే రాష్ట్రంలో వరి ఉత్పత్తి పెరిగిందని ప్రచారం చేసిన బీఆర్ఎస్ నేతలు ఇప్పుడేం సమాధానం చెబుతారన్నది ప్రశ్న. గతంలో కోటి 46 లక్షల టన్నుల ధాన్యం దిగుబడి రాగా ఈ ఏడాది 66.77 లక్షల ఎకరాల్లో కోటి 53 లక్షల టన్నుల ధాన్యం దిగుబడితో అసలు కాళేశ్వరానికి, వరి ఉత్పత్తికి సంబంధమే లేదన్నది తెలంగాణ ప్రజలు, రైతులకు క్లారిటీ వచ్చింది. సో పంజాబ్, హర్యానా రాష్ట్రాలను దాటేసి మరీ ఉత్పత్తి సాధిస్తోంది తెలంగాణ. ధాన్యం దిగుబడిలో దేశంలోనే నెంబర్ వన్ గా ఎదిగింది.రైతులు శ్రమజీవులు. ఏదైనా అనుకుంటే లక్ష్యాన్ని సాధిస్తారు. వరి వేస్తే ఉరే.. సన్నాలు వస్తే అంతే సంగతి అని బెదిరించడం కాదు.. ఎలా చేస్తే బాగుంటుందో విడమరిచి చెబితే రికార్డులు వారంతట వారే సృష్టిస్తారనడానికి ఈ ఏడాది ధాన్యం ఉత్పత్తే నిదర్శనం. సన్న రకాల సాగు 25 లక్షల ఎకరాల నుంచి 40లక్షలకు పెరగడానికి ప్రభుత్వ చర్యలే కారణం. అలాగే దొడ్డు రకం వరి సాగు 41 లక్షల నుంచి 21 లక్షల ఎకరాలకు తగ్గిపోయింది. ప్రభుత్వం సన్నాలకు బోనస్ ప్రకటించడమే కాదు బోనస్ కోసం ఇప్పటికే 33 కోట్ల రూపాయలు విడుదల కూడా చేశారు.అటు ఎఫ్సీఐ కూడా పారాబాయిల్డ్ రైస్ కొనబోమని తేల్చేసింది. సో ఈ పరిస్థితుల్లో రైతులు దొడ్డు బియ్యం పండించినా పెద్దగా ఉపయోగం ఉండదన్న ఉద్దేశంతో సన్నాలకు బోనస్ ప్రకటించి ఆ దిశగా రైతులను మళ్లించింది. దిగుబడులు తక్కువగా ఉన్నా.. తెగుళ్ల బెడద ఉన్నా సన్నాలే పండించారు రైతు. కారణం దొడ్డు బియ్యానికి పెద్దగా డిమాండ్ లేకపోవడమే. దాన్ని రైతులకు అర్థమయ్యేలా వివరించడంలో రేవంత్ సర్కారు సక్సెస్ అయింది. నమ్మకం కలిగించడం అంటే ఇదీ. గతంలో కేసీఆర్ మాత్రం వరి వేస్తే ఉరే అన్నారు. సన్నాలు వేస్తేనే కొంటామన్నారు. రైతులను ఒప్పించడం ఇలానా అన్న ప్రశ్నలు అప్పట్లో వచ్చాయి.ఇక ధాన్యం కొనుగోళ్లపైనా గత సర్కార్ హయాంలో చాలా గొప్పలు చెప్పుకున్నారు. కరోనా టైంలో అయితే దేశంలోనే ఎక్కడా లేనివిధంగా కొన్నామన్నారు. ఇప్పుడు ప్రభుత్వం కొంటున్నా సరే.. ఏమీ లేదు అంతా తుస్సే అని ప్రచారం చేస్తుండడంపై మంత్రులు ఫైర్ అవుతున్నారు. గత ఏడాది ఈ టైంలో 9.35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తే.. ఈ ఏడాది 9.58 లక్షలు మెట్రిక్ టన్నులు కొనుగోలు జరిగింది కూడా. సో మ్యాటర్ ఏంటంటే.. కిలో బియ్యం ఉత్పత్తికి 5000 లీటర్ల నీరు అవసరం. మరి ఈ నీళ్లు ఎక్కడి నుంచి వచ్చాయి? అన్నిటినీ మందు కాళేశ్వరమే అని చెప్పుకున్నారు కదా.. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల లేకపోయినా, రిజర్వాయర్లను నింపకపోయినా.. ఎలా పండిందన్న పాయింట్ తో బీఆర్ఎస్ కు కౌంటర్ వేస్తున్నారు మంత్రులు.గతంలో వరి ఎక్కడ పండినా అది కాళేశ్వరం ఘనతే అని చెప్పుకున్న బీఆర్ఎస్ నేతలు.. ఇప్పుడు పండిన రికార్డు ధాన్యం ఉత్పత్తికి ఇచ్చే జవాబు ఏంటన్న ప్రశ్నలు వస్తున్నాయి. కిలో బియ్యం ఉత్పత్తికి 5 వేల లీటర్ల నీరు అవసరం. ఇవన్నీ ఎక్కడి నుంచి వచ్చాయి? రిజర్వాయర్ గేట్లు ఎత్తేసే ఉన్నాయి. ఎత్తిపోతలు జరగలేదు. అయినా మ్యాజిక్ ఎలా జరిగింది? ఇన్నాళ్లూ కాళేశ్వరం పేరు చెప్పి మభ్యపెట్టారా అన్న ప్రశ్నలు తెరపైకి వస్తున్నాయి.గత ప్రభుత్వ హయాంలో మాటకు ముందు కాళేశ్వరం. మాటకు వెనుక కాళేశ్వరం అన్నట్లుగా పరిస్థితి ఉండేది. కాళేశ్వరం వల్లే కోటి ఎకరాల్లో సాగంటూ డబ్బా కొట్టుకున్న పరిస్థితి. నిజానికి కోటి ఎకరాలకు నీరు చేరదని, ఇవ్వడం అసాధ్యమని కేసీఆర్ సహా అందరికీ తెలుసు. కానీ రైతులను మభ్యపెట్టొచ్చు అన్న కాన్సెప్ట్ తో వెళ్లారన్న పాయింట్ తెరపైకి వస్తోంది. కాళేశ్వరం లేకపోతే ధాన్యం ఉత్పత్తి పెరిగేది కాదని చెప్పుకున్న గులాబీ లీడర్లు ఇప్పుడు రికార్డు స్థాయి ధాన్యం ఉత్పత్తికి జవాబేమిస్తారన్న ప్రశ్నలైతే వస్తున్నాయి.కాళేశ్వరం కలరింగ్ తో 13 జిల్లాలు, 31 నియోజకవర్గాలు, 121 మండలాలు 1698 గ్రామాలకు లబ్ది అంటూ ఆహా ఓహో అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో మూడు ఆనకట్టలు, 22 లిఫ్టులు, 21 భారీ పంప్ హౌస్‌లు, సొరంగ మార్గాలు వీటన్నింటిని 36 నెలల టైంలోనే పూర్తి చేశామని బీఆర్ఎస్ అప్పట్లో క్లెయిమ్ చేసుకుంది. హడావుడిగా పనులు చేసిన శ్రద్ధ?, పంటలకు నీళ్లివ్వడంలో మాత్రం లేకుండా పోయిందన్న విమర్శలు ప్రాజెక్టు కుంగడంతో మరింత పెరిగాయి. 28 ప్యాకేజీలు, 7 మెగా లింకులతో నిర్మించిన కాళేశ్వరానికి లక్ష కోట్లు ఖర్చయింది. పైగా అధిక వడ్డీలకు రుణాలు తెచ్చి కట్టారు. ఇంత చేస్తే కాళేశ్వరం చుక్క నీరు లేకపోయినా వరి ధాన్యం ఎలా పండిందన్నదే అసలు పాయింట్.నా చేను దాకా నీరు రావాలనేది ప్రతి రైతు ఆకాంక్ష. రైతుల ఉద్వేగాలకు గాలం వేసి కాళేశ్వరం కట్టడంలో సక్సెస్ అయిన కేసీఆర్.. అదే మేడిగడ్డ కుంగడం ఓటమికి కారణమైంది. కాళేశ్వరం ప్రపంచంలోనే భారీ ఎత్తిపోతల పథకం. ఇంజనీరింగ్? మార్వెల్. కేసీఆర్ ?అపర భగీరథుడు, ఆయనే కాళేశ్వరం చీఫ్? ఇంజనీర్, కాళేశ్వరం మోటార్లు బాహుబలి మోటార్లు అని అంతా ఆహా ఓహో అన్నారు. కానీ ఏమైంది? మేడిగడ్డ కుంగింది. అన్నారం, సుందిళ్లలో బుంగలు పడ్డాయి. గతంలో వరదలకు బాహుబలి మోటార్లు మునిగిపోయాయి. దీంతో కాళేశ్వరం ప్రాజెక్ట్ అంతా ఓ స్క్రాప్ మాదిరిగా తయారైందన్న విమర్శలు మరింత పెరుగుతున్నాయి.ప్రాణహిత తుమ్మిడిహెట్టిని కాదని కాళేశ్వరం కట్టారు. ఇది సుస్థిర ప్రాజెక్ట్? అసలే కాదు అని చాలా మంది మొత్తుకున్నారు. కానీ కేసీఆర్ ఎవ్వరి మాట కూడా లెక్కచేయలేదు. అద్భుతాలు సృష్టిస్తానన్నారు. కాళేశ్వరం కట్టారు. వరి దిగుబడి పెరగడానికి కారణం అదే అన్నారు. కానీ ఇప్పుడు కాళేశ్వరం పూర్తిగా చేతులెత్తేసినా సరే మన రైతులు అద్భుతాలు సృష్టించారు. కడెం ప్రాజెక్టు వరద గేట్ల సామర్థ్యం రెండున్నర, మూడు లక్షల క్యూసెక్కులే కానీ.. ఆరున్నర లక్షల క్యూసెక్కుల దాకా వరదను తట్టుకొని నిలబడింది. అదే మేడిగడ్డ చేతులెత్తేసి కుంగిపోయింది. ఇదే ప్రాజెక్టు తుమ్మిడిహెట్టి వద్ద నిర్మించి ఉంటే ఇంత విధ్వంసం ఉండేది కాదన్న వాదనను ఎంతో మంది వినిపించారు. రెండు మూడు దశలు దాటి ఎత్తిపోతలు ఎంతమాత్రం అనువైనవి కావు. అయినా నమ్మించారు. కానీ ఏం జరిగింది. ఇప్పుడు మేడిగడ్డలో నీళ్లు లేవు. అన్నారం సుందిళ్లలోనూ లేవు. అయినా పంటలు ఇంకా రికార్డు స్థాయిలో పండాయని గుర్తు చేస్తున్నారు హస్తం నేతలు.కేసీఆర్ హయాంలో పదే పదే కాళేశ్వరం ద్వారా కోటి ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యమని చెప్పుకునే వారు. నిజానికి అన్ని ఎకరాలకు ఆ స్థాయిలో నీటిని ఎత్తిపోసి ఇవ్వాలంటే కరెంట్ బిల్లులకే రాష్ట్ర ఖజానా ఖాళీ అవుతుందని కేసీఆర్ సహా అందరికీ తెలుసు. సో కాళేశ్వరంతోనే ధాన్యం దిగుబడులు అంటూ పైపైన చెబుతూ మభ్యపెట్టారా అన్న విమర్శల్ని కాంగ్రెస్ నేతలు వినిపిస్తున్నారు. ప్రస్తుతం కాళేశ్వరం నడిస్తే నష్టం, నడవకపోయినా నష్టమే. ఎందుకంటే నడిస్తే కరెంట్ బిల్లుల రూపంలో నష్టం, నడవకపోతే భారీ వడ్డీలకు తెచ్చిన అప్పులకు మిత్తీలు కట్టడం భారం. ఇదో లాజిక్ లెస్ ప్రాజెక్టుగా మారిపోయింది. ఈ ఎత్తిపోతలు లేకుండానే రైతులు వరి ధాన్యం అందులోనూ సన్నాలు రికార్డు స్థాయిలో పండించిన విషయాలను ప్రస్తావిస్తున్నారు.

కాళేశ్వరం కింద నీళ్లు ఉన్నాయి కాబట్టి వరి వేయండి, ధాన్యాన్ని ఇంటర్నేషనల్ మార్కెట్?లో అమ్ముతాం అని గత ప్రభుత్వ హయాంలో హామీలు ఇచ్చారు. కానీ వాస్తవంలో అలా జరగలేదు. ఇప్పుడు రేవంత్ సర్కార్ హయాంలో మాత్రం రైతులకు ఏవేవో ఆశలు కల్పించకుండా వాటిని ప్రభుత్వ వసతి గృహాల్లో పిల్లలకు, రేషన్ షాపులు, గురుకులాలు, హాస్టళ్లలో పంపిణీ చేస్తామని చెప్పడం ద్వారా రైతుల్లో నమ్మకాన్ని కల్పించారు. అందుకే కష్టనష్టాలు ఉన్నా సన్నాలు సాగు చేశారు రైతులు. అందుకు తగ్గ ప్రతిఫలం అందుకుంటున్నారు. సో కాళేశ్వరం సంగతి వట్టి మాటే అని పదే పదే తేలుతున్నా.. ఇప్పుడు మరోసారి అందరికీ అర్థమయ్యేలా ఆ ప్రాజెక్టు వినియోగంలో లేకపోయినా రికార్డు స్థాయిలో ధాన్యం దిగుబడులు రావడం కీలకంగా మారింది.

# గులాబీ సుప్రం పై కొనసాగుతున్న చర్చలు

హైదరాబాద్, నవంబర్ 18, సమీప భవిష్యత్తులో తాను కార్యకర్తల కోరిక మేరకు తెలంగాణలో పాదయాత్ర చేపడతానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించడం ఇప్పుడు ఆ పార్టీలో సంచలనంగా మారింది. ఒంటరిగా ఈ యాత్ర చేస్తారా.. అలా చేస్తే పార్టీ సుప్రీం తనేనా.. కేటీఆర్ పాదయాత్ర చేస్తే పార్టీలో ఏం జరగనుంది. కేసీఆర్ కూడా ఇదే కోరుకుంటున్నారా.పార్టీ పెట్టిన నాటి నుండి గులాబీ పార్టీలో సుప్రీం కేసీఆర్ మాత్రమే. కేటీఆర్ తాను పాదయాత్ర చేయనున్నట్లు ప్రకటించడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఈ నిర్ణయం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కేసీఆర్ నిర్ణయమా.. లేక కేటీఆర్ స్వంత నిర్ణయమా అన్న చర్చ సాగుతోంది. డిసెంబర్ లో జరిగిన ఎన్నికల్లో పార్టీ ఓటమి తర్వాత కేసీఆర్ రాజకీయంగా అంతగా చురుకుగా లేకపోవడం, అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు ఒక్క రోజే హాజరు కావడం , రైతు సమస్యలపై ఓ ఆందోళన కార్యక్రమంలో పాల్గొనడం మినహా ప్రస్తుతం ఆయన రాజకీయ మౌనం వహిస్తున్నారు.ఈ తరుణంలో పార్టీలో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీలో సీనియర్ నేత హరీశ్ రావులే అన్నీ తామై పార్టీ కార్యక్రమాలు చక్కబెడుతున్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీల విమర్శలకు వారే దీటుగా స్పందిస్తున్నారు. కేసీఆర్ మౌనంగా ఏం కూర్చోలేదని, రానున్న రోజుల్లో చురుకైన పాత్ర పోషించేందుకు రాజకీయ వ్యూహ రచనలో ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అయితే తాను ఎలా తిరిగి ప్రజల్లోకి వస్తారు. ఏ అంశాలపై ఆయన స్పందిచనున్నారు అన్న చర్చ సాగుతున్న తరుణంలో కేటీఆర్ చేసిన పాదయాత్ర వ్యాఖ్యలపై ఇప్పుడు సర్వత్రా ఆసక్తి నెలకొంది.పార్టీలో ఇప్పటికే కేసీఆర్ వారసుడిగా కేటీఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అయితే గతంలో సీఎంగా, పార్టీ అధ్యక్షుడిగా కేసీఆర్ పాత్ర ఎక్కువ ఉండేది. అధికారం కోల్పోయాక కేసీఆర్ మౌనంగాను, కేటీఆర్ చురుకుగాను వ్యవరిస్తున్న సమయంలో కేసీఆర్ ఇక రాజకీయాల నుండి విశ్రమించి పూర్తి బాధ్యతలు కేటీఆర్ కు అప్పగించనున్నారా ?. అందుకు పాదయాత్ర ద్వారా వేదిక సిద్ధం చేస్తున్నారా ? అన్నప్రశ్నలు రాజకీయవర్గాల్లో తలెత్తుతున్నాయి. ఇంతకు ముందు పార్టీలో కేసీఆర్ తర్వాత కేటీఆర్, హరీశ్ రావ్, కవితలదే పూర్తి హవా నడిచేది. అయితే రెండో దఫా అధికారంలోకి వచ్చాక హరీశ్ రావుకు ఏడాది పాటు మంత్రి పదవి ఇవ్వకుండా పక్కన పెట్టడం, అదే తరుణంలో కేటీఆర్ కు మంత్రి పదవి ఇవ్వకున్నా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు అప్పజెప్పడం ద్వారా కేటీఆర్ తదుపరి రాజకీయ వారసుడు అన్న స్పష్టత ఇచ్చారు కేసీఆర్. ఆ తర్వాత హరీశ్ రావుతో పాటు కేటీఆర్ కు ఒకే సారి మంత్రులుగా అవకాశం ఇచ్చారు.అయితే అప్పటి నుండి పార్టీ వర్కింగ్ ప్రెసిడెండ్ గా కేటీఆర్ పని చేస్తూ పార్టీలో కేసీఆర్ తర్వాత నెంబర్ టూ పొజిషన్ తనదే అని చెప్పకనే చెప్పారు. మరో వైపు హరీశ్ రావు సైతం మంత్రిగాను, పార్టీ సీనియర్ గా ప్రజల్లోను అటు పార్టీ కార్యకర్తలు, నేతలతో చురుకుగా పని చేస్తూ తన ఇమేజ్ ను కాపాడుకుంటూనే వచ్చారు. పార్టీలో ఇంకా తాను ట్రబుల్ షూటర్ గానే పని చేస్తూ కేసీఆర్ ఇచ్చిన టాస్క్ ఏదైనా చక్కబెట్టే పనిలో ఉన్నారు. ఇక కవిత విషయానికి వస్తే లిక్కర్ కేసులో తన పేరు వచ్చినప్పటి నుండి కొంత బ్యాక్ స్టెప్ వేస్తున్నారు. లిక్కర్ కేసులో జైలు నుండి విడుదల అయిన తర్వాత జరిగిన ర్యాలీ, ఆ ర్యాలీలో తన కమ్ బ్యాక్ మరింత గట్టిగానే ఉంటుందని ప్రకటించారు. అయినా కొద్ది రోజులుగా కేసీఆర్ తోపాటే కవిత కూడా రాజకీయ మౌనం పాటిస్తున్నారు .సహజంగా పాదయాత్రలు ఎన్మకలకు ఏడాది ఉండగా ఆయా పార్టీ అధినేతలు చేయడం రివాజు. తెలుగు రాష్ట్రాల్లో ఇలా వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి, చంద్రబాబు నాయుడు, వై.ఎస్ జగన్ ఇలా పాదయాత్రలు చేసి అధికారంలోకి వచ్చిన వారే. అయితే వచ్చే సార్వత్రిక ఎన్నికల బాధ్యతలు కేసీఆర్ కేటీఆర్ కు అప్పగిస్తారా అన్న చర్చ కేటీఆర్ వ్యాఖ్యల తర్వాత పార్టీలో నడుస్తోంది. అదే జరిగితే పార్టీ అధ్యక్షుడిగా కేసీఆర్ ఏం చేయనున్నారు అన్నిద ఓ ప్రశ్న. తదుపరి.. సీనియర్ గా పార్టీలో అన్ని సమయాల్లో ఉన్న హరీశ్ రావు కు ఎలాంటి బాధ్యతలు అప్పగిస్తారు అన్న చర్చ సాగుతోంది. గత ఎన్నికల్లోనే హరీశ్ రావు సరిగా పార్టీ వినియోగించుకోలేదన్న విమర్శలు ఉన్నాయి. అర్బన్ ప్రాంతాల్లో కేటీఆర్ ను, రూరల్ ప్రాంతాల్లో హరీశ్ రావును తిప్పి ఉంటే గత ఎన్నికల్లో ఇలాంటి ఫలితాలు వచ్చి ఉండేవి కాదన్న విమర్శలు ఉన్నాయి. ఈ క్రమంలో హరీశ్ రావు పాత్ర రానున్న రోజుల్లో ఎలా ఉండనుందన్న చర్చ సాగుతోంది. కేటీఆర్ ఒక్కరే పాదయాత్ర చేస్తారా.. లేక హరీశ్ రావు కూడా పాదయాత్రలో పాల్గొంటారా.. ఇద్దరూ కలిసి చేస్తారా.. లేక వేర్వేరుగా చేస్తారా... అన్న సందేహాలు పార్టీ నేతల్లో ఉన్నాయి.ఇదే తరుణంలో పార్టీలో కీలకంగా ఉన్న కవిత ఏం చేయనున్నారు. పార్టీలో ఏం బాధ్యతలు అప్పగిస్తారు. లిక్కర్ కేసు నేపథ్యంలో ఆమె రాజకీయ అడుగులు ఎలా ఉండనున్నాయి. అయితే కేటీఆర్ పాదయాత్ర అనేది పార్టీని బలోపేతం చేస్తుందా.. లేక వర్గాలుగా మార్చి బలహీనం చేస్తుందా అన్న సందేహాలు లేకపోలేదు. అయితే వీటన్నింటిపైన కేసీఆర్ ఏం మాట్లడనున్నారా అన్నది కూడా ఉత్కంఠకు దారి తీస్తుంది. ఇది కేసీఆర్ సూచనతో కేటీఆర్ ఈ వ్యాఖ్యలు చేశారా.. లేక తాను స్వంతంగానే పాదయాత్ర ప్రకటన చేశారా అన్నదానిపైన కూడా స్పష్టత రావాల్సి ఉంది. అయితే వీటన్నింటికి ఎన్నికల ముందు మాత్రమే సమాధానాలు దొరకనున్నాయి. కేటీఆర్ వ్యాఖ్యలపై పార్టీలో కీలక నేతలు హరీశ్ రావు, కవితల స్పందన ఏంటో కూడా వేచి చూడాల్సి ఉంది. కేటీఆర్ ప్రకటనను వారు ఖండిస్తారా.. సమర్థిస్తారా.. లేక అవకాశం కోసం వేచి చూస్తారా అన్నది కూడా చూడాలి.రాజకీయాల్లో చాలా సమస్యలకు చిక్కు ముడి విప్పేది కాలమే. సమయం వస్తే తప్ప ఎవరూ బయటపడరు. అలాగే అటు హరీశ్ రావు, కవితలు పార్టీలో సీనియర్లు కావడంతో వారి స్పందన అంత ఈజీగా బయటపట్టే టైపు కాదు. కాబట్టి ఈ పాదయాత్ర పార్టీని ఏ తీరం చేర్చుతుందో, మిగతా నేతల స్పందన ఏంటో తెలియాలంటే కొద్ది కాలం వేచి చూడక తప్పదు.

## అమల్లోకి తెలంగాణ ఈవీ పాలసీ...

హైదరాబాద్, నవంబర్ 18, తెలంగాణ ఎలక్ట్రిక్ వెహికిల్ అండ్ ఎనర్జీ స్టోరేజ్ పాలసీ 2020-2030 పేరుతో కాలుష్య నియంత్రణ కొత్త పాలసీని తీసుకొచ్చింది. ప్రమాదాల నివారణ, కాలుష్య నియంత్రణకు ఈ విధానం తెచ్చింది. జీవో నెంబర్ 41 ద్వారా తీసుకొచ్చే ఈ విధానం 2026 వరకు అమల్లో ఉంటుంది. తెలంగాణను కాలుష్యరహితంగా మార్చేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్టు ప్రభుత్వం చెబుతోంది. విద్యుత్ వాహనాల వాడకాన్ని ప్రోత్సహించడానికి భారీగా రాయితీలు ఇస్తోంది. తెలంగాణలో విద్యుత్‌తో నడిచే టూ వీలర్స్, ఆటో, ట్రాన్స్పోర్ట్, బస్సులకు వంద శాతం పన్ను రాయితీ ఇస్తున్నారు. రిజిస్ట్రేషన్ ఫీజు తీసుకోమని ప్రభుత్వం ప్రకటించింది. ప్రభుత్వం కూడా విద్యుత్ వాహనాలను రోడ్లపైకి భారీగా తీసుకురానుంది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో దాదాపు 3 వేలకుపైగా ఈవీలను ప్రవేశపెట్టనుంది. ఎలక్ట్రిక్ వెహికల్స్ ద్వారా కాలుష్యం తగ్గడమే కాకుండా వినియోగదారుల డబ్బులు కూడా ఆదా అవుతాయని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. కొత్తగా తీసుకొచ్చిన ఈ ఎలక్ట్రిక్ వెహికల్ పాలసీ 31 డిసెంబర్ 2026 వరకు అమలులో ఉంటుంది. రాష్ట్రంలో 15 సంవత్సరాల దాటిన వాహనాలు స్క్రాప్ చేయాలని చెప్పామని అందుకు తగ్గట్టుగానే జిల్లాల్లో ఆటోమాటిక్ టెస్టింగ్ సెంటర్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. కాలం చెల్లిన వాహనాలతో కాలుష్య మాత్రమే కాకుండా ప్రమాదాలు పెరిగిపోతున్నాయని అన్నారు మంత్రి. ఇలాంటివి తెలంగాణ వ్యాప్తంగా దాదాపు 12 లక్షలు ఉన్నట్టు వెల్లడించారు. ఇందులో 75 శాతం టూ వీలర్స్ ఉన్నాయని తెలిపారు. వాటిని కచ్చితంగా స్క్రీప్ చేయాల్సిందేనన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త పాలసీతో అనేక ప్రయోజనాలు ఉంటాయని చెబుతున్నారు నిపుణులు. గతంలో ఉన్న నియంత్రణలు ఎత్తేయడంతో ప్రజలు కూడా ఈవీలను కొనేందుకు ముందుకు వస్తారని భావిస్తున్నారు. రిజిస్ట్రేషన్ ఫీజులు, రోడ్డు టాక్స్, రెట్రో ఫిట్మెంట్ ఇన్సెంటివ్‌లు కూడా ఇవ్వబోతోంది. టూ వీలర్లు నుంచి 4 వీలర్లు, కమర్షియల్ వెహికల్స్, టాక్సీలు, టూరిస్టు క్యాబ్‌లు, సొంత కార్లు, ఆటోలు, ట్రాక్టర్లు, బస్సులు వంటి దాదాపు పది రకాల వాహనాలకు 100శాతం రోడ్ టాక్స్, రిజిస్ట్రేషన్ ఫీజు, లైఫ్ ట్యాక్స్ పూర్తిగా మినహాయింపు ఇస్తున్నారు. ఇప్పటి వరకు ఉన్న నిబంధనల ప్రకారం రూ. 469కోట్ల వరకు వినియోగదారులకు పన్ను మినహాయింపులు లభించింది. ఇందులో అందులో రూ.300 కోట్లు ఈవీలదే. దీన్ని మరింతగా ప్రోత్సహించేందుకు పది రకాల వాహనాలకు పన్ను రాయితీని ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్రంలో పెరిగిన ఎలక్ట్రిక్ వెహికల్స్‌కు అనుగుణంగానే ఛార్జింగ్ పాయింట్స్ కూడా ఏర్పాటు చేయబోతున్నామన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్. వాహన సారథిలో తెలంగాణ చేరుతుందన్నారు. వాహనదారులు పొల్యూషన్ టెస్ట్ చేసుకునేలా అవగాహన కల్పించాలన్న ఆయన... లైసెన్స్ రోడ్ సేఫ్టీపై ఇచ్చే ముందే అవగాహన కల్పించాలని నిర్ణయం తీసుకున్నట్టు వెల్లడించారు.

# రేషన్ కార్డులో మార్పులకు అవకాశం

హైదరాబాద్, నవంబర్ 18,తెలంగాణ సర్కార్ రేషన్ కార్డు వివరాల మార్పు చేర్పులపై కీలక నిర్ణయం తీసుకుంది. కుటుంబ సభ్యుల్లో కొత్త వారి పేర్లు జోడించడం, మరణించిన వృద్ధుల పేర్లు తొలగించడం... మార్పులకు మీ-సేవా కేంద్రాల్లో అవకాశం కల్పించారు.తెలంగాణలో గత పదేళ్లుగా కొత్త రేషన్ కార్డులు జారీ కాలేదు. దీంతో రేషన్ కార్డుల్లో మార్పుచేర్పులకు అవకాశం లేకపోయింది. కుటుంబాల్లో వృద్ధుల మరణాలు, పెళ్లిల్లు, పిల్లలు జన్మించడం ఇలా ఎన్నో మార్పులు జరిగాయి. ఇలాంటి సందర్భాల్లో కొత్త పేర్లు చేర్చేందుకు, అవసరంలేని పేర్లు తొలగించేందుకు ఇన్నిరోజులు ఎలాంటి అవకాశం లేకపోయింది. రేషన్ కార్డుల్లో మార్పు చేర్పులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అవకాశం కల్పించింది.రేషన్ కార్డుదారులు తమ వివరాలు మార్చుకునేందుకు మీ-సేవా కేంద్రానికి వెళ్లాల్సి ఉంటుంది. మీ దగ్గర్లోని మీ-సేవా కేంద్రానికి వెళ్లి.. ఎవరి వివరాలు జోడించాలో, మార్పు చేయాలో వారికి సంబంధించిన గుర్తింపుకార్డులు, అవసరమైన పత్రాలు, ఫొటో తీసుకుని మీ సేవా కేంద్రానికి వెళ్లాలి. రేషన్ కార్డులో భార్య పేరును యాడ్ చేయాలనుకుంటే.. ఆమె ఫొటో, గుర్తింపు కార్డుతో పాటు మ్యారేజ్ సర్టిఫికెట్ తీసుకుని మీ-సేవా కేంద్రాన్ని సంప్రదించాలి. పిల్లల పేర్లు చేర్చాలనుకున్నా, ఆ పిల్లల గుర్తింపు కార్డులు, ఫొటోలతో పాటు బర్త్ సర్టిఫికెట్లు కావాలి. రేషన్ కార్డుల్లో మార్పుచేర్పులకు సంబంధించి...అవసరమైన పత్రాలు ఆపరేటర్లు స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తారు.మీ-సేవా కేంద్రాల ద్వారా అప్ లోడ్ చేసిన మీ వివరాలు పౌర సరఫరాల శాఖకు చేరుతాయి. ఈ వివరాలను అధికారులు పరిశీలించి మార్పులను ఆమోదిస్తారు. ఈ ప్రక్రియకు సుమారు 7 పని దినాలు పట్టే అవకాశం ఉంది. మీ-సేవా కేంద్రం వద్ద ఇచ్చే అప్లికేషన్ నెంబర్ ద్వారా మీ రేషన్ కార్డు స్టేటస్ ను సివిల్ సప్లైస్ అధికారిక వెబ్‌సైట్ లో చెక్ చేసుకోవచ్చు. రేషన్ కార్డులో మార్పులు జరిగితే మీ మొబైల్‌కి సందేశం వస్తుంది. ఒకవేళ మెసేజ్ రాకపోయినా ఆహార భద్రతా కార్డులో వివరాలు అప్డేట్ అవుతాయి. మీ-సేవా కేంద్రాల్లో ఆహార భద్రతా కార్డును ప్రింట్ తీసుకోవచ్చు.తెలంగాణలో రేషన్ కార్డులకు పెద్ద ఎత్తున డిమాండ్ ఉంది. రేషన్ కార్డుల్లో పేర్లను చేర్చాలని కోరుతూ ఇప్పటికే లక్షలాది కుటుంబాలు మీ సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకున్నాయి. రాష్ట్రంలో లక్షల కుటుంబాలు మీసేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకున్నాయి. వినియోగంలో ఉన్న రేషన్ కార్డుల్లో కొత్త సభ్యులను చేర్చడానికి ప్రభుత్వం అనుమతించకపోవడంతో అవన్నీ పెండింగ్‌లోనే ఉన్నాయి.తెలంగాణలో అన్ని జిల్లాల్లో కలిపి దాదాపు 11.08 లక్షల దరఖా స్తులు పెండింగ్‌లో ఉన్నాయని పౌరసరఫరాల శాఖ లెక్కలు చెబుతున్నాయి. పాత దరఖాస్తులను పరిష్కరిస్తే ప్రతి నెల దాదాపు 9,890 టన్నుల బియ్యం అదనంగా కొనుగోలు చేయాల్సి ఉంటుంది. దీనికోసం ప్రతి నెల రూ.37.40 కోట్ల భారం పడుతుంది. పత్రి ఇంటికి డిజిటల్ ఫ్యామిలీ కార్డులను జారీ చేసి రేషన్ కార్డుల్లో ఉన్న సమాచారాన్ని వాటితో అనుసంధానించాలని యోచిసక్తున్నారు. దీనికోసం పూర్తి స్థాయిలో సాఫ్ట్‌వేర్ సిద్ధం చేస్తున్నారు. డిజిటల్ కార్డు ద్వారా రేషన్ దుకాణాల్లో ప్రతి ఇంటికి ఎంత సరుకులకు అర్హత ఉందో తెలుసుకునే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. కార్డులను క్రమబద్దీకరణ పూర్తైన తర్వాత కొత్త కార్డుల జారీ ప్రక్రియ చేపట్టనున్నారు.

## లగచర్ల ఖైదీలతో బీజేపీ ఎంపీలు ఈటల, డికే ఆరుణ భేటీ

సంగారెడ్డి బీజేపీ ఎంపీలు ఈటల రాజేందర్, డీకే అరుణ సోమవారం ఉదయం సంగారెడ్డి సెంట్రల్ జైలుకి చేరుకున్నారు. లగచర్ల కేసులో జైలులో ఉన్న 16 మందితో ములాఖత్ అయ్యారు. ఐదుగురు పార్టీ నేతలు సెంట్రల్ జైలు లోపలికి వెళ్లి రిమాండ్ ఖైదీలను కలిసారు.

**జనసేన కార్యాలయం ముందు బైఠాయించిన అఘోరి**

మంగళగిరి విజయవాడ వెళ్లే రహదారి పైన మంగళగిరి వద్ద జనసేన పార్టీ కార్యాలయం దగ్గర హైవే పైన మహిళా అఘోరి బైటాయించింది. తాను పవన్ కళ్యాణ్ ని కలవాలి అంటూ పవన్ కళ్యాణ్ ని కలిసిన తర్వాత వెళ్తాను ఆంటూ హైవే పైన బైటాయించింది.

# డీఎస్సీ అభ్యర్థులకు బ్యాడ్ న్యూస్

విజయవాడ, నవంబర్ 18, ఆంధ్రప్రదేశ్‌లో డీఎస్సీ కోసం ఎదురు చూస్తున్న అభ్యర్థులకు ఇదో షాకింగ్ న్యూస్ అనే చెప్పవచ్చు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో డీఎస్సీ ఆలస్యం అయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఆ వర్గీకరణ ఈ నోటిఫికేషన్ నుంచే అమలు చేయాలని వచ్చిన విజ్ఞప్తితో దీనిపై ప్రభుత్వం అధ్యయనం చేస్తోంది. ఎలాంటి న్యాయపరమైన చిక్కులు రాకుండా నోటిఫికేషన్ వేసి ఎలాంటి అడ్డంకులు లేకుండా ఉద్యోగాలు భర్తీ చేయాలని చూస్తోంది. అందుకే ఆలస్యమవుతుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పదవీ బాధ్యతలు చేపట్టిన తొలి రోజే ముఖ్యమంత్రి చంద్రబాబు డీఎస్సీ ఫైల్‌పై సంతకం చేశారు. అయితే ముందుగా టెట్ నిర్వహించాలని చాలా మంది అభ్యర్థుల విజ్ఞప్తి మేరకు డీఎస్సీ నోటిఫికేషన్ ఆలస్యం చేసి ముందుగా టెట్ నిర్వహించారు. ఈ మధ్య ఆ పరీక్ష ఫలితాలను కూడా విడుదల చేశారు. ఇప్పుడు నోటిఫికేషన్ వేసే సమయంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలన్న డిమాండ్‌లు తెరపైకి వచ్చాయి. లేకుంటే వచ్చే డీఎస్సీ నాటికి తామంతా నష్టపోతామంటూ చాలామంది ఎస్సీ నాయకులు ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ వర్గీకరణ అమలుకు ఓ ప్రత్యేక కమిషన్‌ను వేసింది. సుప్రీంకోర్టు తీర్పును పూర్తిగా స్టడీ చేసి రిపోర్ట్ ఇవ్వాలని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రాను నియమించింది. రెండు నెలల్లో నివేదిక ఇవ్వాలని రెండు రోజుల క్రితమే ఉత్తర్వులు జారీ చేసింది. ఆ నివేదిక వచ్చిన తర్వాతే నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే నాటికి డీఎస్సీ నియామకాలు పూర్తి చేసి కొత్త ఉపాధ్యాయులతో స్కూల్స్ ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తోంది. కాస్త ఆలస్యమైనా సరే అనుకున్నట్టుగానే ప్రక్రియ పూర్తి అవుతుందని ప్రభుత్వం చెబుతోంది. ఒకట్రెండు రోజుల్లో దీనిపై క్లారిటీ ఇవ్వాలని నిర్ణయించింది. విలైతే సభలో ప్రకటించే అవకాశం లేకపోలేదు. ఈ మధ్య కాలంలో పదే పదే డీఎస్సీ అంశాన్ని ప్రతిపక్షాలు సభలో ప్రస్తావిస్తున్నాయి. వీలు చిక్కినప్పుడల్లా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాయి. అయితే తాము ఇచ్చిన మాట ప్రకారం నోటిఫికేషన్ వస్తుందని లోకేష్ పదే పదే చెబుతున్నారు. వచ్చే విద్యాసంవత్సరం నాటికి డీఎస్సీ పోస్టులు భర్తీ చేస్తామని అంటున్నారు. ముందు నుంచి అదే చెబుతున్నామని దానికి కట్టుబడి ఉన్నామని వివరిస్తున్నారు.

# ఓఆర్ఆర్ దాటేసిన రియల్ ఎస్టేట్

హైదరాబాద్ నవంబర్ 18, హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ దూసుకుపోతుంది. ఔటర్ రింగ్ రోడ్డు దాటి రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా సాగుతోంది. అలాగే ఈ ఏడాది మూడో త్రైమాసికంలో(జులై-సెప్టెంబర్) నగరంలో 12700 ఇండ్లు అమ్ముడయ్యాయి. వెస్ట్ హైదరాబాద్ లో గృహ విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం పుంజుకుంటోంది. గృహ విక్రయాలు క్రమంగా స్పీడందుకుంటున్నాయి. ఈ ఏడాది మూడో త్రైమాసికం జులై-సెప్టెంబర్ మధ్య నగరంలో 12700 ఇండ్లు అమ్ముడు పోయాయి. మరో 13900 యూనిట్లు విక్రయానికి రెడీ అయ్యాయి. అయితే రెండో త్రైమాసికంతో పోలిస్తే ఇండ్ల విక్రయాలు 16 శాతం క్షీణించాయి. కొత్త యూనిట్లు ఒక శాతం పెరిగాయని అనరాక్ అధ్యయనం ప్రకటించింది. హైదరాబాద్ వెస్ట్ జోన్ లో గృహ విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. ఈ క్వార్టర్ లో మొత్తం ఇళ్ల అమ్మకాల్లో 53 శాతం వెస్ట్ జోన్ లోనే జరిగాయి. అనంతరం నార్త్ జోన్ లో 28 శాతం, సౌత్ జోన్ లో 13, ఈస్ట్ జోన్ లో 4 శాతం గృహాలు అమ్ముడయ్యాయి. ఇక సెంట్రల్ హైదరాబాద్‌లో ఇండ్ల అమ్మకాలు ఒక శాతంగా ఉన్నాయి. దేశంలోని ఏడు మెట్రో నగరల్లోని ఇండ్ల అమ్మకాల్లో హైదరాబాద్ వాటా 12 శాతంగా ఉంది. హైదరాబాద్ నగరంలో అపార్ట్‌మెంట్ల ఒక చదరపు అడుగు ధర సగటున రూ.7,150 లుగా ఉందని అనరాక్ సంస్థ తెలిపింది. మూడో త్రైమాసికంలో హైదరాబాద్‌లో లక్షల గృహాల ఇన్వెంటరీ ఉందని సమాచారం. నగరంలో తొలిసారిగా ఇన్వెంటరీ లక్ష యూనిట్లను దాటిందని ఈ సర్వే సంస్థ తెలిపింది. దేశంలోని ఇన్వెంటరీలో 18 శాతం హైదరాబాద్ నగరానిదే ఉంది. ఇందులో వెస్ట్ హైదరాబాద్ దే హవా. నగరంలో గత మూడు నెలల్లో ఇళ్ల అద్దెలు 1 నుంచి 4 శాతం, అపార్ట్‌మెంట్లలో చదరపు అడుగు ధరలు 3 నుంచి 5 శాతం మేర పెరిగాయని తెలుస్తోంది. చదరపు అడుగు ధర సగటున ఎల్బీనగర్ లో రూ.6800, మియాపూర్ లో 6700, గచ్చిబౌలీలో రూ.8900, కొండాపూర్ లో రూ.8600గా ఉంది. డబుల్, ట్రిపుల్ బెడ్ రూమ్ ఇండ్ల అద్దెలు నెలకు రూ.14-42 వేల మధ్యలో ఉన్నాయి. మూడో త్రైమాసికంలో నగరంలో 13900 ఇండ్ల యూనిట్లు విక్రయానికి సిద్ధం కాగా.. వీటిల్లో లగ్జరీ గృహాల వాటా అత్యధికంగా ఉంది. వీటిల్లో 60 శాతం ఇండ్లు రూ.1.5 కోట్లకు పైగా ధర ఉన్న ప్రీమియం గృహాలే ఉన్నాయి. రూ.40 నుంచి 80 లక్షల ధర ఉన్న ఇండ్లు 3 శాతం, రూ.80 లక్షల-రూ.1.5 కోట్ల ధర ఉన్న యూనిట్ల వాటా 37 శాతం, రూ.1.5 నుంచి 2.5 కోట్ల ధర ఉన్న ఇండ్ల వాటా 40 శాతం, రూ.2.5 కోట్ల కంటే ఎక్కువ ధర ఉన్న ఇండ్ల యూనిట్ల వాటా 20 శాతంగా ఉందని అనరాక్ సంస్థ తెలిపింది. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగానికి పెట్టింది పేరు. దేశీయ రియల్ ఎస్టేట్ మార్కెట్ లో హైదరాబాద్ కు గణనీయమైన వాటా ఉంది. అయితే నగరంలో రియల్ ఎస్టేట్ ఔటర్ రింగ్ రోడ్ దాటిపోయింది. ప్రధానంగా ఇండ్ల స్థలాలు, ఇండిపెండెంట్ హౌస్‌లు రింగ్ రోడ్డు అవతల ఎక్కువగా లభ్యమవుతున్నాయి. విల్లాలు ఎక్కువగా ఔటర్ రింగ్ రోడ్ తర్వాతనే నిర్మిస్తున్నారు. పదేళ్లలో హైదరాబాద్ నగరంలో రియల్ ఎస్టేట్ రంగం బాగా విస్తరించింది. ఔటర్ రింగ్ రోడ్డును దాటి నగరం విస్తరించింది. విజయవాడ, ముంబయి, నాగపూర్, శ్రీశైలం హైవేల సమీపంలో ఔటర్ ఎగ్జిట్ నుంచి రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు పెరుగుతున్నాయి. ఈ ఏరియాలో ధరలు క్రమంలో పెరుగుతున్నాయి. ప్రస్తుతానికి ఇక్కడ మధ్యతరగతికి అందుబాటులో ధరలు ఉన్నాయి. చిరుద్యోగులు కొనుగోలు చేసేలా అపార్టుమెంట్లు ఉన్నాయి. ఉద్యోగులు సైతం కొనుగోలు చేసేలా ఇండిపెండెంట్ హౌస్‌లు అందుబాటులో ఉన్నాయి.

# గిరిజనులే లక్ష్యంగా బీఆర్ఎస్ లగచర్ల

మహబూబ్ నగర్, నవంబర్ 18, లగచర్ల ఘటనతో గిరిజన వర్గాలతో మమేకం అయ్యేలా ప్లాన్ అమలు చేస్తోందని తెలుస్తోంది. బాధితులకు అండగా ఉండేలా గులాబీ పార్టీ కార్యాచరణను అమలు చేస్తుందని టాక్ వినిపిస్తోంది.దాదాపు ఏడాది క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గిరిజనులు గులాబీ పార్టీపై ఆగ్రహంతో వ్యవహరించారు. గిరిజన ప్రభావం ఎక్కువగా ఉండే అసెంబ్లీ నియోజకవర్గాల్లో గులాబీ పార్టీ అభ్యర్థులు ఎక్కడా గెలవలేదు. పార్లమెంటు ఎన్నికల్లోనూ దాదాపు ఇదే పరిస్థితి. గిరిజన ప్రాంతాల్లో బీఆర్ఎస్ పార్టీకి పెద్దగా మద్దతు లభించలేదు. రెండు విడతలుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్.. తండాలను గ్రామ పంచాయితీలుగా గుర్తించి గిరిజన వర్గాలకు చేరువయ్యామని భావించింది. కానీ, ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తితో లంబాడీ సామాజికవర్గంలో మెజార్టీ గిరిజనులు కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపారని ఫలితాలను విశ్లేషించిన బీఆర్ఎస్ పార్టీ అంచనాకు వచ్చింది.కొత్త ప్రభుత్వ ఏర్పడిన సరిగ్గా ఏడాదిలోపే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంలో గిరిజనుల భూసేకరణపై రగడ చోటు చేసుకోవడంతో దీన్ని తమకు అనుకూలంగా మలుచుకునేలా బీఆర్ఎస్ పావులు కదుపుతోంది. ఫార్మా కంపెనీ ఏర్పాటు కోసం భూసేకరణ చేయడాన్ని బీఆర్ఎస్ ముందు నుంచి తప్పు పడుతూ వస్తోంది. నగర శివారులో ముచ్చర్ల ప్రాంతంలో ఫార్మా సిటీ ఏర్పాటు చేసేందుకు తమ ప్రభుత్వం భూసేకరణ జరిపినా.. ప్రస్తుత కాంగ్రెస్ సర్కార్ ఫార్మా విలేజ్ ల పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా క్లస్టర్లను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకోవడం సమంజసం కాదంటోంది బీఆర్ఎస్.ఈ పరిస్థితుల్లో ముఖ్యమంత్రి రేవంత్ ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంలో భూసేకరణ అంశం తీవ్ర వివాదంగా మారింది. భూసేకరణ కోసం వెళ్లిన అధికారులపై దాడి జరిగింది. దీంతో రాష్ట్ర రాజకీయం ఇప్పుడీ అంశం చుట్టూ తిరుగుతోంది. ఈ ఘటన బీఆర్ఎస్ నేతల కుట్రలతోనే జరిగిందని కాంగ్రెస్ ఆరోపించగా.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరించడంతోనే ప్రజలు తిరుగుబాటు చేశారని బీఆర్ఎస్ నేతలు ఎదురుదాడికి దిగారు.కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని.. అధికారులపై దాడి ఘటనలో ప్రధాన సూత్రధారుడిగా గుర్తించిన పోలీసులు ఇప్పటికే రిమాండ్ చేశారు. ఇక, ఈ అంశాన్ని గులాబీ పార్టీ కూడా సీరియస్ గా తీసుకుంది. ఈ వ్యవహారంపై జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ కు ఫిర్యాదు చేస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇప్పటికే స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డిపై పోరాటం చేసేందుకు ఇదొక అస్త్రంగా గులాబీ పార్టీ భావిస్తోంది.

# మగాళ్లకు కూడా ఒక రోజు ఉందోచ్...

## -నేడు అంతర్జాతీయ పురుషుల దినోత్సవం




అంతర్జాతీయ పురుషుల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం నవంబరు 19 న అంతర్జాతీయా స్థాయిలో జరుపబడే ఉత్సవం. ఐక్యరాజ్య సమితి ఆమోదంతో ట్రినిడాడ్ అండ్ టొబాగోలో 1999లో తొలిసారిగా "అంతర్జాతీయ పురుషుల దినోత్సవం" జరిగింది. అప్పటి నుంచి నవంబర్ నవంబర్ 19న వేడుకలు జరుపుతున్నారు. అంతర్జాతీయంగా ఇండియా, ఉత్తర అమెరికా, ఆసియా, యూరప్, కరీబీయన్ దీవులు, ఆఫ్రికా సహా దాదాపు 60 దేశాల్లో ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు.మన దేశంలో ఈ ఉత్సవాన్ని సేవ్ ఇండియన్ ఫ్యామిలీ అధ్వర్యంలో దేశమంతా జరుపుకుంటున్నారు.ఈ అంతర్జాతీయ పురుషుల దినోత్సవం ప్రధాన ఉద్దేశ్యం మగవాళ్ళు, మగ పిల్లల అనారోగ్య సమస్యలపై దృష్టి సారించడం, లింగ వివక్ష లేని సమాజాన్ని సాధించటం, నానాటికీ తగ్గిపోతున్న మానవ విలువల్ని పెంచడం, స్త్రీ-పురుషుల మధ్య సానుకూల దృక్పథాన్ని పెంపొందించటం వంటివి ప్రధాన ఉద్దేశాలు.అప్పటికే అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపబడుతుండటం పితృ దినోత్సవం జరుపుబడుతున్ననూ, తండ్రికాని పురుషులకంటూ ఒక దినోత్సవం లేకపోవటం, ఈ దినోత్సవ ఆలోచనకు దారి తీశాయి.

# జంగాలపల్లిలో దెయ్యం భయం

వరంగల్, నవంబర్ 18, అది ప్రశాంతమైన గ్రామం. చుట్టూ పచ్చని చెట్లు, పంట పొలాలతో ఆహ్లాదకరంగా ఉంటుంది. ఏం జరిగిందో ఏమో.. అలాంటి గ్రామంలో కేవలం 2 నెలల్లోనే 20 మంది చనిపోయారు. దీంతో ఆ గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. చదువుతుంటే ఖలేజా సినిమాలోని పాలి గ్రామం గుర్తుకు వస్తోంది కదా. అటూ ఇటూగా అలాంటి సన్నివేశమే తెలంగాణలోనూ చోటు చేసుకుంటున్నది. తెలంగాణ రాష్ట్రంలోని ములుగు జిల్లాలోని జంగాలపల్లిలో ఇటీవల 20 మంది చనిపోయారు. వారి వయసు మొత్తం 30 నుంచి 50 సంవత్సరాల మధ్యలో ఉంటుంది. దసరా నుంచి ఇప్పటివరకు ఆ గ్రామంలో 20 మంది చనిపోయారు. ఉన్నట్టుండి అనారోగ్యానికి గురి కావడం ? ఆ తర్వాత ఎన్ని ఆసుపత్రులలో చూపించినా నయం కాకపోవడం.. ఆ తర్వాత వారు చనిపోవడం వంటి సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. దీంతో ఆ గ్రామస్తులు భయపడిపోతున్నారు. దయ్యం వల్లే ఇదంతా జరుగుతోందని వణికిపోతున్నారు. గ్రామంలో వరుసగా 20 మంది చనిపోవడంతో గ్రామ దేవతలకు శాంతి పూజలు చేస్తున్నారు. ఇటీవల ఓ వ్యక్తి వచ్చి గ్రామంలో బొడ్రాయి వాస్తుకు విరుద్ధంగా ఉందని.. గ్రామంలో ప్రతి ఒక్కరు పసుపు కుంకుమ బొడ్రాయి నాభి శిల వద్ద చల్లి.. బిందెడు చొప్పున నీరు ఆరబోయాలని సూచించారు . ఆయన చెప్పినట్టుగానే గ్రామస్తులు చేశారు. అయినప్పటికీ ఉపయోగం లేకుండా పోతోంది.తమను ఎవరూ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ములుగు జిల్లా జంగాలపల్లి గ్రామానికి దెయ్యం భయం పట్టుకుంది. దీంతో గ్రామస్తులు వణికిపోతున్నారు. జంగాలపల్లిలో వరుసగా మరణాలు సంభవిస్తున్నాయి. దీంతో గ్రామానికి కీడు సోక?ందని గ్రామస్తులు చెబుతున్నారు. కేవలం 2 నెలల కాలంలో 20 మంది వరకు మరణించారని అంటున్నారు. చనిపోయిన వారంతా దెయ్యానికి బలయ్యారు నమ్ముతున్నారు.గ్రామానికి కీడు సోకిందని.. కీడు నివారణకు గ్రామ దేవతలకు, బొడ్రాయికి పూజలు చేయాలని చర్చించుకుంటున్నారు. ఇక్కడే ఉంటే మరణం తప్పదని భావిస్తున్న కొంతమంది ఊరి నుంచి విడిచివెళు_న్నారు. ఇలా ఊరి విడిచి వెళ్తున్న వారిలో విద్యావంతులు కూడా ఉన్నారు. గ్రామం నుంచి ఎవరు ఆసుపత్రికి వెళ్లినా.. శవంగానే తిరిగి వస్తున్నారని ఆ ఊరి ప్రజలు చెబుతున్నారు.గతనెల రెండో వారం నుంచి ఇప్పటి వరకు గ్రామానికి చెందిన 20 మంది చనిపోయారని.. అక్కడి ప్రజలు చెబుతున్నారు. అందరూ జ్వరం బారిన పడి ప్రాణాలు వదిలేశారని అంటున్నారు.నాలుగైదు రోజులకు ఒకరు గ్రామంలో మృతి చెందుతున్నారని, ఏ క్షణంలో ఎవరి మరణ వార్త వినాల్సి వస్తుందోనని ఆందోళనకు గురవుతున్నారు.ఇంత జరుగుతున్నా తమ గ్రామానికి ఎవరూ రావడం లేదని ప్రజలు చెబుతున్నారు. 20 మంది చనిపోయినా మంత్రి సీతక్క ఇప్పటివరకు రాలేదని అంటున్నారు. అటు అధికారులు కూడా ఈ గ్రామంవైపు కన్నెత్తి చూడటం లేదని చెబుతున్నారు. జ్వరాలకు కారణం ఏంటనే దానిపై ఎవరూ దృష్టిపెట్టడం లేదని.. అందుకే ఊరి విడిచి వెళ్లిపోతున్నట్టు చెబుతున్నారు.గ్రామంలో హెల్త్ క్యాంపు పెట్టి.. రక్త నమూనాలు సేకరించి జ్వరాలకు కారణం ఏంటో చెప్పాలని ములుగు జిల్లా ప్రజలు కోరుతున్నారు. లేకపోతే మూఢ నమ్మకాలతో జంగాలపల్లి గ్రామం ఖాళీ అయ్యే ప్రమాదం ఉందని అంటున్నారు. ప్రజల్లో ఉన్న మూఢనమ్మకాలను తొలగించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేస్తున్నారు.

# జిల్లాల పర్యటనలకు సీఎం ప్లాన్

కరీంనగర్ నవంబర్ 18,తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనపై సీఎం రేవంత్ రెడ్డి జిల్లాల పర్యటనకు సిద్ధమయ్యారు. ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించనున్నారు . ఈనెల 19 నుంచి వచ్చే నెల 9వ తారీఖు వరకు పలు జిల్లాల్లో పర్యటించేలా షెడ్యూల్ ఖరారు చేశారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి డిసెంబర్ 7 వరకు ఏడాది పూర్తవుతున్న సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి జిల్లాల పర్యటనకు శ్రీకారం చుడుతున్నారు. మంత్రివర్గ సభ్యులతో పాటు సీఎం ఉన్నతాధికారులతో కలిసి పర్యటించాలని నిర్ణయించారు. 19న వరంగల్ నుంచి ప్రారంభమయ్యే సీఎం జిల్లాల టూర్ డిసెంబర్ 9 వరకు సాగనుంది. 19న వరంగల్ లో మహిళ సదస్సు పేరుతో సీఎంతోపాటు మంత్రులందరు పర్యటిస్తారు. ఆ మరుసటి రోజు 20న రాజన్న సిరిసిల్ల జిల్లాలో సీఎం పర్యటిస్తారు. సిరిసిల్లలో ఎస్పీ కార్యాలయం ప్రారంభించడంతో వేములవాడ రాజన్నను దర్శించుకుని ఆలయ అభివృద్ధి తోపాటు రోడ్డు వెడల్పు పనులకు శంకుస్థాపన చేస్తారు. సిరిసిల్ల నేత కార్మికులకు బాసటగా నిలిచేలా 50 కోట్లతో యార్న్ డిపోకు భూమిపూజ చేయనున్నారు. రాజన్న జాతర గ్రౌండ్ లో భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఏర్పాట్లను రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరిశీలించి అధికారులతో సమీక్షించారు.జిల్లాల పర్యటనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి ఈనెల 25న కరీంనగర్ లో పర్యటించి యువజన సదస్సులో పాల్గొననున్నారు. అందుకు అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. కరీంనగర్ ఎస్ ఆర్ ఆర్ డిగ్రీ కళాశాల లేదా అంబేద్కర్ స్టేడియంలో యువజన సదస్సు నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే రెండు ప్రదేశాలను జిల్లా కలెక్టర్ ప్రమేలా సత్పతి జిల్లా అధికారులతో కలిసి పరిశీలించి ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. రెండు మూడు రోజుల్లో సభా స్థలం ఖరారు కానుంది.ఈనెలాఖరున మహబూబ్ నగర్ లో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రైతు సదస్సు నిర్వహించనున్నారు. ఆ తర్వాత డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో హైదరాబాద్ కేంద్రంగా కార్నివాల్ గా మూడు రోజుల పాటు రాష్ట్ర స్థాయి ఉత్సవాలు నిర్వహిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. రాజన్న సిరిసిల్ల, వరంగల్ జిల్లాల అధికారులతో సీఎం టూర్ ఏర్పాట్లపై మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షించి సభా ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చేసిన కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించేందుకు సిఎం రేవంత్ రెడ్డి జిల్లాల పర్యటనతో పాటు రాష్ట్ర స్థాయి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. కాంగ్రెస్ చేపట్టిన పథకాలు, ప్రజలకు చేసిన మేలు, సాధించిన విజయాలు, ప్రజలకు పంచిన నిధులు ఇలా ప్రతి అంశంపై ఈ సభలో మాట్లాడతారు. విజయోత్సవ సభల్లోనే కొన్ని పథకాలను కూడా ప్రభుత్వం ప్రారంభించబోతోందని తెలుస్తోంది. హన్మకొండ వేదికగా జరిగే సభలో 22 జిల్లాల ఇందిరా మహిళా శక్తి భవనాలకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేస్తారు. అభివృద్ధి సంక్షేమాన్ని సమానంగా నడిపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అందరి ప్రశంసలు అందుకుంటుందన్నారు అటవీశాఖ మంత్రి కొండా సురేఖ. 19న జరిగే మీటింగ్‌కు భారీగా జనం తరలి రావాలని పిలుపునిచ్చారు. ఇందిరమ్మ రాజ్య స్థాపనకు రేవంత్ రెడ్డి కీలక నిర్ణయాలు తీసుకుంటురన్నారని దానికి మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు. వరంగల్ డిక్లరేషన్‌లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ప్రభుత్వం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు దిశగా వెళ్తోందని అన్నారు. ముఖ్యంగా మహిళలపై ప్రత్యేకంగా ఫోకస్ చేసినట్టు వెల్లడించారు. అందుకే ఇందిరమ్మ జయంతి రోజున వరంగల్‌లో సభ పెడుతున్నామని తెలిపారు.

# నేడు ఇందిరా గాంధీ జయంతి ...



భారత దేశ ప్రథమ ప్రధాన మంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ, కమలా దేవి దంపతులకు స్వర్గీయ ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ (ఇందిరా ప్రియ దర్శిని) 1917, నవంబర్ 19న అలహాబాద్ లో జన్మించారు. ఉన్నత విద్య పూర్తి చేసిన పిమ్మట భారత స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారు. 1942 మార్చి 26న ఫిరోజ్ ఖాన్ తో హిందూ వివాహ సాంప్రదాయ పద్ధతిలో వివాహం జరిగినది. 1942 సెప్టెంబర్ లో జరిగిన భారత క్విట్ ఇండియా ఉద్యమం లో పాల్గొని ఆంగ్లేయులచే బంధింపబడి 1943 ఏప్రిల్ వరకు కారాగార శిక్షను అనుభవించారు. ఇందిరా గాంధీ కి ఇద్దరు కుమారులు ; రాజీవ్, సంజయ్. తండ్రి తో పాటు చురుకుగా రాజకీయాలలో పాల్గొన్నారు. లాల్ బహదూర్ శాస్త్రి మంత్రి వర్గంలో కీలక పదవులు చేపట్టారు. లాల్ బహదూర్ శాస్త్రి మరణానంతరం భారత దేశానికి ప్రధాన మంత్రి అయ్యారు. 1967 లో తొలి సారిగా రాయబెరేలి లోక్ సభా స్థానం నుంచి గెలుపొందారు. 1966 నుండి 1977 మార్చిలో లోకసభ కు జరిగిన సాధారణ ఎన్నికల వరకు ప్రధాన మంత్రిగా వ్యవహరించారు. 21 నెలల పాటు అనగా

1975 జూన్ 25 నుండి 1977 మార్చి 21 వరకు భారత దేశం లో అత్యవసర పరిస్థితిని విధింప చేసారు. తన ఉనికిని, పదవిని కాపాడుకోవటం కోసమే ఎమర్జెన్సీని విధింప చేసారని, ఆ కారణం చేతనే దేశం లో

దౌర్జన్యం, హింస చెలరేగాయని అప్పటి ప్రతి పక్షాలు, రాజకీయ విశ్లేషకులు భావించారు. అత్యవసర పరిస్థితిని విధించుట వలననే దేశం లో వ్యతిరేకత వచ్చి 1977 మార్చి నెలాఖరులో లోక్ సభకు జరిగిన ఎన్నికలలో

ఇందిరా గాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ అపజయం పాలయింది. 1977 మార్చిలో లోక్ సభ కు జరిగిన ఎన్నికలలో జనతా పార్టీ కూటమి విజయం సాధించింది. అత్యవసర పరిస్థితి ప్రభావం దక్షిణ భారత దేశంలో లేక పోవుట వలన

కాంగ్రెస్ పార్టీ దక్షిణాన కొంత వరకు స్థానాలను దక్కించుకున్నది. ఆంధ్ర ప్రదేశ్ లో 42 లోక్ సభ స్థానాలకు నంద్యాల మినహా 41 స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలుచుకున్నది. 1977 ఏప్రిల్ లో ఏర్పడిన జనతా పార్టీ ప్రభుత్వం ఇందిరా గాంధీని చెరశాల లో బంధించింది. జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పడిన రెండున్నర సంవత్సరాలకే అవిశ్వాసానికి గురి అయి లోక్ సభ రద్దు అయింది.

1980లో లోక్ సభకు జరిగిన మధ్యంతర ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి ఇందిరా గాంధీ మరల ప్రధాన మంత్రి పదవిని చేపట్టారు. 1984 జూన్ 1న అమృతసర్ స్వర్ణ దేవాలయంలో ఆపరేషన్ బ్లూ స్టార్ అనే సైనిక చర్య ను జరిపించారు. 1984 అక్టోబర్ 31న, ఇందిరా గాంధీ; ఆమె అంగ రక్షకుల చే ఘోరంగా హత్య చేయ బడ్డారు. అనేక బ్యాంకులను జాతీయకరణ చేసి, ఎన్నో ప్రభుత్వరంగ సంస్థలను ఏర్పాటు చేసి, రక్షించి భారత మిశ్రమ ఆర్థిక వ్యవస్థను కాపాడటంలో ఇందిరా గాంధీ సఫలీకృతురాలు అయినారు. 20 సూత్రాల పథకం అమలు చేసి సమ సమాజ స్థాపన చేయాలని,

మత, వర్ణ సామరస్యం కొనసాగుట కోసమని ఇందిరా గాంధీ ఎంతో తాపత్రయ పడేవారు.

జోహార్ ఇందిరా గాంధీ.

# సినిమా



## కీర్తి సురేష్ పెళ్లి.. నిజమేనా?



ట్రెడిషనల్ హీరోయిన్ అనే ముద్ర నుంచి గ్లామర్ క్వీన్ ఇమేజ్ వైపు శరవేగంగా అడుగులేస్తున్న కథానాయిక కీర్తి సురేష్. దక్షిణాదిన అగ్రశ్రేణి హీరోయిన్లలో ఒకరైన కీర్తి సురేష్ వ్యక్తిగత జీవితం గురించి తరచూ చర్చ జరుగుతుంటుంది. ఆమె ప్రేమ.. పెళ్లి గురించి గతంలో పలుమార్లు వార్తలు వచ్చాయి.ఒక కమెడియన్‌తో ప్రేమ అని.. ఒక సంగీత దర్శకుడిని పెళ్లి చేసుకోబోతందని.. అలాగే ఒక బిజినెస్‌మ్యాన్‌తో ఆమెకు నిశ్చితార్థం జరగబోతందని.. ఇలా వేర్వేరు సందర్భాల్లో రూమర్లు వచ్చాయి. కానీ అవేవీ నిజం కాదని తేలింది.చివరగా వచ్చిన పెళ్లి రూమర్ తర్వాత కొంచెం గ్యాప్ వచ్చింది. కానీ ఇప్పుడు మళ్లీ కీర్తి పెళ్లి గురించి జోరుగా ఊహాగానాలు వస్తున్నాయి. ఈసారి పెళ్లి డేట్ కూడా ఫిక్సయిపోయిందని అంటున్నారు. డిసెంబరులో కీర్తి సురేష్ పెళ్లికూతురు కాబోతోందని నేషనల్ మీడియాలో వార్తలు వస్తుండడం విశేషం. కీర్తి తన తల్లిదండ్రులు కుదిర్చిన సంబంధమే చేసుకోబోతందని.. వరుడు వారి బంధువే అని అంటున్నారు. డిసెంబరులో గోవా వేదికగా వీరి పెళ్లి జరగబోతోందట. గతంలో తన ప్రేమ, పెళ్లి గురించి వార్తలు వచ్చినపుడల్లా.. వాటిని ఖండిస్తూ తాను తల్లిదండ్రులు చూసిన సంబంధమే చేసుకుంటానని చెప్పేది కీర్తి. ఆమె తల్లి మేనక ఒకప్పటి నటి కాగా, తండ్రి సురేష్ నిర్మాత. మేనక.. మెగాస్టార్ చిరంజీవికి జోడీగా 'పున్నమినాగు' సినిమాలో నటించడం విశేషం. తల్లి వారసత్వాన్ని కొనసాగిస్తూ హీరోయిన్‌గా కెరీర్‌ను ఆరంభించిన కీర్తికి మొదట్లో పెద్దగా గుర్తింపు రాలేదు. బబ్లీ హీరోయిన్ లాగే చూసేవాళ్లు ప్రేక్షకులు. కానీ 'మహానటి'తో ఆమె రాత మారిపోయింది.

## రాజమౌళి-సెంథిల్.. ఏం జరిగింది?



దర్శక ధీరుడు రాజమౌళి మొదటి నుంచి ఒక సెట్ ఆఫ్ టెక్నీషియన్లతో పని చేస్తూ వచ్చాడు. ఆయన సినిమాలకు ఇప్పటిదాకా కీరవాణి తప్ప మరో సంగీత దర్శకుడు పని చేయలేదు.సినిమాటోగ్రఫీ విషయంలో సెంథిల్ కుమార్ ఎక్కువ చిత్రాలు చేశాడు రాజమౌళికి. ముఖ్యంగా 'మగధీర' లాంటి భారీ చిత్రానికి పని చేశాక.. తనతో బాగా సింక్ అయిన వరుసగా ఆ తర్వాత తీసిన చిత్రాలన్నింటికీ సెంథిల్‌నే ఛాయాగ్రాహకుడిగా పెట్టుకున్నాడు.రాజమౌళి కోరుకున్న భారీతనాన్ని తీసుకురావాలన్నా, విజువల్స్ అద్భుతంగా అందించాలన్నా సెంథిల్‌కే సాధ్యం అన్న అభిప్రాయం ఉండేది. కానీ 'ఆర్ఆర్ఆర్' తర్వాత వీళ్లిద్దరూ విడిపోయారు. జక్కన్న కొత్త చిత్రానికి పీఎస్ వినోద్ ఛాయాగ్రాహకుడిగా ఎంపికయ్యారు. సెంథిల్ దర్శకత్వం చేయాలనుకుంటున్నాడని.. అందుకే బ్రేక్ తీసుకున్నాడని వార్తలు వచ్చాయి. ఐతే సెంథిల్ రాజమౌళికి దూరమైన రెండేళ్లు దాటింది. కానీ తన డైరక్టోరియల్ మూవీ గురించి ఎలాంటి అప్‌డేట్ బయటికి రాలేదు. అతను నిఖిల్ మూవీ 'స్వయంభు'కు పని చేస్తున్నాడు. దీంతో సెంథిల్ కావాలని బ్రేక్ తీసుకోవడం కాదు. రాజమౌళే అతణ్ని వద్దనుకున్నాడేమో అన్న సందేహాలు కలుగుతున్నాయి. రాజమౌళి-మహేష్ సినిమాకు పని చేయకపోవడం, జక్కన్నతో సంబంధాల గురించి సెంథిల్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. "నేను ప్రస్తుతం స్వయంభు సినిమాకు పని చేస్తున్నా. నేను పెద్ద, చిన్న సినిమాలు అని చూడను. మంచి అవకాశం వస్తే ఏ సినిమాకైనా పని చేస్తా. మహేష్-రాజమౌళి సినిమాకు నేను పని చేయడం లేదు. తన సినిమాలోకి ఎవరిని తీసుకోవాలన్నది పూర్తిగా దర్శకుడి నిర్ణయం. మా మధ్య సంబంధాలు దెబ్బ తిన్నాయనడం వాస్తవం కాదు.

## ఏం ప్లాన్ చేశావ్ సుక్కు?

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుష్ప 2 ట్రైలర్ విడుదలైన తర్వాత ప్రేక్షకుల్లో ఆసక్తి మరింత పెరిగింది. సుకుమార్ ఏదో గట్టిగానే ప్లాన్ చేసినట్లు ఉన్నాడనిపిస్తోంది. ట్రైలర్‌లో సస్పెన్స్, యాక్షన్ తారాస్థాయిలో ఉండటమే కాకుండా, కొత్త పాత్రల పరిచయంతో ఆసక్తి రేపుతోంది. అందులో ముఖ్యంగా అరగుండు గెటప్‌తో కనిపించిన తారక్ పొన్నప్ప సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా నిలిచాడు.కేవలం కొన్ని సెకన్ల పాటు కనిపించిన తారక్ పొన్నప్ప లుక్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మెడలో చెప్పుల దండ, ఇంటెన్స్ లుక్‌తో తారక్ పాత్ర సినిమాకు కొత్త మలుపు ఇవ్వబోతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కన్నడ సినిమాలతో గుర్తింపు తెచ్చుకున్న తారక్, దేవరలో (భైరా కొడుకు) తన నెగిటివ్ రోల్ ద్వారా టాలీవుడ్‌లో మంచి గుర్తింపు పొందాడు. ఇక పుష్ప 2 ట్రైలర్ ద్వారా ఈ పాత్రకు సుకుమార్ ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇకపోతే తారక్ పొన్నప్ప ఆ పాత్రపై ఆయన ఇటీవల ఇచ్చిన ఇంటర్వ్యూ ఆసక్తికరంగా మారింది. పుష్ప 2లో తన పాత్ర పాజిటివ్, అలాగే నెగిటివ్ షేడ్స్ కలిగినదిగా ఉంటుందని, అల్లు అర్జున్ పాత్రకు కీలక మలుపు తెచ్చే పాత్రగా ఉంటుందని వెల్లడించడం సినిమాపై మరింత క్యూరియాసిటీ పెంచింది. ఆయన లుక్, మాటలే కాదు, నటన కూడా అభిమానులను విశేషంగా ఆకట్టుకునేలా ఉంటుందని ట్రైలర్ చూసిన వారు



## ధనుష్ కోసం నయన్ ఫ్రీ సాంగ్



రెండు రోజులుగా సౌత్ ఇండియన్ ఫిలిం సర్కిల్స్‌లో ధనుష్-నయనతార గొడవ గురించే చర్చలన్నీ నడుస్తున్నాయి. తన పెళ్లి, వ్యక్తిగత జీవితం మీద నెట్ ఫ్లిక్స్ రూపొందించిన డాక్యుమెంటరీ 'బియాండ్ ద ఫేరీ టెయిల్' కోసం తన భర్త దర్శకత్వంలో తాను నటించిన 'నానుం రౌడీ దా' నుంచి విజువల్స్ తీసుకోవడానికి ఆ చిత్ర నిర్మాత అయిన ధనుష్ అంగీకరించకపోవడం.. మూడు సెకన్ల ఓ విజువల్ వాడుకున్నందుకు పది కోట్ల నష్టపరిహారం ఇవ్వాలని లీగల్ నోటీసులు ఇవ్వడంపై తీవ్ర ఆగ్రహంతో నయనతార పెట్టిన ఇన్‌స్టా పోస్టు వైరల్ అయింది. ఈ వివాదంలో ఒక్కొక్కరు ఒక్కొక్కరి వైపు మాట్లాడుతున్నారు. తాను నటించిన సినిమా నుంచి ఓ విజువల్ వాడుకునే హక్కు నయనతారకు లేదా, ధనుష్ ఇంత కమర్షియలా అని కొందరు ప్రశ్నిస్తుంటే.. నయన్ చేస్తోంది ఛారిటీ కాదు కదా, నిర్మాతగా ధనుష్‌కు తన సినిమాపై హక్కులుంటాయి కదా అని ఇంకో వర్గం వాదిస్తోంది. ధనుష్ అభిమానులు నిన్నట్నుంచి నయన్ మీద తీవ్ర స్థాయిలో దాడి చేస్తున్నారు. నయన్-విఘ్నేష్ శివన్ కలిసి 'నానుం రౌడీ దా' బడ్జెట్ అయిన కాడికి పెంచేశారని.. సినిమా హిట్టయినా ధనుష్‌కు నష్టం రావడంతో అతను ఇబ్బంది పడ్డాడని, ఇప్పుడు కోట్లు తెచ్చి పెడుతున్న డాక్యుమెంటరీ కోసం మళ్లీ ఆ విజువల్స్ కావాలా అని ఆమెను ప్రశ్నిస్తున్నారు. నయనతార సినిమా ప్రమోషన్లకు రాకపోవడాన్ని గుర్తు చేసి తనను తిడుతున్నారు. ఐతే నయన్ ఫ్యాన్స్ కూడా ఈ విషయంలో ఎదురుదాడి చేస్తున్నారు. ధనుష్ కోసం నయన్ చేసిన సాయాన్ని గుర్తు చేస్తున్నారు.


## జైలు వరకు వెళ్లిన కస్తూరి కేసు



తెలుగువారిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో నటి కస్తూరి అరెస్ట్ తమిళనాడు, తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారింది. ఇటీవల చెన్నై పోలీసులు ఆమెను హైదరాబాద్‌లో అదుపులోకి తీసుకొని, కోర్టు ఆదేశాల మేరకు ఈ నెల 29 వరకు రిమాండ్ విధించారు. దీంతో కస్తూరిని చెన్నై పుళల్ సెంట్రల్ జైలుకు తరలించారు. "హిందూ మక్కల్ కచ్చి" సమావేశంలో ఆమె చేసిన వ్యాఖ్యలతో ఈ కేసు గొడవ ప్రారంభమైంది. ఈ సమావేశంలో ద్రవిడ పార్టీలను విమర్శిస్తూ, తెలుగువారిపై అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. 300 ఏళ్ల కిందట రాజుగారి అంతఃపుర మహిళలకు సేవ చేసేందుకు వచ్చిన తెలుగు వారు ఇప్పుడు.. తామే తమిళ వాళ్లమని చెప్పుకుంటున్నారంటూ కస్తూరి వ్యాఖ్యానించారు. దీంతో ఆమె చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి. దీంతో తెలుగు ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. ఈ వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలని కస్తూరి ప్రయత్నించినప్పటికీ, అది పెద్దగా ఫలితం ఇవ్వలేదు. తాను తెలుగువారిని అవమానించలేదని, ద్రవిడ పార్టీల బ్రాహ్మణ వ్యతిరేకతను మాత్రమే ప్రశ్నించానని ఆమె స్పష్టం చేసింది. అయితే, ఈ వివరణ ప్రజలను శాంతింపజేయలేకపోయింది. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో చెన్నై పోలీసులు కేసు నమోదు చేసి, ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి ఆమెను హైదరాబాద్‌లో అదుపులోకి తీసుకున్నారు. కస్తూరి ముందస్తు బెయిల్ కోసం మద్రాస్ హైకోర్టును ఆశ్రయించగా, ఆ పిటిషన్ తిరస్కరించబడింది. ఈ పరిణామంతో ఆమెను అరెస్టు చేసి, కోర్టులో హాజరు పరచారు.

## పాట్నా వేడుక అదిరిపోయే బ్లాక్ బస్టర్

నిన్న జరిగిన పుష్ప 2 ప్రీ రిలీజ్ ఈవెంట్ ఒకవేళ హైదరాబాద్ అయ్యుంటే ఎలా ఉండేదో కానీ పాట్నాలో వచ్చిన స్పందన చూసి నేషనల్ మీడియా సైతం షాక్ తింది. నాలుగు వందలకు పైగా పోలీస్ ప్లస్ ప్రైవేట్ సెక్యూరిటీ ఫోర్స్ ఉన్నప్పటికీ రద్దీ నియంత్రించడానికి చుక్కలు కనిపించాయంటే బీహార్ జనాలు పుష్పని ఎంతగా స్వంతం చేసుకున్నారో అర్థం చేసుకోవచ్చు.పాతిక వేల జనాలని ఆశిస్తే రెండు లక్షలకు పైగా రావడం నిర్వాహకులు ఊహించలేదు. పాసులు బ్లాక్ లో అమ్మారంటేనే పీక్స్ క్రేజని వేరే చెప్పాలా. కనివిని ఎరుగని జన సందోహం చూసి స్థానిక రాజకీయ వర్గాలు ఆశ్చర్యం వ్యక్తం చేశాయి. కొద్దిరోజుల క్రితం గేమ్ ఛేంజర్ ఈవెంట్ లక్నోలో చేసినప్పుడు కొత్త ఐడియా అనుకున్నారు. కానీ చేసిన ప్రాంగణం చిన్నది కావడం వల్ల జనంతో నిండిపోయినా సరే పదే పదే మాట్లాడుకునే స్థాయిలో కనిపించలేదు. కానీ పుష్ప 2కి అలా కాదు. విపరీతమైన పబ్లిక్, ఎక్కడ చూసినా ఇసుక వేసినా రాలనంత జనం. ఆన్ లైన్ స్ట్రీమింగ్ లోనూ మూడు లక్షలకు కొంచెం అటుఇటుగా లైవ్ లో చూశారు. తెలుగు రాష్ట్రాల అభిమానులు న్యూస్ ఛానల్స్ ని ఎంచుకున్నారు. మొత్తానికి పుష్ప 2 మానియా చూస్తుంటే ర్యాంపేజ్ అనే మాట చిన్నది అనిపిస్తోంది. కథ ఇక్కడితో అయిపోలేదు. ఇప్పుడు మొదలైంది. ఇంకో ఆరు ఈవెంట్లను పుష్ప 2 కోసం ప్లాన్ చేసుకున్నారు. అవి ఖచ్చితంగా పాట్నాను తలపించే స్థాయిలో జరగాలి. ట్రైలర్ చూశాక పెరిగిన హైప్ గమనిస్తే అదేం కష్టం కాదనిపిస్తోంది.





# క్రీడలు



## టీమిండియా మాజీ కెప్టెన్ కీలక వ్యాఖ్యలు!



గత మూడేళ్లుగా టెస్టు క్రికెట్‌లో టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ప్రదర్శన అంతంత మాత్రంగానే ఉంది. అడపదడపా ఇన్నింగ్స్‌లు తప్పితే పెద్దగా మెరుపులు ఏమీ లేవు. ఈ ఏడాదిలో ఆడిన 12 టెస్టుల్లో 250 పరుగులు మాత్రమే చేశాడు. ఇటీవల న్యూజిలాండ్ సిరీస్‌లో దారుణంగా విఫలమయ్యాడు. ముఖ్యంగా స్పిన్నర్లను ఎదుర్కోవడంలో తీవ్రంగా ఇబ్బందిపడ్డాడు. విరాట్ పేలవ ప్రదర్శనపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈనేపథ్యంలో టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ అతడికి మద్దతుగా నిలిచారు. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ 2024-25లో తిరిగి ఫామ్‌లోకి వస్తాడని ఆశాభావం వ్యక్తం చేశారు. కింగ్ తన కెరీర్‌లో ఆస్ట్రేలియా గడ్డపై ఆడే చివరి టెస్టు సిరీస్ కూడా ఇదే అయ్యే అవకాశం ఉందని దాదా అభిప్రాయపడ్డారు. ఓ క్రీడా ఛానల్‌తో సౌరవ్ గంగూలీ మాట్లాడుతూ%ఌ% 'విరాట్ కోహ్లీ ఒక ఛాంపియన్ ఆటగాడు. అతని వన్డే గణాంకాలు ఇప్పటికీ మెరుగ్గా ఉన్నాయి. గతంలో విరాట్ ఆస్ట్రేలియా గడ్డపై టెస్టు క్రికెట్‌లో మంచి విజయాలు సాధించాడు. 2014లో నాలుగు సెంచరీలు చేశాడు. 2018లో ఒక సెంచరీ బాదాడు. ఆస్ట్రేలియాలో అతని రికార్డులు బాగున్నాయి. ఆస్ట్రేలియాలో 6 టెస్టు సెంచరీలు చేశాడు. ఇది మాములు విషయం కాదు. 28, 29, 30 సంవత్సరాల వయస్సులో గేమ్ భిన్నంగా ఉంటుంది. 36, 37 సంవత్సరాల వయస్సులో మరోలా ఉంటుంది. ఆసీస్ గడ్డపై ఎలా ఆడాలో కోహ్లీకి తెలుసు' అని చెప్పారు. 'బోర్డర్-గవాస్కర్ ట్రోఫీని విరాట్ కోహ్లీ సీరియస్‌గా తీసుకుంటాడు. విరాట్ రాణిస్తాడు. ఇందులో ఎటువంటి సందేహం లేదు. ఆస్ట్రేలియాలో వికెట్ వేగంగా ఉంటుంది. పిచ్‌పై పేస్, బౌన్స్ ఉంటుంది. కూకబుర్రా బంతితో సీమ్ కూడా ఉంటుంది.

## బుమ్రాకు అంత సీన్ లేదు..
## ఆయన బౌలింగ్‌లో అంత పసలేదు



జస్ప్రీత్ బుమ్రా ప్రపంచంలోని అత్యుత్తమ బౌలర్లలో ఒకడిగా పేరుగాంచాడు. అత్యుత్తమ బ్యాట్స్‌మెన్ కూడా అతని ముందు ఎక్కువ సమయం ఆడలేడు. అయితే 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌కు ముందు బుమ్రా గురించి టెన్షన్ పడని ఓ ఆస్ట్రేలియా బ్యాట్స్‌మెన్ కూడా ఉన్నాడని మీకు తెలుసా? ఇప్పటి వరకు బుమ్రా స్వింగ్ బౌలింగ్‌ను సులువుగా ఎదుర్కొవడంతో.. టీమిండియాకు ప్రమాదకరంగా మారే ఛాన్స్ ఉందని అంతా భావిస్తున్నారు. అత్యంత ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే.. బుమ్రా ఇప్పటి వరకు టెస్టుల్లో ఈ ఆటగాడిని ఔట్ చేయలేకపోయాడు. ఇక్కడ మనం ఆస్ట్రేలియా ఓపెనర్ ఉస్మాన్ ఖవాజా గురించి మాట్లాడుతున్నాం. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ ప్రారంభానికి ముందు, బుమ్రాను ఆడటం చాలా సులభం అంటూ షాకిచ్చాడు. భారత్-ఆస్ట్రేలియా మధ్య ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ప్రారంభానికి ఇప్పుడు కౌంటింగ్ రోజులు మిగిలి ఉన్నాయి. నవంబర్ 22 నుంచి తొలి మ్యాచ్ జరగనుంది. దీంతో బ్యాట్, బ్యాట్‌ల మధ్య యుద్ధం ప్రారంభం కానుంది. పెర్త్‌లోని ఫాస్ట్ పిచ్‌పై ఇరు జట్ల బ్యాట్స్‌మెన్స్, బౌలర్లకు అసలైన టెస్ట్ జరగనుంది. అయితే, దీనికి ముందు ఆస్ట్రేలియా ఓపెనర్ ఉస్మాన్ ఖవాజా ఆశ్చర్యకరమైన ప్రకటన చేశాడు. జస్ప్రీత్ బుమ్రా బౌలింగ్‌ను ప్రారంభంలో కొంచెం కష్టమైనప్పటికీ, కాసేపు క్రీజులో నిలిచిన తర్వాత బ్యాట్స్‌మెన్స్ సమర్ధంగా ఎదుర్కొంటారని తెలిపాడు. బుమ్రాను ఆడటంలో ఎటువంటి సమస్య ఎదుర్కోలేదంటూ ఖవాజా చెప్పుకొచ్చాడు. గణాంకాలు కూడా ఇందుకు నిదర్శనంగా మారాయి.


## టీమిండియా మెనేజ్‌మెంట్ పట్టించుకోకపోవడంతో సంచలన నిర్ణయం



నవంబర్ 22వ తేదీ దగ్గర పడుతుండడంతో ఆస్ట్రేలియాలో టీమిండియా సన్నాహాలు కూడా ఊపందుకున్నాయి. ఐదు టెస్టుల సిరీస్ కోసం ఆస్ట్రేలియాలో పర్యటించిన టీమ్ ఇండియా గత 6 రోజులుగా పెర్త్‌లో ఉంది. అక్కడ భారత్-ఆస్ట్రేలియా మధ్య బోర్డర్-గ్లాస్కర్ ట్రోఫీలో మొదటి మ్యాచ్ జరగనుంది. ఇక్కడ పెర్త్‌లో, టీమ్ ఇండియా ప్రత్యేక ప్రాక్టీస్ చేస్తోంది. నిన్నటికే ఈ ప్రాక్టిస్ సేషన్ చివరి రోజు.నవంబర్ 10, 11 తేదీల్లో టీమిండియా వేర్వేరు బ్యాచ్‌లుగా పెర్త్‌కు చేరుకుంది. విరాట్ కోహ్లీ, రిషబ్ పంత్, జస్ప్రీత్ బుమ్రా వంటి ఆటగాళ్లు వేర్వేరు సమయాల్లో ఒంటరిగా పెర్త్‌కు చేరుకున్నారు, అయితే కెఎల్ రాహుల్, ధృవ్ జురెల్ వంటి ఆటగాళ్ళు అప్పటికే ఆస్ట్రేలియాలో భారతదేశం ఎతో ఉన్నారు. పెర్త్ చేరుకున్న టీమ్ ఇండియా మంగళవారం నుంచే ప్రాక్టీస్ ప్రారంభించింది. భారత జట్టు ఇక్కడి వాకా స్టేడియం నెట్స్‌లో ప్రాక్టీస్ చేసింది. ఆ తర్వాత టీమ్ ఇండియా స్పెషల్ ప్రాక్టీస్ మ్యాచ్ నవంబర్ 15 నుంచి వాకా గ్రౌండ్‌లో జరిగింది. ఈ సిరీస్ కోసం భారత జట్టు ఇంతకుముందు ఇండియా ఎతో ఇంటర్-స్క్వాడ్ వార్మప్ మ్యాచ్‌ను షెడ్యూల్ చేసింది. అయితే అది తరువాత రద్దు చేయబడింది. బదులుగా, టీమ్ ఇండియా మ్యాచ్ అనుకరణను ప్రాక్టీస్ చేస్తోంది. అంటే టెస్టు మ్యాచ్ లాంటి పరిస్థితిని కల్పించి.. అందులో టీమ్ ఇండియా ఓ వైపు, ఇండియా ఎ మరో వైపు అనే పరిస్థితిని కల్పించి ప్రాక్టీస్ చేస్తున్నారు. ఈ సిమ్యులేషన్‌లో టీమిండియా స్టార్ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ, యశస్వి జైస్వాల్, రిషబ్ పంత్, శుభ్‌మన్ గిల్‌లు తొలిరోజు ఘోరంగా విఫలమయ్యారు. అందరూ కొన్ని మంచి షాట్‌లు కొట్టారు. అయితే వాకా ఫాస్ట్ పిచ్‌తో దాదాపు అందరూ ఇబ్బంది పడ్డారు. అది చాలా బౌన్స్‌ను కలిగి ఉంటుంది. వాస్తవానికి నవంబర్ 22 నుంచి టెస్టు మ్యాచ్ ప్రారంభం కానున్న పెర్త్ స్టేడియం (ఆప్టస్ స్టేడియం)లో టీమ్ ఇండియా నవంబర్ 19 మంగళవారం నుంచి నెట్ సెషన్‌ను ప్రారంభించనుంది. నవంబర్ 19 నుంచి 21 వరకు టీమ్ ఇండియా ప్రాక్టీస్ చేసి, ఆపై 22న బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ పోటీలు ప్రారంభం కానున్నాయి.

## తొలి టెస్టులో ఆరంగ్రేటం చేయనున్న యువ ఆల్ రౌండర్..!

నవంబర్ 22న ప్రారంభమయ్యే బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ తొలి టెస్టులో భాగంగా కొన్ని కీలక మార్పులు చోటుచేసుకోనున్నాయి. రోహిత్ శర్మ వ్యక్తిగత కారణాల వల్ల మొదటి మ్యాచ్‌కి అందుబాటులో లేకపోవడంతో, జస్ప్రీత్ బుమ్రా కెప్టెన్‌గా వ్యవహరించనున్నట్టు ఒక నివేదిక పేర్కొంది.రోహిత్ కి కొడుకు పుట్టడంతో తన కుటుంబంతో ఎక్కువ సమయం గడపడానికి బీసీసీఐ అనుమతితో మొదటి టెస్ట్‌కు దూరంగా ఉంటున్నారు. అడిలైడ్‌లో జరిగే రెండో పింక్ బాల్ టెస్టు కోసం రోహిత్ జట్టులో చేరతారని భావిస్తున్నారు. దీంతో వైస్ కెప్టెన్, ప్రస్తుతం జట్టులో అత్యంత అనుభవజ్ఞుడైన ఫాస్ట్ బౌలర్ అయిన బుమ్రా కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టనున్నట్టు వెల్లడించింది. బుమ్రా నాయకత్వంలో జట్టు బౌలింగ్ విభాగం మరింత ఉత్సాహంతో ఆస్ట్రేలియా బ్యాటింగ్ ను ఇబ్బందులకు గురిచేయగలదు.ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి మొదటి టెస్ట్‌లో తన అరంగేట్రం చేయనున్నట్లు తెలుస్తోంది. పెర్త్ పిచ్ అదనపు బౌన్స్ అవ్వనుండటంతో నితీష్ కుమార్ నాలుగో పేసర్ గా జట్టులో ఉండాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. నితీష్ రావడంతో బౌలింగ్ విభాగం మరింత బలంగా తయారైంది. రాహుల్, ఇంట్రా-స్క్వాడ్ ప్రాక్టీస్ మ్యాచ్ సమయంలో గాయపడినప్పటికీ, %వౌూజాూ% స్టేడియంలో సాధారణ ప్రాక్టీస్‌లో పాల్గొన్నాడు. ఇది జట్టుకు ఊరట కలిగించే విషయం. రాహుల్ ఈసారి రాణించడం జట్టుకు అత్యంత కీలకం కానుంది. యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, రిషబ్ పంత్ వంటి ఆటగాళ్లతో భారత బ్యాటింగ్ లైనప్ గాఢిలో పడుతుందని అందని ఆశిస్తున్నారు. బౌలింగ్ విభాగంలో ప్రసిద్ధ్ కృష్ణ, హర్షిత్ రాణా, ఆకాశ్ దీప్ వంటి ఫాస్ట్ బౌలర్లకు మద్దతుగా, జట్టులో సీనియర్ ఆటగాళ్ల సలహాలు కీలకమవుతాయి.



## భారత్ జట్టుకు గుడ్‌న్యూస్..?



భారత క్రికెట్ జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ ఆస్ట్రేలియా టూర్‌లో టెస్ట్ సిరీస్‌కు ఆడడంపై కీలక అప్‌డేట్ వచ్చింది. ఇటీవలే రోహిత్ తండ్రైన సంగతి తెలిసిందే. ఇటువంటి పరిస్థితిలో, అతను కొంచెం ఆలస్యంగా భారత జట్టులో భాగం అవ్వనున్నాడు. తాజా సమాచారం ప్రకారం పెర్త్ టెస్టు సందర్భంగా రోహిత్ శర్మ భారత జట్టులో చేరనున్నాడు. అయితే, తొలి టెస్టులో ఆడలేడు. డిసెంబర్ 6 నుంచి అడిలైడ్‌లో జరిగే రెండో టెస్టుకు అతను అందుబాటులో ఉంటాడు. అతని నిష్క్రమణపై అధికారిక ధృవీకరణ ఇంకా రావాల్సి ఉంది. నవంబర్ 22 నుంచి పెర్త్ వేదికగా భారత్, ఆస్ట్రేలియా మధ్య తొలి టెస్టు జరగనుంది. రోహిత్ గైర్హాజరీతో జస్ప్రీత్ బుమ్రా కెప్టెన్సీని చేపట్టనున్నాడు. ఓ సమాచారం ప్రకారం, పెర్త్ టెస్ట్ సమయంలో కూడా రోహిత్ భారత జట్టులో భాగం కాగలడు. ఈ టెస్టు మధ్యలో అతడు ఆస్ట్రేలియా వెళ్లవచ్చు. ఇది జరగకపోతే అడిలైడ్ టెస్టు నుంచి టీమిండియాతో కలిసి ఉంటాడు. నవంబర్ 15న రోహిత్ రెండోసారి తండ్రి అయ్యాడు. అతని భార్య రితికా సజ్దే ఒక కొడుకుకు జన్మనిచ్చింది. రోహిత్ తన పుట్టబోయే బిడ్డ కోసం ఇప్పటికే బీసీసీఐ నుంచి పితృత్వ సెలవు తీసుకున్నాడు. దీంతో తొలి టెస్టులో ఆడడం అతనికి కష్టమైంది. తన కుటుంబంతో కొంత సమయం గడపాలని అనుకుంటున్నాడని, అందుకే తొలి టెస్టులో ఆడలేనని చెబుతున్నారు. పెర్త్ టెస్టుకు రోహిత్ శర్మ అందుబాటులో లేకపోవడంతో భారత జట్టు కొత్త ఓపెనింగ్ జోడీని తయారు చేయవలసి ఉంటుంది. ఇటువంటి పరిస్థితిలో, యశస్వి జైస్వాల్‌తో పాటు ఇన్నింగ్స్‌ను ఓపెనింగ్ చేయడానికి కెఎల్ రాహుల్‌ను పంపవచ్చు. అయితే, సమస్య ఏమిటంటే, వేలి గాయం కారణంగా శుభ్‌మన్ గిల్ ఆడటం కష్టంగా మారింది.

# శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహా ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు



**ప్రజాబలం దండేపల్లి మండల రిపోర్టర్ నవంబర్ 18 :** మంచిర్యాల నియోజకవర్గం దండేపల్లి మండలంలోని కొర్విచెల్మ గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో విగ్రహా ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన మంచిర్యాల శాసన సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు,ఈ ఇంతకన్నా ముందు మంచిర్యాల ఎమ్మెల్యే ను గౌడ సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అలిసి వారిని ఘన స్వాగతంతో ఇస్తాడం అనంతరం గౌడ సంఘం నాయకులు ఎమ్మెల్యే ని గౌడ సంఘం నాయకులు ఘనంగా శాలువాతో సన్మానించడం జరిగింది.కార్యక్రమంలో రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ శాఖ జిల్లా అధ్యక్షుడు గడ్డం త్రిమూర్తి,మాజీ ఎంపీపీ గడ్డం శ్రీనివాస్, మండల అధ్యక్షుడు అక్కాల వేంకటేశ్వర్లు,మాజీ ఎంపీటీసీ ముత్తే రాజయ్య, సీనియర్ నాయకుడు ముద్దసాని వేణు,కరుకూరి సత్తయ్య,యూత్ కాంగ్రెస్ పార్టీ డైనమిక్ లీడర్,ముత్తె వేంకటేష్,అప్పని సత్తయ్య, కాంగ్రెస్ నాయకులు,పీసిరి స్వామి,కొక్కిస ప్రసాద్, రమేష్,నరేష్,కెడికె రాగుపతి,గౌడ సంఘం నాయకులు,మహిళా నాయకురాలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మణికొండ కౌన్సిల్లో తీర్మానం చేయండి.



**రాజేంద్ర నగర్ ప్రజా బలం ప్రతినిధి 18 నవంబర్ 2024**కొన్ని పత్రికల్లో కాంగ్రెస్ పార్టీని వీడి భారత రాష్ట్ర సమితి పార్టీలో చేరిన మణికొండ నాయకులను ఉద్దేశించి వారు కాంగ్రెస్ పార్టీలో ఎప్పుడూ లేరని చెప్పడం విడ్డూరమని, గత అసెంబ్లీ ఎన్నికల ముందు పి.మల్యాద్రి నాయుడు మణికొండ మున్సిపాలిటీ బి.ఆర్.ఎస్ పార్టీ ఉపాధ్యక్ష పదవికి రాజీనామా చేసి స్వయాన అప్పటి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఇప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జగమెరిగిన సత్యమని, ఆయన సేవలను గుర్తించి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పార్టీ తరపున జిల్లా ఉప కార్యదర్శి పదవిని కట్టబెట్టడం అందరికి తెలిసిందే, ఇక పోతే మైనారిటీ నాయకుడు షైక్ ఆరిఫ్ గత పార్లమెంట్ ఎన్నికల తర్వాత స్థానిక కౌన్సిలర్ కే.రామకృష్ణా రెడ్డితో కలిసి బి.ఆర్.ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. కావున పైన తెలిపిన ఇద్దరు కాంగ్రెస్ పార్టీని వీడి తిరిగి బి.ఆర్.ఎస్ పార్టీలో చేరడం జరిగిందన్నది వాస్తవం. ప్రస్తుత కాలంలో భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యకర్తలందరూ ఐక్యమత్యంగా ఉంటూ ముందుకు సాగుతూ ప్రజాభిప్రాయ సేకరణ చేసుకుంటూ, సమస్యల విషయమై సంభందించిన అధికారులను కలుస్తూ ప్రజా స్పందనకు అనుకూలంగా వ్యవహరిస్తూ సమస్యల పరిష్కార నివారణకు పాటుపడుతున్న విషయాలకు వీరిద్దరూ ఆకర్షితులై, హితులూ సన్నిహితులతో కలసి బీ.ఆర్.ఎస్ పార్టీలో చేరడమైనైదని తెలిపినారు. రాష్ట్రంలో ప్రతిపక్షంలో ఉన్నను బి.ఆర్.ఎస్ పార్టీ ప్రజా పక్షాన నిలిచింది కాబట్టి, కాంగ్రెస్ పార్టీని పలువురు నాయకులు కార్యకర్తలు వీడి ముఖ్యంగా మైనారిటీలు బి.ఆర్.ఎస్ పార్టీలో చేరడం జరుగుతున్న వాస్తవము. ఇక నిధుల లేమి గురించి గత ప్రభుత్వం సహకరించ లేదన్న నెపం మోపిన విషయమై, మణికొండ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఆదీనంలో ఉండగా ఎందుకు గడచిన 4 సంవత్సరాల 10 నెలల కాలంలో కౌన్సిల్ మీటింగ్ లో ఈ విషయాలపై చర్చించలేదు? ఇప్పటికైనా మించి పోయింది లేదు కౌన్సిల్ సమయం ముగిసే లోపు కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం లేవనెత్తిన ప్రశ్నలను కౌన్సిల్లో చర్చించి తీర్మానం చేయవలసిందిగా కోరుతున్నాము.



# ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధమైన కుటుంబ ఆర్థిక సహాయం సీనియర్ నాయకుడు ముద్దసాని వేణు



**ప్రజాబలం దండేపల్లి మండల రిపోర్టర్ నవంబర్ 18** : ప్రమాదవశాత్తు కొర్విచెల్మ గ్రామంలోని కొండాగుర్ల మల్లేష్ అకస్మాత్తుగా కరెంట్ షార్ట్ సర్క్యూట్ అయి,ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధమైన కుటుంబానికి పరామర్శించి, అండగా నిలిచిన 5,000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించిన కొర్విచెల్మ సీనియర్ నాయకుడు ముద్దసాని వేణు,ఈ సందర్భంగా ముద్దసాని వేణు మాట్లాడుతూ...

కొర్విచెల్మ గ్రామ కొండాగుర్ల మల్లేష్ అనే వారి ఇల్లు అకస్మాత్తుగా అగ్ని ప్రమాదానికి కరెంటు షార్ట్ సర్కిట్ తో ఇల్లు దగ్నమైంది చాలా నష్టం జరిగింది.నా వంతుగా ఈ ఆర్థిక సహాయం అందించడం జరుగుతుంది తెలుపారు.ఇంక ఎవరయినా తన కుంటుంబానికి ఆర్థిక సహాయం చెయ్యలని అన్నారు.ఈ కార్యక్రమంలో కొర్విచెల్మ కాంగ్రెస్ నాయకుడు కారుకూరి సత్యం, మోటాపలుకుల సతయ్య,కమలాకర్, అప్పని సత్తయ్య, మంగం మన్ను, మునిమాడుగుల శ్రీను,మల్లేష్ ఈ కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులను పరామశించడం జరిగింది

# కార్తీక వన మహోత్సవం 2024



**రాజేంద్ర నగర్ ప్రజా బలం 17 నవంబర్ 2024**వివేక భారతి యోగ శాఖ ఆద్వర్యంలో కార్తీక వన భోజనాల కుటుంబ సమ్మేళనం సందర్భముగా మణికొండ మునిసిపాలిటీ పరిధిలోని ఖాజగుడ ల్యాంకో హిల్స్ పెద్ద గుట్టలో గల అనంత పద్మనాభ స్వామి ఆలయ ప్రాంగణంలో గోపూజ, తులసి, ఉసిరి చెట్ల ఇత్యాది పుజలానంతరం పూర్ణ వందే మాతరం ఆలాపన, మలిపెద్ది శంకర్ ద్వారా ఆధ్యాత్మిక కార్తీక మాస%శీ% యొక్క ప్రత్యేకతపై ప్రసంగం, సామూహిక హనుమాన్ చాలీసా పారాయణము, భోజన మంత్ర పఠనంతో కూడిన సహా పంక్తి భోజనాల తదనంతరం ఆట పాటలతో కూడిన భగవత్ గీత ద్వారా కుటుంబ విలువలపై బాల బాలికలకు విడమరచి తెలియ చేసిన భాలగోకులం సంస్థ ముఖ్య శిక్షక్ అక్కినేపల్లి పవన్ కుమార్, శ్వేతా పవన్ తరువాత భక్తులచే భజనలు, కీర్తనలు, సాంస్కృతిక క్విజ్ పోటీలు మరియు పిల్లలచే శ్లోక పఠనంలు చేయడం జరిగినవని వేదిక సంఘటన సభ్యులు మోహన్ రెడ్డి, హంస్రాజ్, కిరణ్ మట్టేవాడ, రాజు, సత్యనారాయణ మూర్తి, రవి, అనిల్, సాయిబాబా, సాంబశివ రావు, పూర్ణచంద్రరావు, ప్రసాద్, సాయి పట్టపు అందరూ కలపి తెలుపడం జరిగినది, ఇట్టి శుభ తరుణంలో అశేష భక్త జనులు తమ తమ కుటుంబాలతో పాటు వీ ఆర్ 4 సహయోగ్ చారిటబుల్ ట్రస్టు సభ్యులు అందె లక్ష్మణ్ రావు, దిలీప్ కక్కడ్, రచ్చ శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.



# పుట్టిన రోజు సందర్భంగా ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధమైన కుటుంబానికి ఆర్థిక సహాయం సింగతి అభీరామ్



ప్రజాబలం దండేపల్లి మండల రిపోర్టర్ నవంబర్ 18 : సింగతి మనోజ్ కుమారుడు సింగతి అభీరామ్ పుట్టిన రోజు సందర్భంగా ఈ మధ్య కాలంలో కొర్విచెల్మ గ్రామంలోని కొండాగుర్ల మల్లేష్ ఇల్లు అకస్మాత్తుగా అగ్ని ప్రమాదానికి కరెంటు షార్ట్ సర్కిట్ తో ఇల్లు దగ్నమైంది చాలా నష్టం జరిగింది.ఈ సందర్భంగా మనోజ్ మాట్లాడుతూ.. మా కుమారుడు అభిరామ్ పుట్టిన రోజు సంద్భంగా వారికి తన వంతు సహాయంగా 25 కేజీల బియ్యం నిత్యవసర వస్తువులు ఇవ్వడం జరిగిందని తెలిపారు.


# గంగా కావేరి సీడ్స్ ప్రై లిమిటెడ్ వారి సూపర్ బోల్ ఫ్లష్ క్షేత్ర స్థాయిలో పదర్శన



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 18:** మంచిర్యాల జిల్లాలో చెన్నూరు మండలంలోని మహంకాళివాడ గ్రామంలోని మానూశెట్టి శంకర్ పంట సేను లో గంగా కావేరి సీడ్స్ వారి సూపర్ బోల్ ఫ్లష్ పై క్షేత్ర స్థాయిలో పరిశీలింన నిర్వహించారు.ఈ కార్యక్రమంకి కంపెనీ ప్రతినిధి సేల్స్ ఆఫీసర్ ఎస్ వేణుగోపాల్ ఆధ్వర్యంలో చూట్టూ పక్కల గ్రామాలోని 132 మంది రైతులతో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గంగా కావేరి సీడ్స్ ప్రై లిమిటెడ్ వారి జీ కె సూపర్ బోల్ ఫ్లష్ అనే రకం ఏపుగా పెరిగి ఎక్కువ కొమ్మలు కలిగి వుండి,పెద్ద పెద్ద కాయలతో చిక్కటి కాపుతో రసం పీల్చు పురుగుల నుండి సమర్ధ వంతముగా తట్టుకోనే శక్తితో,ప్రతి కూల పరిస్థితిలోను తట్టుకోని మరల మరలా గూడపూత కాయలు వచ్చే లక్షణాలు కల్గివుంటుంది,వర్షా ధారము,నీటీపారుదల క్రింద సాగుకు అనువైనది,పెద్ద పెద్ద కాయలతో చిక్కటి కాపుతో వుండటం వల్ల ప్రతి తియడం సులువు,ఇలా వుండటం వల్ల రైతులకు ఎక్కువ లాభం అని తెలిపారు.అంతేకాకుండా క్షేత్రశాల ప్రదర్శనకు వచ్చిన రైతులు చాలా బాగుంది మా సీడ్స్ రకం మాకు కావాలని తెలియజేశారు.ఈ కార్యక్రమానికి డీలర్స్ కీర్తన్,అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# వరి ధాన్యానికి మద్దతు ధరతో పాటు బోనస్ 500 రూపాయల ఇస్తం

## ఏసంగి పంటకు కడెం,గూడెం నుండి సాగు నీరు అందిస్తాం



**ప్రజాబలం లక్షెట్టిపేట మండల రిపోర్టర్ నవంబర్ 18** : మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు లక్షెట్టిపేట లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంచిర్యాల శాసనసభ్యులు మాట్లాడుతూ...వర్షాకాల పంట వరి ధాన్యముకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ కూడా ఇస్తామని అన్నారు.రైతు ఎవరు దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. బీజేపీ టీఆర్ఎస్ పార్టీ నాయకులు రైతులను రెచ్చగొట్టే మాటలు మానుకోవాలని హితవపలికారు.ఎసంగి పంటకు కడెం,గూడెం సాగు నీరు అందిస్తాం అన్నారు.ఈ కార్యక్రమం రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ శాఖ జిల్లా అధ్యక్షుడు గడ్డం త్రిమూర్తి,కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ చెల్లా నాగభూషణం,మార్కెట్ కమిటీ చైర్మన్ దాసరి ప్రేమ్ చందు,వైస్ చైర్మన్ ఎండీ ఆరిఫ్,మండల అధ్యక్షుడు పింగళి రమేష్,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ మండల నలిమేల రాజు, అధ్యక్షుడు కొత్త వెంకటేశ్వర్లు,మాజీ ఎంపిటిసిలు,కౌన్సిలర్స్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-3 పరీక్ష కేంద్రం తనిఖీ

## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి




**ప్రజా బలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నవంబర్ 18**:గ్రూప్ 3 పరీక్షల నేపథ్యంలో సోమవారం బోడుప్పల్ లోని సిద్దార్థ పబ్లిక్ స్కూలు, ఉప్పల్ డిపో లోని ఒమేగా మహిళా డిగ్రీ కాలేజ్ లలో పరీక్ష నిర్వహణను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి తనిఖీ చేశారు. పరీక్షలు ప్రశాంతంగా జరగాలని పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, జిరాక్స్ షాపులు మూసి ఉన్నాయా, అని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.

# సి.ఐ.టి.యూ ఆధ్వర్యంలో సింగరేణి పరిరక్షణకై సంతకాల సేకరణ




ప్రజాబలం మందమర్రి మండల రిపోర్టర్ నవంబర్ 18 :సింగరేణి సంస్థను ప్రైవేటుపరం కాకుండా బొగ్గు గనులు సింగరేణికే కేటాయించే విధంగా వారసత్వ పోరాటాలను కొనసాగిస్తూ సింగరేణి సంస్థను కాపాడుకోవల్సిన బాధ్యత యువ కార్మిక లోకానిదేనని సిపిఎం మంచిర్యాల జిల్లా కార్యదర్శి సంకె రవి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దూలం శ్రీనివాస్ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. సోమవారం సి.ఐ.టి.యూ ఆద్వర్యంలో గనులపై సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి, మోడీ ప్రభుత్వం మొదటగా తెలంగాణపై ప్రైవేటీకరణ కత్తి పెట్టిందన్నారు. సింగరేణి సంస్థకు కేటాయించాల్సిన బొగ్గు గనులను, వేలంపాట ద్వారా కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టే కుట్రలకు పూనుకున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీన్నిసిపిఎం పార్టీగా తీవ్రంగా ఖండిస్తున్నదని, తెలంగాణకు సిరుల గనిగా, ఉపాధినిచ్చే వనరుగా, పరోక్షంగా ఎంతోమందికి ఉపాధిని కల్పిస్తున్న కల్పతరువుగా సింగరేణి సంస్థ నడుస్తుందన్నారు. ఇటీవలి జరిగిన సిపిఎం మంచిర్యాల జిల్లా 3 వ మహాసభల సందర్భంగా



మొదటి తీర్మానంగా సింగరేణి పరిరక్షణ కొరకు వేలం పాటను రద్దు కొరకు తీర్మానం చేశామని తెలిపారు. సింగరేణికే బొగ్గు గనులు కేటాయించాలని కోరుతూ కేకే-5 మైన్, ఏరియా వర్క్ షాప్, ఏరియా స్టోర్, జి. ఎం కార్యాలయాలలో సంతకాల సేకరణ చేయించడం జరిగందన్నారు. జిల్లా వ్యాప్తంగా నుండి 23 వరకు అన్ని మైన్స్ లో కార్మిక కాలనీలలో, వ్యాపారస్తులు, రైతులు, యువకులు, విద్యార్థులు, ప్రజల నుండి సంతకాల సేకరణ చేసి గవర్నర్ కు, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డికి పంపించడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో సోషలిస్టు పార్టీ (ఇండియా) ముల్కల్ల కనకయ్య, బీఎస్పీ చెన్నూర్ నియోజకవర్గ అధ్యక్షులు, ముల్కల రాజేంద్ర ప్రసాద్, ఎంప్లాయిస్ యూనియన్ (సి.ఐ.టి.యూ) మందమర్రి ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్, రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత క్రైస్తవులకి ఎస్సీ హోదా ఇవ్వాలి

### తెలుగు రాష్ట్రాల క్రైస్తవుల సమాఖ్య. సదస్సు ఖమ్మం డిమాండ్




**ఖమ్మం ప్రతినిధి నవంబర్ 18 (ప్రజాబలం)** నాయుడుపేట తెలుగు రాష్ట్రాల క్రైస్తవ సమాఖ్య వివిధ చూర్చి పాస్టర్ల సదస్సులో దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా ఇవ్వాలని జస్టిస్ కేజీ బాలకృష్ణ హైదరాబాద్ రాక సందర్భంగా డిమాండ్ చేశార అందరూ కలిసి వినతిపత్రాన్ని ఇవ్వాలని సదస్సు తెలియజేసినది. ఈ సమావేశం ఎస్సీ మరియు బీసీ కమిషన్ ఖమ్మం ఆధ్వర్యంలో నిర్వహించారు సభాధ్యక్షులుగా ఖమ్మం బిషప్ శ్రీశ్రీ సగిలి ప్రకాష్ వ్యవహరించినారు ఖమ్మం డైరెక్టర్ పి.శభాష్టియన్ వందన వచనములు పలికినారు ఈ సదస్సుకి విజయవాడ తెలుగు రాష్ట్రాల రీజినల్ సెక్రెటరీ అశోక్ కుమార్, వికార్ జనరల్ మువ్వా ప్రసాద్ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ ఖమ్మం వికార్ జనరల్ తప్పేట శౌరీ ,పాస్టర్లు కొమ్ము బాబురావు, శేఖర్ బాబు, వేముల సత్యం, మరియు పల్లా.రాజశేఖర్, చర్చి ఫాదర్ లు రెవరెండ్ ఫాదర్ బి.జయరాజు మాదాను రాజు, కొమ్ము అంతోని మాథ్యూ ,విజయ్ సుధాకర్ సురేష్ తో పాటు సంఘ పెద్దలు ము త్త మాల ప్రసాద్ ,మోహన్, సుందరి, బాలస్వామి శాస్త్రి, నాగరాజ్,ఫ్రాన్సిస్ సుదర్శనం, వీరబాబు, సరోజిని, లలిత కుమారి, పద్మ, తదితరులు పాల్గొన్నారు

## పోడు పట్టాలు వచ్చిన భూములకు వ్యవసాయ బోర్లు , త్రి ఫేస్ కరెంటు లైన్ పర్మిషన్ ఇవ్వాలి .

### – ఐటీడీఏ పిఓ కి వినతిపత్రం అందజేసిన టిఏజిఎస్ జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య.



**భద్రాచలం , నవంబర్ 18, (ప్రజాబలం)** :ు తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి కి చర్ల మండలం సత్యనారాయణపురం గ్రామం సంబంధించిన 180 కుటుంబాలు సుమారు 500 ఎకరాల సాగులో ఉన్నాయని ఆదివాసీ పోడు రైతులు మాకు పట్టాలు అయితే వచ్చాయి గాని సరైన పంటలు వేసుకోవడానికి సాగు నీరు అందించడానికి అవకాశం లేదని ఆ భూములకు వ్యవసాయ బోర్లు , త్రీఫేస్ విద్యుత్ సౌకర్యం కల్పించాలని. ఐటీడీఏ పీవో కి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని. ఆకాశం మీద ఆధారపడి పత్తి. మిర్చి వేస్తున్నాం అని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య మాట్లాడుతూ త్రీఫేస్ కరెంట్ సౌకర్యం వ్యవసాయ బోర్లు కు పర్మిషన్ ఇవ్వాలని కోరారు. గ్రామపంచాయతీలో గ్రామసభ జరిపి మీ సమస్యను పరిష్కారం చేస్తానని ఐటీడీఏ పీవో రాహుల్ హామీ ఇచ్చారని మిడియాకు తెలియజేశారు. చర్ల మండలం విజయ్ కాలనీ సంబంధించిన ఆదివాసి రైతులు రెవెన్యూ పట్టాలు 23 మందికి ఉన్నాయని కానీ సొంతంగా వ్యవసాయ బోర్లు త్రీఫేస్ విద్యుత్ లైన్ ఆదుకోగలరని ఆ ఆదివాసి మహిళా రైతులు పివో ని కోరారు . సానుకూలంగా స్పందించిన ఐటీడీఏ పీవో ఈ సమస్యను త్వరలో పరిష్కరిస్తాం అని అన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీఏజీఎస్ భద్రాచలం పట్టణ కార్యదర్శి కుంజా శ్రీను, చర్ల మండలం ఐద్వా మండల కార్యదర్శి పొడుపుగంటి సమ్మక్క, ఆదివాసి రైతులు శ్యామల కాంతయ్య, పర్శిక రామ్ కిరణ్, గట్టుపల్లి సురేష్, సోడి నాగమణి ,సోయం రవి, కారం మహేష్, తెల్లం నాగేశ్వరావు, తుర్రం సమ్మక్క ఇంకా తదితరులు పాల్గొన్నారు .

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత .

## – ఎస్ ఓ టు జిఎం డి ,శ్యాంసుందర్ .



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,నవంబర్ 18** (ప్రజాబలం):ు సోమవారం సాయంత్రం మణుగూరు మండలం తిర్లాపురం బతుకమ్మ సెంటర్ లో ఏరియా జిఎం దుర్గం రామచందర్ ఆదేశానుసారం సింగరేణి పర్యావరణ విభాగం ఆధ్వర్యంలో గ్రామస్తులకు కొబ్బరి, మామిడి, జామ, పనస,నిమ్మ, బత్తాయి, సపోటా, 250 ఉచిత పండ్ల మొక్కల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పర్యావరణ పరిరక్షణకు సింగరేణి ఆధ్వర్యంలో మణుగూరు ప్రాంతంలో అనేక పండ్ల పూల మొక్కలు ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని ఎంతటి ఖర్చుకైనా వెనకాడకుండా ప్రతి సంవత్సరం నిరంతరాయంగా ఈ కార్యక్రమం కొనసాగు తోందని ఆయన తెలిపారు. మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించాలని ఆయన కోరారు. గ్రామ గిరిజన యువతి ఏనిక స్వరూప ఆధ్వర్యంలో మణుగూరు ఓసి ప్రభావిత గ్రామమైన తిర్లా పురం గ్రామస్తులకు ఉచిత మెడికల్ విటిసి శిక్షణ ఇప్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఉపాధి కూడా కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి (ఎండిఓ)శ్రీనివాస్



మణుగూరు ఓసి ప్రాజెక్ట్ అధికారి బి శ్రీనివాసచారి, మేనేజర్ బి రాజేశ్వరరావు, ఏరియా అధికార ప్రతినిధి ఎస్ రమేష్, ఏరియా పర్యావరణ అధికారి జె శ్రీనివాస్, సేఫ్టీ ఆఫీసర్ భాస్కర్, సతీష్, సింగరేణి సేవా సమితి సభ్యులు యస్ డి నా సర్ పాషా, గ్రామ పెద్దలు పాయం కామరాజు, జడ్పిటిసి లక్ష్మయ్య, పిసా కమిటీ అధ్యక్షులు మడి నరసింహారావు, స్వరూప, పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.

# మిషన్ విక్షిత్ భారత్ ఏ2047: యువత కీలక పాత్ర

:భారతదేశం 100 సంవత్సరాల స్వాతంత్ర్య వేడుకలను జరుపుకునే 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా ఆవిర్భవించాలనే లక్ష్యంతో గణనీయమైన పరివర్తన అంచున ఉంది. మిషన్ వికసిత్ భారత్ -2047 అనేది సమగ్ర అభివృద్ధి, ఆర్థిక శ్రేయస్సు, అందరికీ సామాజిక న్యాయాన్ని పెంపొందించే లక్ష్యంతో కూడిన సమగ్ర కార్యక్రమం. ఇది భారతదేశాన్ని స్వావలంబన, సాంకేతికంగా అభివృద్ధి చెందిన, సమానమైన సమాజంగా భావించి, పౌరులందరికీ అవకాశాలను అందిస్తుంది. అయినప్పటికీ ఈ మిషన్ యొక్క విజయం భారతదేశంలోని యువత, ముఖ్యంగా ముస్లిం యువత వంటి అట్టడుగు వర్గాలకు చెందిన వారి చురుకైన భాగస్వామ్యంపై ఆధారపడి ఉంటుంది.

ఏ దేశాభివృద్ధికైనా యువత చోదక శక్తి. భారతదేశ జనాభాలో 65% కంటే ఎక్కువ మంది 35 ఏళ్లలోపు వారితో, మన దేశం ప్రపంచంలోని అతిపెద్ద యువ జనాభాలో ఒకటిగా ఉంది, ఇది అపారమైన అవకాశాన్ని అందిస్తుంది. సామాజిక, ఆర్థిక, రాజకీయ మార్పులను తీసుకురావడానికి యువత శక్తి, వినూత్న ఆలోచనలు, సంకల్పం కలిగి ఉన్నారు. మిషన్ వికసిత్ భారత్ -2047 లక్ష్యాలను సాధించడంలో యువకులు కీలక పాత్ర పోషిస్తున్నారు. వారు వ్యవస్థాపకత, ఆవిష్కరణ, విద్య, సాంకేతికత, భవిష్యత్తును రూపొందించడంలో కీలకమైన రంగాలలో ముందంజలో ఉన్నారు.. సుస్థిర అభివృద్ధి, వాతావరణ చర్యలు, అసమానతల వారధికి వారి నిబద్ధత భారతదేశం తన ఆకాంక్షలను తీర్చగల సామర్థ్యాన్ని నిర్ణయిస్తుంది. 2047 వైపు ప్రయాణం ముస్లిం యువత కోసం ప్రత్యేక ప్రాముఖ్యతను కలిగి ఉంది. భారతదేశం యొక్క సామాజిక-సాంస్కృతిక ఫాబ్రిక్‌లో అంతర్భాగంగా ఉన్నప్పటికీ, ఒక సమాజంగా ముస్లింలు ముఖ్యంగా విద్య, ఆర్థిక అవకాశాలలో సవాళ్లను ఎదుర్కొంటారు. అందుకని, మిషన్ వికసిత్ భారత్‌లో వారి భాగస్వామ్యం సమాజ పురోభివృద్ధికి మాత్రమే కాకుండా దేశం యొక్క సామూహిక పురోగతికి కూడా కీలకం.

ముస్లిం యువత కీలక పాత్ర పోషించగల కీలకమైన అంశాలలో ఒకటి సమాజంలో విద్యాసాధనను పెంపొందించడం. నాణ్యమైన విద్యను పొందడం పేదరిక%శీ%, వెనుకబాటుతనపు చక్రాన్ని విచ్ఛిన్నం చేయడానికి కీలకం. ముస్లిం యువత ఉన్నత విద్య, వృత్తిపరమైన కోర్సులను అభ్యసించడానికి చొరవ తీసుకోవాలి, పరిశోధన ఆవిష్కరణలకు సహకరించాలి, అలాగే ఇతరులను కూడా ప్రోత్సహించాలి. ఉన్నత విద్య వారిని శక్తివంతం చేయడమే కాకు భారతదేశ వృద్ధికి గణనీయమైన సహకారులుగా నిలుస్తుంది. వ్యవస్థాపక ద్వారా ముస్లిం యువత ఆర్థిక సాధికారత అవసరం. వారు వ్యాపారాలను ప్రారంభించడానికి ప్రభుత్వం యొక్క వివిధ స్టార్టప్ పథకాలు, ఆర్థిక సహాయ కార్యక్రమాలను తప్పనిసరిగా ఉపయోగించుకోవడం ద్వారా ఉద్యోగ సృష్టి, ఆర్థిక వృద్ధికి దోహదపడుతుంది. అదనంగా, సాంకేతికత, డిజిటల్ అక్షరాస్యత, వ్యాపార నైపుణ్యాలను పెంపొందించడం కెరీర్ పురోగతికి కొత్త మార్గాలను తెరవగలదు. సామాజిక న్యాయం, అందరినీ కలుపుకుపోవడానికి ముస్లిం యువత కూడా నాయకత్వ పాత్ర పోషించాలి. వారు మూస పద్ధతులను సవాలు చేసి సమాజాల మధ్య వంతెనలను నిర్మించి భారతదేశ వృద్ధి సామరస్యపూర్వకంగా, అందరినీ కలుపుకొని ఉండేలా చూసుకోగలరు. పౌర సమాజం, రాజకీయాలలో, పాలనలో పాల్గొనడం ద్వారా ముస్లిం యువత తమ సమాజపు అవసరాలు, ఆకాంక్షలు జాతీయ కథనంలో ప్రాతినిధ్యం వహించేలా పని చేయవచ్చు. నేటి డిజిటల్, సాంకేతిక యుగంలో ముస్లిం యువత స్టెమ్ (సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథమెటిక్స్) రంగాలలో నిమగ్నమయ్యేలా ప్రోత్సహించబడాలి. ఆవిష్కరణలు, సాంకేతికత, పర్యావరణ సుస్థిరతలో వారి ప్రమేయం సాంకేతికతలో ప్రపంచ అగ్రగామిగా ఎదగడం, వాతావరణ మార్పులను ఎదుర్కోవడంలో భారతదేశం తన లక్ష్యాలను సాధించడంలో సహాయపడుతుంది.

మిషన్ వికసిత్ భారత్- 2047 అనేది సంపన్నమైన, కలుపుకొని, అభివృద్ధి చెందిన భారతదేశం కోసం సామూహిక కల. ఈ దృక్పథాన్ని సాకారం చేయడంలో యువత, ముఖ్యంగా ముస్లిం యువత కీలక పాత్ర పోషించాలి. విద్య, వ్యవస్థాపకత, నాయకత్వం, ఆవిష్కరణలను స్వీకరించడం ద్వారా, వారు తమ కమ్యూనిటీ పురోగతికి మాత్రమే కాకుండా దేశం యొక్క భవిష్యత్తుకు దోహదపడతారు. సాధికారత, నిశ్చితార్థం కలిగిన ముస్లిం యువత భారతదేశ వృద్ధి కథ దాని పౌరులందరికీ కలుపుగోలుతనం, సమానత్వం, భాగస్వామ్య శ్రేయస్సుతో కూడినదని నిర్ధారిస్తారు. 2047 వైపు ప్రయాణం ఆశాజనకంగా ఉంది అలాగే యువత ముందుండి నడిపిస్తుంది.

## జోనల్ క్రీడాల్లో హుజురాబాద్ గురుకుల విద్యార్థులు ప్రతిభ



**హుజురాబాద్ ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 18**కరీంనగర్ మెదక్ సిరిసిల్ల జిల్లాల పరిధిలో 10 జోనల్ క్రీడల్లో హుజురాబాద్ సాంఘిక సంక్షేమ గురుకుల క్రీడాకారులు సత్తా చాటారు. మెదక్ పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల స్కూలు ఈ నెల 11 నుండి 14 వరకు 43 గురుకులుకు చెందిన 1100 మంది విద్యార్థినిలు కోకో, కబడ్డీ, షాట్ పుట్ టెన్నికైట్ నిర్వహించారు. ఈ క్రీడలలో హుజురాబాద్ గురుకుల క్రీడాకారులు 100 మీటర్లు 200 మీటర్ల రన్నింగ్, డిస్కస్ త్రో లో మొదటి స్థానం అండర్ 14 కబడ్డీలో మొదటి స్థానం అండర్ 14 వాలీబాల్ రెండవ స్థానం, ఓవరాల్ చాంపియన్షిప్ హుజురాబాద్ విద్యార్థులు మొదటి విజేతలుగా ప్రభంజనం సృష్టించారు. కళాశాల ప్రిన్సిపత్రి ఇందిరా, పీడీ, పీఈటిలు స్వరూప, నిరోషా పాల్గొన్నారు. అత్యంత ప్రతిభ కనబరించిన హుజురాబాద్ గురుకుల విద్యార్థినీలను ప్రత్యేకంగా అభినందించారు.

## సాంస్కృతిక సారథి ఛైర్పర్సన్ వెన్నెలకు హార్దిక శుభాకాంక్షలు

## జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్య రాజ్



**ప్రజాబలం కొల్చారం మండలం నవంబర్(17)**తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ గా తూప్రాన్ ముద్దు బిడ్డ గద్దర్ అన్న కూతురు వెన్నెల ను నియమించిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారికి మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ ఒక ప్రకటనలో ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా బుడ్డ భాగ్య రాజ్ మాట్లాడుతూ ఉద్యమ గొంతుకలకు ఊతంగా నిలిచే 'తెలంగాణ సాంస్కృతిక సారథి'కి చైర్‌పర్సన్‌గా డాక్టర్ గుమ్మడి వెన్నెల గద్దర్ గారి కూతురు గారిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినియమించిన సందర్భంగాముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు గారికి, రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ గారికి. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు గారికి, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సిరెడ్డి గారికి స్థానిక మున్సిపల్ చైర్మన్ మామిండ్ల జ్యోతి కృష్ణ, వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్ గారికి మరియు కౌన్సిలర్లకు కృతజ్ఞతలు తెలిపారు. గద్దర్ తూప్రాన్ ప్రాంతం కావడంతో తూప్రాన్ మండల్ కు ఎంతో గర్వకారణమని, ఒక గుర్తింపు అని తూప్రాన్ మండల ప్రజలంతా ఆనందడోలికల్లో మునిగి తేలుతున్నారని అన్నారు. వెన్నెలకు చైర్మన్ పదవి రావడం చాలా సంతోషంగా ఉందని ఒక ప్రకటనలో కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు.



## సహకార సంఘాలకు నాణ్యమైన సేవలు అందించడం ద్వారా వికసిత భారత్

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 18 :** గ్రామీణ స్థాయిలో ఉన్న సహకార సంఘాల సభ్యులకు నాణ్యమైన సేవలు అందించడం ద్వారా వికసిత భారత్కు పునాది ఏర్పడుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. 71 వ అఖిల భారత సహకార వారోత్సవాలను పురస్కరించుకొని సోమవారం జిల్లా కేంద్రంలోని యూనివర్సల్ అర్బన్ సహకార బ్యాంక్ సమావేశ మందిరంలో జిల్లా సహకార శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా సహకార శాఖ అధికారి బి.సంజీవ రెడ్డితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నూతనంగా సహకార మంత్రిత్వ శాఖ ద్వారా 56 అంశాలలో సహకార రంగానికి అత్యంత ప్రాధాన్యత కల్పించడం జరిగిందని,అన్ని రకాల సహకార సంఘాలకు సరైన ప్రాధాన్యత కల్పించడిందని, సంఘాలు పరస్పర సహకారంతో ప్రగతి పథంలో రాణించాలని తెలిపారు. ప్రభుత్వం నుండి అందించవలసిన అన్ని రకాల సేవలను అందించేందుకు జిల్లా సహకార శాఖ సిద్ధంగా ఉందని, గోదాములు, పెట్రోల్ బంక్లు, ఖాళీ స్థలాలు అందించేందుకు అనుకూలంగా ఉన్నామని, మహిళా సంఘాలకు సోలార్ పరిశ్రమలు, క్యాంటీన్లు తదితరాలు ఏర్పాటు చేసేందుకు ప్రోత్సహించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం జిల్లాలో ప్రగతి కనబరిచిన సంఘాలకు జ్ఞాపికలు, బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో విశిష్ట కాకతీయ సహకార శిక్షణ కేంద్రం-వరంగల్ ప్రిన్సిపల్ లూనవత్ యాకూబ్ నాయక్, బ్యాంక్ చైర్మన్ వినయ్కుమార్, సి.ఈ.ఓ. మూర్తి, సహకర శాఖ అధికారులు కె.రవీందర్రావు, మల్లారెడ్డి, హన్మంతరెడ్డి, రవికిషోర్,సందీప్ కుమార్,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల చైర్మన్ లు కార్యదర్శులు, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-3 పరీక్ష కొరకు అన్ని ఏర్పాట్లతో సిద్ధం

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 18** : మంచిర్యాల జిల్లాలో ఈ నెల 17, 18 తేదీలలో జరగనున్న గ్రూప్ -3 పరీక్ష కొరకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో పరీక్ష నిర్మాణ కొరకు 48 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని,15 వేల 38 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని, పరీక్ష నిర్వహణ కొరకు నోడల్ అధికారి, పోలీస్ నోడల్ అధికారి,రీజియన్ కోఆర్డినేటర్లను నియమించడం జరిగిందని,ప్రతి పరీక్ష కేంద్రానికి ముఖ్య పర్యవేక్షకులు, ఇన్విజిలేటర్లు,శాఖ అధికారులు, ఐడెంటిటీ, బయోమెట్రిక్ వెరిఫికేషన్,రూట్, జాయింట్ రూట్ అధికారులు,ఫ్లయింగ్ స్క్వాడ్ల ను నియమించడం జరిగిందని తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య సిబ్బంది, పోలీసు సిబ్బంది అందుబాటులో ఉంటారని, త్రాగునీరు, మూత్రశాలలు, నిరంతర విద్యుత్ సరఫరా ఇతర అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఉదయం 8:30 గంటలు, మధ్యాహ్నం 2 గంటల లోపు పరీక్ష కేంద్రానికి రావాలని, ఉదయం 9:30 గంటలకు, మధ్యాహ్నం 2.30 గంటలకు గేట్లు మూసివేయడం జరుగుతుందని, తదుపరి ఎవరిని అనుమతించడం జరగదని తెలిపారు. అభ్యర్థులు తమ వెంట హాల్ టికెట్, ఒరిజినల్ ఫోటో గుర్తింపు కార్డు (ఆధార్ కార్డు,పాస్ పోర్టు,పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ఇతర ఒరిజినల్ ఫోటో ఐడెంటిటీ కార్డు), నలుపు, నీలం బాల్ పెన్నులు తెచ్చుకోవాలని తెలిపారు. మొబైల్ ఫోన్లు, పేజర్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, కాలిక్యులేటర్, ఎనలాగ్/ డిజిటల్ గడియారాలు, బ్లూటూత్లు లోపలికి అనుమతించబడవని తెలిపారు. హాల్ టికెట్, వెరిఫికేషన్ కొరకు మహిళా సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్ష ఓ.ఎం.ఆర్. విధానం ద్వారా జరుగుతుందని, అభ్యర్థులు హాల్ టికెట్ ప్రకారం వారికి కేటాయించిన గదులలోకి సమయానికి వెళ్లాలని తెలిపారు. ఈ నెల 17న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పేపర్-1,మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2,18వ తేదీ ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పేపర్- 3 పరీక్షలు ఉంటాయని,ప్రతి పేపర్ 150 ప్రశ్నలు కలిగి 150 మార్కులకు ఉంటుందని తెలిపారు. ఉదయం పరీక్షకు మధ్యాహ్నం 12:30 గంటలు, మధ్యాహ్నం పరీక్షకు సాయంత్రం 5.30 గంటల వరకు అభ్యర్థులు పరీక్షా కేంద్రం గదిలోనే ఉండాలని,పరీక్ష రాసిన అనంతరం ఓ. ఎం.ఆర్.షీట్లను ఆయా ఇన్విజిలేటర్లకు అందించి పరీక్ష ప్రశ్నాపత్రమును తీసుకువెళ్లవచ్చని తెలిపారు. అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తి స్థాయిలో వసతులు కల్పించడం జరిగిందని తెలిపారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను అధికారులు సమన్వయంతో పని చేసి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్రావులతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. భీమారం మండలం మద్దికల్ గ్రామానికి చెందిన అలం చంద్రమ్మ,తోశ్రం కొండమ్మ తమకు గ్రామ శివారులో ఉన్న భూమిలో గిరి వికాస్ పథకం కింద బోర్ వేశారని,విద్యుత్ కనెక్షన్,మోటార్ అమర్చాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తాండూర్ మండల కేంద్రానికి చెందిన మేడి రాజయ్య తాను గ్రామ శివారులో గల భూమిలో గత 50 సంవత్సరాల నుండి వ్యవసాయ సాగు చేసుకుంటూ జీవిస్తున్నానని, తనకు ఇట్టి భూమిని ధరణిలో నమోదు చేసి పట్టా పాస్ పుస్తకాలు ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. దండేపల్లి మండల కేంద్రానికి చెందిన అజ్మీర ఈశ్వర్ నాయక్ తనకు గ్రామ శివారులో భూమి ఉందని, ఇట్టి భూమిని కొందరు తప్పుడు కోర్టు డిక్రీలతో రెవెన్యూ కార్యాలయంలో తమ పేరిట పట్టా మార్చుకొని విక్రయించారని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నెన్నెల మండలం ఘనపూర్ గ్రామానికి చెందిన బి.శంకర్, బి. కార్తీక్ తమకు మైలారం గ్రామ శివారులో పట్టాభూమి ఉందని, ఆన్లైన్లో ఇట్టి భూమి లావునిపట్టాగా నమోదు చేయబడిందని, ఈ పొరపాటున సవరించి తనకు న్యాయం చేయాలని కోరుతూ వేరువేరుగా అర్జీలు సమర్పించారు. వేమనపల్లి మండలం జిల్లెడ గ్రామానికి చెందిన పోలెంపల్లి సత్తయ్య తాను ప్రభుత్వం అందిస్తున్న గృహజ్యోతి పథకానికి అర్హుడనని,తాను ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్నానని, తనకు పథకం వర్తింపచేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణంలోని శ్రీశ్రీనగర్ కు చెందిన జాడి శ్రీలత తన మామకు నస్పూర్ శివారులో భూమి ఉందని, ఇట్టి భూమి నందు ఏర్పాటు చేసిన నస్పూర్ పోలీస్ స్టేషన్కు సంబంధించి నష్టపరిహారం ఇప్పించడంతో పాటు మిగిలిన భూమికి తన మామ, భర్త మరణించినందున తన పేరిట పట్టా ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నస్పూర్ మండల కేంద్రానికి చెందిన తిరుమల తన భర్త నస్పూర్ మున్సిపాలిటీలో జూనియర్ అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తూ గుండెపోటుతో మృతి చెందారని,ఇట్టి ఉద్యోగాన్ని తన కుమారుడికి ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించే దిశగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వరి కొయ్యలను కాల్చవద్దు

## జిల్లా వ్యవసాయ అధికారి గధారాజు కల్పన



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 18 :** రైతులు వరి కొయ్యలను కాల్చవద్దని జిల్లా వ్యవసాయ అధికారి గధరాజు కల్పన ఒక ప్రకటనలో తెలిపారు. వరి కొయ్యలను కాల్చడం వల్ల పర్యావరణ కాలుష్యం ఏర్పడుతుందని, నైట్రోజన్ ఆక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్ వంటి విష వాయువులు వాతావరణంలోకి వెళతాయని,ఈ ప్రభావం పంటలు, నేలపై పడి భూమి పోషక విలువ తగ్గిపోతుందని తెలిపారు. వరి కొయ్య వ్యర్థాలను కాల్చడం మానుకొని 4 వేల విలువ గల మిషనరీలు, భాస్వరం,పొటాష్ వంటి ఎరువులుగా మార్చుకోవచ్చని తెలిపారు. వేరుశెనగ వంటి వ్యర్థాలను విలువైన ద్రవ్యాలుగా మార్చుకోవచ్చని తెలిపారు. రైతులు ఈ సూచనలు పాటిస్తే అందరికీ మేలు జరుగుతుందని, పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని తెలిపారు. పత్తి, మిర్చి,మొక్కజొన్న, కంది కొయ్యలను పంట చేరుకుగా వాడుకోవచ్చని, సేంద్రియ ఎరువులు తయారు చేసుకోవచ్చని, పుట్టగొడుగుల సాగుకు వినియోగించవచ్చని, నేలలో కలియ దున్నడంతో కార్బన స్థాయి పెరుగుతుందని,నేల మీద మల్చ్ ఉపయోగించవచ్చని తెలిపారు. రైతులు భూసారాన్ని కాపాడుకునేందుకు వ్యవసాయ, విస్తరణాధికారులను సంప్రదించి తగు సూచనలు పొందాలని,సరైన మెళకువలు పాటిస్తూ పంట సాగు చేసి అధిక దిగుబడి పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు.

## శ్రీనగర్ రెజొనెన్స్ స్కూలు ఆధ్వర్యంలో విద్యార్థుల పిక్నిక్




**ఖమ్మం ప్రతినిధి నవంబర్ 18 (ప్రజాబలం)** ఖమ్మం స్థానిక శ్రీనగర్ కాలనీలోని రెజొనెన్స్ స్కూల్ విద్యార్థుల విహారయాత్ర మరియు కార్తీకమాస వనసమారాధనను పాఠశాల డైరెక్టర్స్ కొండా శ్రీధర్రావు మరియు కొండా కృష్ణవేణి విద్యార్థుల కేరింతల నడుమ భక్తి ప్రపత్తులతో ఘనంగా ప్రారంభించి నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమములో స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్రావు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకతను మానసికోల్లాసాన్ని పెంపొందించే ఉద్దేశ్యంతో చెరుకూరి గార్డెన్స్లో విహారయాత్రను నిర్వహించామని కార్తీక మాసంలో ఇలాంటివి ఏర్పాటుచేయడం ఎంతో సంతోషాన్ని ఇస్తుందని, విద్యార్థులను తరగతి గదులకే పరిమితం చేయకుండా శారీరక మానసిక ఉల్లాసం కోసం, కలసిమెలసి ఉండటం ప్రకృతిని ఆరాధించటం వంటి విషయాలపై అవగాహన కల్పిస్తూ ప్రత్యక్ష అనుభూతి కోసం రెజొనెన్స్ స్కూల్ వినూత్న కార్యక్రమాలను నిర్వహిస్తుందని తెలియజేస్తూ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేసారు ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కొండా కృష్ణవేణి పాల్గొని మాట్లాడుతూ రెజొనెన్స్ స్కూల్ విద్యార్థుల సర్వతోముఖాభివృద్దే ధ్యేయంగా నాణ్యమైన విద్యతోపాటు పిక్నిక్లు, ఫీల్డ్ ట్రిప్ వంటి కార్యక్రమాలను నిర్వహిస్తూ నిరతంరం మంచి ప్రణాళికలతో విద్యార్థులను విజ్ఞానవంతులుగా చేస్తున్నామని తెలియజేస్తూ విద్యార్థులకు ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేసారు ఈ కార్యక్రమంలో చిన్నారులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఉపాధ్యాయులు చిన్నారులకు వివిధ రకాల క్రీడలను నిర్వహించారు. స్వేచ్ఛా ప్రపంచంలోకి అడుగుపెట్టిన పిల్లలు ఉత్సాహంతో కేరింతలు కొట్టారు. పిల్లలు ప్రదర్శించిన నృత్యాలతో ఆటపాటలతో కార్యక్రమం ఆద్యంతం ఆనందభరితంగా ఎంతో ఉల్లాసంగా సాగింది ఆటలలో గెలిచిన విద్యార్థులనుఅభినందించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు ఉపాధ్యేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు







Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com